ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, డిసెంబరు 15, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- VIII నంబరు --5

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 24

**FRIDAY, THE 15th DECEMBER, 2006**

**12 L.A. VIII S. VOL-- VIII No. - 5**

**24 - Agrahayan, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఎనిమిదవ సమావేశము : ఐదవ రోజు )

శుక్రవారము, డిసెంబరు **15, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. ప్రభుత్వ బిల్లులు

   1. 2006, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు
   2. 2006, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)

6. ప్రకటనలు

7. సభా కార్యక్రమము

8. లఘుచర్చ

కడప జిల్లా, పెంపల్లి మండలంలోని భూములను స్వాధీన పరచటం గురించి (కొనసాగింపు)

9. వివరణ

గల్ఫ్ దేశంలో జరిగిన దుర్ఘటనలో నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలకు చెందిన కార్మికులు గాయపడిన వార్త గురించి

10. లఘుచర్చ

కడప జిల్లా, పెంపల్లి మండలంలోని భూములను స్వాధీన పరచటం గురించి (కొనసాగింపు)

-------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : I have some Adjournment Motions with me. Let me read out first.

1) An Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao Garu and others regarding " Action Plan for improvement of conditions in hostels and the need to take action on the persons responsible for the lathi charge on students on 13-12-2006."

2) An Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao and others regarding " Payment of Exgratia for all the handloom workers who committed suicide, irrespective of the rules and regulations."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding " Alleged brutal activities of police on SFI students agitating against the problems of SC and ST and BC students."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding " Special Economic Zones and the issue of Land Acquisition."

5) An Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi and others regarding " Implementation of Urdu as Second Official Language declared in 13 districts."

6) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu and others regarding " Inclusion of Guredikapu, Gonekapu and Motatikapu cultivators in Telangana and Kapus in Andhra in BC List."

7) An Adjournment Motion given notice of by Sri L. Raja Rao Garu regarding "Provision of basic minimum facilities to SC, ST and BC Students and delay in sanction of scholarships."

All the Adjournment Motions have been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) :సార్, సార్ ఒక సబ్మిషన్. విద్యార్థుల లాఠీఛార్జ్ మీద ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి ఇంకేమి వద్దు.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : అధ్యక్షా, చేనేత కార్మికులు తెలంగాణ జిల్లాల్లో ముఖ్యంగా కరీంనగర్, మెదక్ జిల్లాల్లో వందల మంది చనిపోతున్నారు.

MR. SPEAKER : Kindly come in a different form. మీరు లేవనెత్తిన అంశం గురించి స్టేట్‌మెంటా లేక ఇతర ప్రొవిజన్స్ ఏమైనా ఉంటే, వాటి ద్వారానా అనే దానిని then we will examine it. I will speak to you all.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, లాఠీఛార్జ్ మీద స్టేట్‌మెంట్ ఇప్పించండి.

(" సంక్షేమ హాస్టళ్లా? సంక్షోభ హాస్టళ్లా? " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను సిపిఐ(ఎం) శాసనసభ్యులు ప్రదర్శించసాగారు)

(ప్రతిపక్ష పార్టీల గౌ.శాసనసభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

(సిపిఐ(ఎం)కు చెందిన శాసనసభ్యులు వెల్ దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :అధ్యక్షా, విద్యార్థులు ఇంకా జైలులోనే ఉన్నారు.

MR. SPEAKER : నేనేమి చెప్పాను? స్టేట్‌మెంట్ ఇప్పించడమా, లేక ఏదైనా ప్రొవిజన్ కింద డిస్కషన్ టేకప్ చేయాలా అనే విషయాన్ని మీతో మాట్లాడి...I will speak to you all then we will decide. మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్ని ఏదో విధంగా చర్చించడానికి ప్రయత్నం జరుగుతూనే ఉంది. మీరు చూస్తూనే ఉన్నారు. కాబట్టి దయచేసి మీరు మీ సీట్ల వద్దకు వెళ్లండి.

డా.జి.విజయరామారావు : సార్, నిబంధనల పేరుతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ముఖ్యంగా మెదక్ జిల్లాలో నష్టపరిహారం చెల్లించడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఈ అంశం గురించి ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయింది. అయితే దానిని వేరే రూపంలో చర్చించే అవకాశం ఉంటే తప్పకుండా టేకప్ చేద్దాము.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ చేసిన తరువాత, మీతో మాట్లాడుతాను అని చెప్పాను. కొంచెం అయినా flexibility ఉండాలి. ఈ సమస్యకు పరిష్కారం చర్చ ద్వారానే దొరుకుతుంది. ఆ చర్చను ఏ పద్ధతిలో టేకప్ చేయాలో మీతో మాట్లాడి ఫైనలైజ్ చేస్తానని చెప్పాను. మీతో మాట్లాడటం అంటే అందరితో మాట్లాడి.. I will find a way out.

డా.జి. విజయరామారావు : ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం లేదు.

(" సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి మెరుగుపరచాలి " అంటూ వ్రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

MR. SPEAKER : I had already conveyed to you. All the adjournment motions have been disallowed. దయచేసి మీరు అర్థం చేసుకోండి.

డా.జి. విజయరామారావు : నష్టపరిహారం చెల్లించడం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మా ఇష్యూ పైన ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR. SPEAKER : Every day, I have been sorting out issues. Similarly, this issue would also be sorted out. But we should not be so rigid. Let us be flexible.

(ఈ దశలో వెల్ దగ్గర నిలబడ్డ సిపిఐ(ఎం)కు చెందిన గౌ.శాసనసభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా .....

డా.జి.విజయరామారావు : చేనేత కార్మికులకు సంబంధించి నష్టపరిహారాన్ని ప్రభుత్వం సక్రమంగా చెల్లించే పరిస్థితి కనపడటం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు నేను ఏమి చెప్పాను? మీతో ఒకసారి మాట్లాడి ఫైనలైజ్ చేస్తాను అని చెప్పాను. మీరు మాట్లాడటం మొదలుపెడితే కంటిన్యూ చేస్తూనే ఉంటారు. You are wasting your energy for no reason. While rejecting adjournment motions, I had made it abundantly clear that we will find a way out.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొత్తం ఏడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చినట్లుగా తమరు సమాచారం ఇచ్చారు. నా రిక్వెస్టు ఏమిటంటే, మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్లు అంటే లాఠీ ఛార్జ్, హాస్టళ్లో ఫెసిలిటీస్ సక్రమంగా లేవని అంటే వీటి యొక్క wording డిఫరెంటుగా ఉన్నా, టిడిపి, టిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీలు ఇచ్చినవి ఒకటేనని నేను అర్థం చేసుకుంటున్నాను. వారు ఏదో స్టేట్‌మెంట్ కావాలని అంటున్నట్లుగా ఉంది. అదే అయితే, తప్పకుండా ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తుంది. ఏలాంటి అభ్యంతరం లేదు. ...

డా.జి. విజయరామారావు : టిఆర్ఎస్ వాళ్లది వేరే

శ్రీ కె. రోశయ్య : సారీ, టిఆర్ఎస్ వాళ్లది వేరే. అయితే టిడిపి, సిపిఐ(ఎం)లకు సంబంధించి రెండూ ఒకటే. దీంట్లో ఉన్న సమాచారం ప్రకారం ఒకటేనని నేను అర్థం చేసుకున్నాను. దాని మీద అయితే ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తుంది. గౌ.శాసనసభ్యులు వెలిబుచ్చిన ఆందోళన అర్థం చేసుకుని, తగు వివరణ ఇవ్వాలనేటటువంటి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. వారు కూడా అదే కోరుతున్నారు. తప్పకుండా స్టేట్‌మెంట్ చేస్తాము.

డా.జి. విజయరామారావు : సార్, చేనేత కార్మికులకు సంబంధించి ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి మంత్రిగారు చెప్పలేదు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారికి నష్టపరిహారం చెల్లించడం లేదు.

(శ్రీ జి. దేముడు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దేముడుగారూ, మీరు లేవనెత్తిన అంశం as it is గా ప్రశ్న రూపంలో అడ్మిట్ అయింది. కాబట్టి దయచేసి కూర్చోండి.

جناب سید احمد پاشاہ قادری ۔ 13 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا لیکن اس پر عمل آوری نہیں ہو رہی ہے۔ ان اضلاع میں اردو ٹرانسلیٹروں اور اردو ٹائپسٹوں کا تقرر کرنے کا وعدہ کیا گیا لیکن اس پر عمل آوری نہیں ہو رہی ہے۔ اسی طریقہ سے اس اسمبلی میں اردو ٹرانسلیٹر اور اردو ٹائپسٹ کا تقرر نہیں کیا جارہا ہے ۔

جناب اسپیکر ۔ آپ میرے چیمبر میں آکر ملئے۔

డా.జి. విజయరామారావు : నష్టపరిహారం చెల్లించడం లేదు సార్ ...

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, మీరు లేవనెత్తిన చేనేత కార్మికుల ఆత్మహత్యలకు సంబంధించి... that adjournment motion has been disallowed. You come in a different form and I will find a way out.

(టిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు సంబంధించిన శాసనసభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : సార్, మినిస్టర్‌గారూ ఇతర పార్టీలు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి రియాక్ట్ అయ్యారు. కాని టిఆర్ఎస్ పార్టీ తరఫున ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ప్రభుత్వం ఎందుకు స్పందించలేకపోయింది? రెండు వాయిదా తీర్మానాలకు స్పందించి, మా దాని మీద ఎందుకు స్పందించలేదు?

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట) : (వెల్ దగ్గరకు వచ్చి ) కరీంనగర్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి హామి ఇచ్చారు--ఇప్పుడు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున, వారం రోజుల్లో నష్టపరిహారం ఇస్తామన్నారు. ఇప్పటికి పది రోజులయింది, ఇంతవరకు ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ అంశాన్ని ఏ విధంగా హౌజ్ ముందుకు తీసుకుని రావాలో మీతో మాట్లాడి.. then I will find a way out.

శ్రీ టి. హరీష్ రావు : సార్, ఎలక్షన్ కోడ్ ఉంది, వారం రోజుల తర్వాత ఇస్తామన్నారు. పది రోజులయిపోయింది. వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పమనండి కూర్చొంటాము.

డా.జి. విజయరామారావు : సార్, ఇతర అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కు ప్రభుత్వం స్పందించింది. మా ఇష్యూపైన కూడా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?

శ్రీ టి. హరీష్‌రావు : తెలంగాణ చేనేత కార్మికులంటే నిర్లక్ష్యమా?

మిస్టర్ స్పీకర్ : ఇందులో నిర్లక్ష్యం గాని, మిమ్మల్ని ఇగ్నోర్ చేయడమంటూ లేదు. మీ ఇష్యూపైన ప్రభుత్వం యొక్క స్పందన ఏమిటో తెలుసుకోవడానికి ఏ పద్ధతిలో ఎప్పుడు చర్చించాలో మీతో మాట్లాడి .. we will finalize it.

శ్రీ టి. హరీష్‌రావు : సార్, ఎలక్షన్ కోడ్ అడ్డంగా ఉందని చెప్పారు. ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : చర్చకు వచ్చినపుడు మీరు మీ డిమాండ్స్ అడగండి.

శ్రీ టి. హరీష్‌రావు : వేరే అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కు స్పందించారు. దీనికి ఎందుకు స్పందించరు? తెలంగాణ చేనేత కార్మికులు అంటే నిర్లక్ష్యమా? రోజు చచ్చిపోతున్నారు.

మిస్టర్ స్పీకర్ : చెప్పాను కదండీ ! ఏ విధంగా ఎప్పుడు చర్చించాలో ఫిక్స్ అప్ చేయడమవుతుంది. కాబట్టి అప్పుడు మీ డిమాండ్లు చెప్పితే... I will find a way out.

డా.జి. విజయరామారావు : ప్రభుత్వం మా ఇష్యూపైన స్పందించకపోవడం అంటే, టిఆర్ఎస్ పట్ల వివక్షతనా? వివక్షత ఎందుకు?

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా హౌజ్‌ను స్టాల్ చేస్తే, మీరే నష్టపోతారు. Every minute lost is an opportunity lost to highlight the public issues.

శ్రీ టి. హరీష్‌రావు : మేము కేవలం ఎక్స్‌గ్రేషియా అడుగుతున్నాము. మీరు ఇస్తారా, ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : సబ్జక్టు చర్చకు వచ్చినపుడు మీ డిమాండ్స్ పెట్టండి. అప్పుడు గవర్నమెంట్ నుండి రిప్లయ్ వస్తుంది. మీరు ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, ఇప్పుడే జవాబు చెప్పండి అంటే ఎట్లా? అది పద్ధతి కాదు. కొన్ని రూల్స్ ఉంటాయి. తప్పకుండా అలా చేస్తాను. మీరు టీ బ్రేక్‌లో వచ్చి నన్ను కలవండి. I will sort it out. Anyhow, the Government has prepared to give a statement. Kindly resume your seats.

(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ నుండి తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో చేనేత పరిశ్రమ చాల కాలంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటూ వస్తోంది. దానిని మెరుగుపరచడానికి ప్రత్యేకమైనటువంటి స్టడీ కూడా చేసి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అయినా కూడా వారి దుస్థితి పూర్తిగా మెరుగయిందని చెప్పలేము కాని, కొన్ని ఇబ్బందుల్లో ఉన్నారు. వారు రేయిజ్ చేసిన ఇష్యూ కార్మిక శాఖ మంత్రి వినోద్‌గారికి సంబంధించినది. Right now వారు ఇప్పుడు ఇక్కడ లేరు. వారితో మాట్లాడి, వారి చేత స్టేట్‌మెంట్ ఇప్పించడం జరుగుతుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాద్‌లోని వారసత్వ స్మృతి చిహ్నాల గుర్తింపు

ప్రశ్న నంబరు **41(6479)**

**శ్రీడి.శ్రీధర్‌బాబు (మంథని)** – గౌ.పాఠశాల విద్య, పురావస్తు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) హైదరాబాదులోని కొన్ని చారిత్రాత్మక ప్రాంతాలకు వారసత్వ స్మారక చిహ్నాలుగా గుర్తింపునివ్వవలసిందిగా రాష్ట్ర అభిలేఖనల శాఖ యునెస్కోను కోరుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అట్టి ప్రాంతాలు, స్మారక చిహ్నాల వివరాలేమిటి?

(ఇ) ఈ విషయంలో యునెస్కో ప్రతిస్పందన ఏమిటి?

**పాఠశాల విద్య, పురావస్తు శాఖ మంత్రిణి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

(అ) అవునండీ.

(ఆ) (1) గోల్కొండ వద్ద గల కుతుబ్‌షాహి టూంబ్స్, రాష్ట్ర సంరక్షిత స్మారక చిహ్నం.

(2) గోల్కొండ కోట, చార్మినార్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా యొక్క సంరక్షిత స్మారక చిహ్నం.

(ఇ) ఈ ప్రతిపాదన ఆరంభ దశలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం సమ్మతిని ఇచ్చిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ద్వారా యునెస్కోకు పంపించడమవుతుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, మన సంస్కృతి మన వారసత్వ కట్టడాల ద్వారా ప్రతిబింబిస్తుంది. ఈరోజు ఎప్పుడూ లేని విధంగా యునెస్కో దేశంలోని 26 చారిత్రాత్మక కట్టడాలను గుర్తించినట్లుగా గౌ.మంత్రిగారు చెప్పారు. మన హైదరాబాద్‌కు సంబంధించి రెండు కట్టడాలను కూడా యునెస్కో గుర్తించేందుకు గాను మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మన అధికారులు తీసుకుంటున్న చర్యలకు అభినందిస్తున్నాను. హైదరాబాద్‌లోనే కాక రాష్ట్రంలో వారసత్వ కట్టడాలు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్నింటిని మీరు గుర్తించబోతున్నారు? అదే విధంగా వీటిని పరిరక్షించడానికి మన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది? ఇప్పటి వరకు పురావస్తు శాఖ పర్యవేక్షణలో వారసత్వ కట్టడాలు పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఆ విధంగా నిర్లక్ష్యానికి గురవుతున్న కట్టడాలు ఎన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయి? ఈ విధమైన నిర్లక్ష్యానికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అని కూడా మనకు తెలుస్తోంది. కాబట్టి సిబ్బంది కొరత సమస్యను తొలగించడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు? మన వారసత్వ కట్టడాల పరిరక్షణకు చర్యలు తీసుకునే విషయంలో స్థానికంగా ఉండే పారిశ్రామిక సంస్థల ద్వారా గాని, స్వచ్ఛంద సంస్థల ద్వారా గాని ఏదైనా సహకారం తీసుకుంటున్నారా?

శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఇప్పటి వరకు మొత్తం 28 చారిత్రాత్మక ప్రదేశాల్ని ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో గుర్తింపు పొంది ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు మన రాష్ట్రంలో ఏదీ కూడా గుర్తింపు పొందలేదు. అయితే ఇప్పుడు ఈ మూడు స్థలాల్ని ప్రపోజ్ చేయడం జరిగింది. వారసత్వ సంపద జాబితాలో ఈ మూడు ప్రదేశాల్ని చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈమేరకు

పై ప్రదేశాలకు సంబంధించినటువంటి పుట్టుపూర్వోత్తరాలు తెలిపే వివరాలను, వాటిని డోజియర్ అంటారు, తయారుచేసేందుకు రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డోజియర్‌ను తయారుచేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. డోజియర్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత, దానిని యునెస్కోకు పంపడం జరుగుతుంది. అటువంటి ప్రదేశాల్ని మన రాష్ట్రంలో ఎన్ని గుర్తించారని గౌ.శాసనసభ్యులు అడిగారు. అదే విధంగా వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడానికి కారణాలేమిటి, వాటి నిర్వహణకు బయటి వారి సహకారం తీసుకుంటున్నారా అని కూడా అడిగారు. ఇప్పటికే మన హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ ప్రసిద్ధ పట్టణంగా గుర్తించవలసిందిగా కోరుతూ మరొక ప్రతిపాదనను యునెస్కోకు పంపడం జరిగింది. అయితే కొన్ని సాంకేతిక కారణాలు అడ్డం వస్తున్నాయి మనకు. దాని వల్ల ఈ ప్రతిపాదనలు ఇప్పటి వరకు గుర్తింపుకు నోచుకోలేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత ప్రతిపాదనలు యునెస్కోకు పంపించేటప్పుడు చాలా పకడ్బందీగా నియమ నిబంధనల ప్రకారం రూపొందించి, పంపించడం జరుగుతుంది. ప్రపంచ వారసత్వ సంపద కింద గోల్కొండ టూంబ్స్, చార్మినార్‌ను గుర్తించడం జరిగింది. వీటి గుర్తింపు తర్వాత, రెండవ దశలో ఇతర ప్రదేశాల్ని కూడా గుర్తించడం జరుగుతుంది. స్థానిక సంస్థల సహకారంతో పురావస్తు శాఖ ద్వారా చారిత్రాత్మక కట్టడాల పరిరక్షణ జరుగుతోంది.

ఇక్కడ మరో విషయం కూడా చెప్పుకోవాలి. ఈ డిపార్టుమెంట్ ద్వారా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి మీ ద్వారా గౌ.సభ్యులు తెలియచేయాలనుకుంటున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర పురావస్తు శాఖ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దాదాపు 51 కోట్ల రూ.లతో , ఇది కూడా కేంద్ర సహాయం, రాష్ట్రంలో ఉండేటటువంటి పురాతన చారిత్రాత్మక ప్రదేశాల్ని అభివృద్ధి పరుస్తున్నాము. అలాగే ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందడానికి అన్ని అర్హతలు ఉన్నటువంటి కుతుబ్ షాహీ సమాధుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.8 కోట్లు కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఉ. 8.50

కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో సూత్రప్రాయంగా అంగీకరించిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఇరాన్ దేశ సహకారంతో కుతుబ్‌షాహి సమాధులను, ఉద్యానవనాలను ప్రపంచ వారసత్వ సంపద స్థాయికి తగినట్లుగా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతోంది.

جناب محمد مقتداء خان ۔ محترمہ منسٹر صاحبہ بالکل غلط فرما رہی ہیں ۔ گولکنڈہ قلعہ اور سات گنبدوں کی حالت بالکل ختم ہے ۔ قلعہ گولکنڈہ اور سات گنبدوں کی دیواریں نہایت ہی خستہ حالت میں ہونے کی وجہ سے منہدم ہونے کی قریب ہیں ۔ دیواروں پر جابجا جھاڑیاں اُگ گئی ہیں اور اس کی مرمت نہیں کی جارہی ہے۔ قلعہ گولکنڈہ اور سات گنبدوں کے درمیان واقع کٹورہ حوض جس کی مقبولیت ساری دنیا میں ہے اور یہ دنیا کا سب سے بڑا حوض ہے جسمیں گڑھے پڑ گئے ہیں اور اُس کو بغیر مرمت کئے کے چھوڑدیا گیا ہے۔ اس سے پہلے بھی اس مسئلہ کو میں اسمبلی میں پیش کیا تھا اور حکومت کو اس جانب توجہ دلوایا تھا لیکن آج تک بھی اس پر کوئی توجہ نہیں دی جارہی ہے۔ شہر حیدرآباد میں کئی ہریٹیج عمارتیں ہیں جسکی نگہداشت کی جانب گورنمنٹ کوئی توجہ نہیں دے رہی ہے۔ میں منسٹر صاحبہ سے درخواست کرتا ہوں کہ میرے ساتھ قلعہ گولکنڈہ ' سات گنبدوں اور کٹورہ حوض کا دورہ کریں تو میں اُسکی حقیقت سے واقف کرواتگا ۔ وہاں پر ایک مسجد بھی ہے جس کو بند کردیا گیا ہے۔ قلعہ گولکنڈہ دیکھنے کے لئے جو لوگ آتے ہیں وہ نماز پڑھنا چاہتے ہیں لیکن نماز پڑھنے کی اجازت نہیں جارہی ہے ۔

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రత్యేకంగా రెండు సంవత్సరాల నుంచి రూ.50 కోట్లతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ కట్టడాలను పర్యవేక్షించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. మొట్టమొదటి సారి ఈ ప్రయత్నం జరుగుతోంది. చాలా సంతోషం. అధ్యక్షా, నేను మంత్రి గారిని కోరేది, ఈ హైదరాబాదుతో బాటు రాష్ట్రంలో వారసత్వ కట్టడాలు ఎన్ని ఉన్నాయనేది పూర్తి స్థాయిలో లిస్టు ఉందా అని అడుగుతున్నాను. ఈ నాడు వారసత్వ కట్టడాలను టూరిజం వారి సమన్వయంతో టూరిస్టు ప్రాంతాలుగా తీర్చిదిద్దే ఆలోచన ఉందా? ఉంటే ఖచ్చితంగా హైదరాబాదులో చాలా ప్రాంతాలున్నాయి. హైదరాబాదులో మొగల్‌పురా టూమ్స్, అరేబియన్ సమాధులు, సుల్తాన్‌షాహీ రేమాన్ టూమ్ను, పాలరాతిపైన సమాధులు, బాద్‌షాహి హుజూర్ సమాధులతో బాటు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో ఈనాడు డక్కన్ వ్యవస్థకి సంబంధించినవి, అదే విధంగా శాతవాహనులకు, కాకతీయులకు సంబంధించి ఎన్నో వారసత్వ కట్టడాలున్నాయి.

మేము ప్రత్యేకించి కోరుతున్నాము. మా కరీంనగరు జిల్లాకు సంబంధించి కోటిలింగాలు అనే చాలా ప్రముఖమైన దేవస్థానం ఉంది. అదే విధంగా కరీంనగరు హెడ్‌క్వార్టర్సు వద్ద ఎలుగెందుల ఫోర్టు ఉంది. మా మంథని నియోజకవర్గంలో కాళేశ్వరం దేవాలయం, అదే విధంగా మంథనిలోని ఇతర కట్టడాలు, ధర్మపురికి సంబంధించిన అన్నింటినీ ప్రత్యేకమైన ప్రణాళికతో డెవలప్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. దీనితో బాటు యునెస్కోకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా హెరిటేజ్ సైట్ వరల్డ్ హెరిటేజ్ సైట్‌లో ఇన్‌క్లూడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఇప్పటివరకూ వరల్డ్ హెరిటేజ్‌లో అజంతా, ఎల్లోరా, తాజ్‌మహల్‌లు ఇన్‌క్లూడ్ చేయబడ్డాయి. మన రాష్ట్రానికి సంబంధించి కొన్నింటిని వరల్డ్ హెరిటేజ్ సైట్‌లో టూరిజం ద్వారా టేకప్ చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల మన రాష్ట్రానికి రెవెన్యూ వచ్చే అవకాశం ఉంటుంది.

డా. కె. నాగేష్ (ఆలేరు) : అధ్యక్షా, ఆర్కియాలజీ సర్వీసెస్‌ను ఇంకా ఎక్కువ ముందుకు తీసుకురావాలని, బోనస్ సర్వీసెస్ తీసుకుని చేయాలని విజ్ఞప్తి చేస్తూ, నల్గొండ జిల్లా ఆలేరులో కొలనుపాక ఆర్కియాలజీలో భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని కులాలకు, మతాలకు చెంది, కోటొక్క లింగాలు నిక్షిప్తమై ఉన్నాయని రామాయణ కాలంలోనే చరిత్రలో రాసి ఉంది. ఆర్కియాలజీ మ్యూజియం ఉంది. అలాగే భువనగిరిలో ఏకశిలగా ఒకే రాయితో అరుదుగా ఉన్న దుర్గం ఉంది. 100 – 200 సంవత్సరాల నుంచి ఉన్న ఈ విధంగా ఉన్న వాటి విషయంలో ఆర్కియాలజీ డిపార్టుమెంటు ఎక్కువ కృషి చేయాలి. అందుకు ప్రభుత్వం ఎక్కువ డబ్బు కేటాయించాలి. ఎక్కడో ఈజిప్టులో మమ్మీల గురించి స్టడీ చేస్తాము. ఆర్కియాలజీ డిపార్టుమెంటులో సరైన ఇంజనీరింగు వ్యవస్థను ఏర్పాటు చేసి వీటన్నిటికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, అఫ్సర్‌ఖాన్ గారు గోల్కొండ కోట గురించి ప్రస్తావించారు. ఈ కోట కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. గోల్కొండ చుట్టు ప్రక్కల ఉండే దురాక్రమణలను తొలగించడం మా శాఖ తరపున జరిగింది. మసీదు కూడ అందరికీ అందుబాటులోకి రావడానికి దారి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అ ఒక్క దారి కాకుండా అన్ని వైపుల నుంచి దారి కావాలంటే గోడలను కొట్టివేయడం జరిగింది. నేను స్వయంగా వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించాను. నేను చూశాకనే అక్కడ ఏమి జరుగుతోందో తెలుసుకున్నాకనే

ప్రభుత్వం తరపున ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. సభ్యులు చెప్పిన సూచనల మేరకు ఏ విధంగా చేయాలో తప్పకుండా ఆలోచిస్తాము.

అలాగే శ్రీధరబాబు ఎన్ని ప్రొటెక్టివ్ మాన్యుమెంట్సు ఉన్నాయని అడిగేరు. ఇప్పటి వరకూ 527 ప్రొటెక్టివ్ మాన్యుమెంట్సును గుర్తించడం జరిగింది. వాటిని టూరిజం శాఖ ద్వారా టూరిస్టులకు అనువుగా తయారు చేసే ప్రతిపాదనలు చేస్తున్నాము. అలాగే గౌరవ సభ్యులు సూచించిన ప్రదేశాలలో అన్నింటినీ దశలవారీగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కొలనుపాక, భువనగిరిలను అభివృద్ధి చేయడానికి కార్యక్రమం ఇప్పటికే టేకప్ చేయడం జరిగింది.

వారి వారి జిల్లాలలో గ్రామాలలో ఉండే ముఖ్యమైన ప్రాంతాలను ఎందుకు హెరిటేజ్ ప్రాంతాలుగా గుర్తించకూడదని సభ్యులకు అనుమానం ఉంటుంది. ఎందుకు వాటిని ముందుకు తీసుకురాలేకపోతున్నారని అనుకుంటారు. కాని ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తింపు పొందడానికి ఒక నిబంధన ఉంది. డోజియర్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించాలంటే, ఆ ప్రదేశం చారిత్రక పుట్టుపూర్వోత్తరాల వివరాలు సంసిద్ధం చేయడం అనేది మొదటి కార్యక్రమం. అందులో సంపదకు చేపట్టిన రక్షణ వివరాలు చేర్చవలసిన అవసరం ఉంది. అలాగే ప్రాథమిక సమాచారంలో మ్యాప్‌లు, ప్లాన్లు, ఫొటోగ్రాఫ్స్, బఫర్‌జోన్‌కు ప్రతిపాదించిన స్థలం, సహజ రూపురేఖల పరిస్థితి, చారిత్రక వివరాలు, సరిహద్దు జోన్స్ రికార్డులు, సంపద అభివృద్ధికి చేసిన ప్రత్యేక లీగల్ జోన్సు వంటి వివరాలను అన్నీ తప్పనిసరిగా పొందుపరచవలసిన అవసరం ఉంది. చారిత్రక కట్టడం ప్రాముఖ్యత ఏ కేటగిరీలో చేర్చాలో విశ్లేషణ, విధివిధానాలును తెలియజేయవలసి ఉంటుంది. పర్యాటకులకు గైడ్సు వంటి సదుపాయం అందుబాటులో ఉందా లేదా అనేది పొందుపరచాలి. అలాగే ప్రచురణలు, మ్యూజియం, రాత్రిపూట బస్సు సౌకర్యం, రెస్టారెంట్, షాప్పు, కార్ పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. కొన్ని ఇబ్బందులు ఉన్నందున అనుకున్న ప్రదేశాల నన్నింటినీ హెరిటేజ్ ప్రాం తాలుగా గుర్తించలేకపోతున్నాము. ఎంతవరకూ మనం సాధించగలమో అంత వరకూ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

ఉ. 9 . 00

## అనుసూచిత ప్రాంతాలలో బినామీ ఆస్తుల నివారణకు చట్టం

ప్రశ్న నెం .42(6184)

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) –గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ః

అ. గిరిజనేతరులు షెడ్యూలు తెగలకు చెందిన మహిళలను లోబరచుకుని, తమ పేరిట ఆస్థులను సంపాదిస్తూ 1/70 చట్టాని ఉల్లంఘిస్తూ షెడ్యూలు ప్రాంతాలలో స్థిర చర ఆస్థులను కలిగివున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఆ. స్థిర చర ఆస్థులు గిరిజన మహిళల పేరుమీద వున్నందున 1/70 భూబదిలీ చట్టాని అమలుచేయలేక పోతున్న విషయం వాస్తవమేనా ?

ఇ అయితే , షెడ్యూలు ప్రాంతాలలో బినామి ఆస్థులను నివారించడానికి ఒక చట్టాన్ని రూపొందించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా ?

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ ):

అ . లేదండీ .
ఆ . అవునండీ .
ఇ లేదండీ .

శ్రీ ఎల్ . రాజారావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వాస్తవాన్ని అంగీకరించినందుకు వారికి ముందుగా తమ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అధ్యక్షా, మొదటి ప్రశ్నకు గిరిజనేతరులు షెడ్యూలు తెగలకు చెందిన మహిళలను లోబరచుకుని, తమ పేరిట ఆస్థులను సంపాదిస్తూ 1/70 చటాన్ని ఉల్లంఘిస్తూ షెడ్యూలు ప్రాంతాలలో స్థిర చర ఆస్థులను కలిగివున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా అన్నదానికి లేదండీ అని జవాబు చెప్పారు . ట్రైబల్ ఏరియాలలో గిరిజనులు అమాయకులు కాబట్టి అడవుల మీద, భూముల మీద ఆధారపడి బ్రతికే ప్రజలు కాబట్టి వారు ఆధారపడిన అడవి, భూములను రక్షించాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగం ఈ చట్టాన్ని తయారుచేయడం జరిగింది . ఈ చట్టం ఉద్దేశ్యం ఏమిటంటే, షెడ్యూలు ప్రాంతంలో గిరిజనేతరులు అక్కడే వుండి, స్థిర నివాసం ఏర్పాటుచేసుకోవడం గానీ, వ్యాపారాలు చేసుకునే అధికారం గానీ లేదు . ఆ ప్రాంతాలలో భవనాలు నిర్మించడం గానీ, స్థిరాస్థులు కలిగివుండడం చట్టవిరుద్ధం . ఇటువంటి చట్టం ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనేతరులు లక్షలాది మంది వలసలు ఎందుకు వస్తున్నారు ? భవనాలు ఏ విధంగా నిర్మిస్తున్నారు ? అక్కడే స్థిరనివాసంగా ఉండి వ్యాపారాలు కూడా చట్టవిరుద్ధంగా చేస్తున్నారు . అందువలన చట్టపరంగా వారిమీద చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . కాని ప్రభుత్వం ఆ దిశలో ఆలోచిస్తున్నట్లు లేదు . ఇందులో మరొక ప్రశ్న స్థిర చర ఆస్థులు గిరిజన మహిళల పేరుమీద వున్నందున 1/70 భూబదిలీ చట్టాన్ని అమలుచేయలేక పోతున్న విషయం వాస్తవమేనా అని అంటే అవునండీ అన్నారు . సంతోషం . అయితే 1/70 చట్టం షెడ్యూలు ప్రాంతాలలో అమలుజరగకపోవడానికి కారణం ఏమిటంటే, చట్టంనుండి తప్పించుకోడానికి , షెడ్యూలు ప్రాంతాలలో స్థిర చర ఆస్థులు సంపాదించుకోడానికి ఆ ప్రాంతంలో ఉన్న అమాయకులైన గిరిజన మహిళలను లోబరుచుకుని వాళ్ల పేరుమీద ఆస్థులు కొనుగోలు చేయడంగానీ , భవనాలు నిర్మించడంగానీ చేస్తున్నారు . అరకువ్యాలీ ప్రాంతంలో రాజధాని హోటల్ ఒక గిరిజన మహిళ పేరుమీద నిర్మించబడింది . సినిమా హాలు కూడా గిరిజన మహిళ పేరుమీదనే నిర్మించబడింది . నా కానిస్టిట్యుయెన్సీ పాడేరులో సుభార్కర్ అనే కమ్మకులానికి చెందిన వ్యక్తి గిరిజన మహిళ మోదమాంబ పేరున లాడ్జి నిర్మించారు . సినిమాహాలు ఆమెపేరున కొనుగోలు చేయడం జరిగింది . ఈ విధంగా పోతుంటే 1/70 యాక్ట్ ఉండి ప్రయోజనం ఏమిటి ? ఇది సక్రమంగా అమలుజరగాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలి ? చట్టం వున్నప్పటికీ దానిని అతిక్రమించి అక్రమంగా స్థిర చర ఆస్థులు సంపాదించడం చట్టవిరుద్ధంగా ఉంది కాబట్టి ఈ చట్టం వున్నా కూడా దీనిని ఆధారం చేసుకుని ఏ రకమైనచర్యలు తీసుకోడానికి అవకాశం లేని పరిస్థితిలో ఉన్నారు . బినామీ ఆస్థులను నిరోధించడానికి ఒక ప్రత్యేకమైన చట్టం చేయకుండా 1/70 అమలుచేయడం సాధ్యం కాదు . అందువలన ఈ బినామీ ఆస్థులను నిరోధించడానికి ప్రత్యేకచట్టం చేస్తారా లేదా తెలియజేయాలని తమరిద్వారా కోరుతున్నాను . 1/70 యాక్ట్ ఎందుకు అమలుచేయడంలేదు ? దీనితాలూకు

పరిణామాలు, పరిస్థితులు మొత్తం దర్యాప్తు చేయడానికి హౌస్‌కమిటీ నియమిస్తారా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాని అడుగుతున్నాను .

శ్రీ జి . దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, తమరిద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని అడుగుతున్నాను . ఏజెన్సీప్రాంతాలలో ఉండే గిరిజనేతరులకు మొదటి భార్య వుంటే కూడా రెండవ భార్యగా గిరిజన మహిళను అది ఆథరైజు పెండ్లి కాదు, చేసుకుంటానని ఉంచుకోవడం, ఆ మహిళ ద్వారా గిరిజనులకు రావలసిన రాయితిలు ఏదైతే ప్రభుత్వం ఇస్తుందో, ఆమె పేరుమీద పొందుతున్నారనే మాట వాస్తవం కాదా ? రెండవ విషయం ఒక పెద్ద లోను ఉదాహరణకు రు . 1 కోటి పొందాలంటే, ఒక స్మాల్‌స్కేల్ పరిశ్రమ పెట్టుకోడానికి కనీసం రు . 20 లక్షలు ముందే ఖ ర్చుచేయాలి . అలా అయితేగానీ లోన్ కాదు . ఈ ఖర్చుపెట్టుకునే స్థోమత గిరిజనులకు లేదు . అందుకని గిరిజనేతరులు, గిరిజన మహిళలను ఉంచుకోవడమా, చేసుకోవడమా ఏదన్నా, వారి పేర్లు ఉంచి ఆ డబ్బు ఖర్చుచేసి పెద్ద లోన్లు తీసుకునే మాట వాస్తవం కాదా సినిమాహాల్స్, రైస్‌మిల్స్ గిరిజనుల పేరుమీద ఉంటాయి, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు గిరిజన మహిళల పేరుమీద ఉంటాయి . ఇది బినామీ కాదా ? ఎక్కువ లోన్ తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా ఉంటుంది . ఉదాహరణకు గోవిందనాయక్ గారి అబ్బాయికి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీకి లోన్ కావాలంటే రెండుసార్లు ఎస్‌టి కమిటీ ఢిల్లీ వెళ్లవలసి వచ్చింది . సుమారు రు . 25 లక్షలు ఖర్చుపెడితేగానీ లోన్ రాలేదు . ఇటువంటి పరిస్థితిలో దీనిని నివారించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది ? భవిష్యత్తులో జరుగకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన మహిళలు 33 తెగలు ఉంటే అందులో కొండరెడ్డి, కోయ ఇతర తెగల గిరిజన మహిళలను ఇతర ప్లెయిన్ ఏరియాల నుండి వచ్చే గిరిజనేతరులు వందల గ్రామాల నుండి వ్యవసాయం, వ్యాపారం పేరుతో వచ్చి, వ్యవసాయం, వ్యాపారం కాకుండా అక్కడున్న మా గిరిజన మహిళలను లోబరుచుకుని, మొదటిభార్య పట్నంలో ఉంటుంది, రెండవభార్యగా స్వీకరించి, నమ్మించి లోబరుచుకుని అక్కడ వున్న స్థిరచర ఆస్థులుగానీ, భూములుగానీ అక్కడ పుట్టిన మా ట్రైబల్ ఏరియాలలోని గిరిజనుల పిల్లలకు విద్య , వైద్యం అందే పరిస్థితి లేదు . అరకు, పోలవరం, జంగారెడ్డి గూడెం ఎక్కడ చూచిన ప్రత్యేకమైన సదుపాయాలు లేవు . ఆ ప్రాంతాలలో ఈరోజు గిరిజనేతరులు మొత్తం వ్యవసాయ, వ్యాపారాలు చేసుకుంటున్నారు . జంగారెడ్డిగూడెంలో గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటే, అడిగినందుకు గిరిజన నాయకులను జైలులో పెట్టించారు . అటువంటివి లేకుండా నివారించడానికి దీనికి ప్రత్యేకమైన చట్టం చేస్తారా లేదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవసభ్యులు రాజారావుగారు అడిగిన విషయం, పాడేరు, అరకులోయ ప్రాంతాలలో మా దృష్టికి వచ్చిన విషయం చిరువూరి కాశీ విశ్వనాథం అనే గిరిజనేతరుడు పాడేరు గ్రామ పంచాయతీలో ఒక భవనం కలిగి వున్నాడు . దానిని లాడ్జిగా ఉపయోగిస్తున్నారు . కొలుపై పాడేరు గ్రామంలో ఒక థియేటరు, చింతపల్లిలో ఒక టూరింగ్ థియేటరు ఉంది . ఈ ఆస్థులను ఎస్‌టి తెగలకు చెందిన భార్య పి . నిర్మల కిరణ్‌కుమారి గారి పేరున సంపాదించారు . 1/70 యాక్ట్ ప్రకారం గిరిజనేతరుల పేరుమీద ఏదన్నా భూమి ఉంటే తప్ప వాళ్ల మీద యాక్షన్ తీసుకోలేము . ఇది గిరిజన మహిళ పేరున ఉంది . ఆయన పెండ్లి చేసుకుని వున్నారు కాబట్టి, ఆమె పేరున ఆస్థి ఉంది కాబట్టి

ఎటువంటి చర్య తీసుకోలేని పరిస్థితిలో వున్నాము . రెండవది సుభాకర్ రావు అనే గిరిజనేతరుడు అరకువ్యాలీ మండలం పడమరపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఒక సినిమాహాలు, వసుంధర హోటల్, రాజధాని హోటల్ కలిగి వీటిని ఎస్‌టి కులానికి చెరిన గుడివాడ అప్పు నర్సమ్మ గారి పేరున ఉంది కాబట్టి , ప్రభుత్వానికి 1/70 యాక్ట్ ఎట్రాక్ట్ కాదు కాబట్టి ఎటువంటి చర్యలు తీసుకోలేకుండా ఉన్నాము . ఈ వ్యక్తులకు, గిరిజన మహిళలకు పిల్లలు కూడా వున్నారు, వారు చదువుకుంటున్నారు, కలిసే ఉంటున్నారు . ఈ విషయం గౌరవసభ్యులందరికీ తెలుసు . దేముడుగారు ఒక మాట మాట్లాడుతూ, గిరిజనుల పేరుమీద లోన్ మంజూరు కావాలంటే కొన్ని లక్షలు ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు . అటువంటి విషయం ఏదన్నా ఉంటే మాదృష్టికి తెస్తే తప్పకుండా విచారించి చర్యలు తీసుకుంటాము . రు . 20, 25 లక్షలు డబ్బు ఇస్తే చేస్తారని చెప్పడం వాస్తవం కాదు, సత్యదూరంగా ఉంది . ఇటువంటి కేసులు ఇంతవరకు మా దృష్టికి రాలేదు . దయచేసి అర్థం చేసుకోవాలి .

రాజారావుగారు అన్నారు . ఇటువంటి బినామీ పేర్లమీద ఉన్న ఆస్థులను, ఇది బినామీ పేరు కాదు అధ్యక్షా, గిరిజన మహిళ పేరున ఉంది . కావట్టి బినామీ అనబడదు . బినామీ పేరుమీద ఏమన్నా ఆస్థి కలిగివుంటే వారిపై చర్య తీసుకునేందుకు ఏదన్నా చట్టం తెస్తారా అంటే గౌరవ మునిసిపల్ శాఖమంత్రి శ్రీ కోనేరు రంగాంవుగారి అధ్యక్షతన , అందులో నేను కూడా ఒక సభ్యుడిని, రాష్ట్ర ల్యాండ్ కమిటీ ఒకటి ఉంది . ఇటువంటి విషయాలను ఆ కమిటీలో పరిశీలించడం జరుగుతుంది . ఆ కమిటీ ప్రభుత్వానికి రికమండ్ చేసి ఇటువంటి వాటిపై చర్య తీసుకోడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే వాటిపై చర్య తీసుకోడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను . ఇప్పటికి ఉన్న పరిస్థితులను బట్టి ఆస్థి గిరిజన మహిళల పేరున ఉంది కాబట్టి ప్రభుత్వదృష్టికి వచ్చినా ఎటువంటి చర్య తీసుకోలేకుండా ఉన్నాము . అది తెలుసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ జి . దేముడు : అధ్యక్షా, డబ్బుల ఖర్చవుతుందా లేదా గోవిందనాయక్‌గారికి అడిగి తెలుసుకోవాలి .

శ్రీ ఎల్ రాజారావు : అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రమైనది . చట్టవిరుద్ధంగా వారు ఆస్థులను అనుభవిస్తున్నారు . ఆ ప్రాంతంలో వున్న భూములను కాపాడడానికి ఒక చట్టం అనేది ఉంది . చట్టవిరుద్ధంగా వాళ్లు అనుభవిస్తున్నారు . బినామీ పేర్లతో, గిరిజన మహిళ పేరుతో ఆస్థి సంపాదించుకోవడం 1/70 యాక్ట్ ద్వారా చర్యలు తీసుకోవడానికి అవకాశం లేనపుడు దీనికి పరిష్కారం వెతకాలి . దీనికి సంబంధించి అక్కడ ఏమి జరుగుతున్నది, దీని పూర్వాపరాలు , స్థితిగతులు ప్రభుత్వానికి తెలియాలనుకుంటే ప్రత్యేకించి ఒక హౌస్‌కమిటీ వేయాలి . లేకపోతే వాస్తవాలు ప్రభుత్వదృష్టికి వచ్చే అవకాశాలు లేవు . హౌస్‌కమిటీ వేస్తారా లేదా ?
ఉ.9.10

మిస్టర్ స్పీకర్ : ఎస్‌టి వెల్ఫేర్ కమిటీ ఉంది . If anything specific is there, we can refer it to that Committee.

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ ః అధ్యక్షా, స్టేట్ లెజిస్లేచర్ కమిటీ ఉంది . అందులో ఈ విషయాలు ప్రస్తావించవచ్చు . స్టేట్ ల్యాండ్ కమిటీ ఉంది . గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో వున్న ప్రభుత్వ భూములు, బంజరుభూములు, సీలింగ్ భూములకు సంబంధించి చట్టంలో ఏ విధమయిన మార్పులు చేయాలి, ఏ విధంగా స్ట్రీంలైన్ చేయాలనేదానికి కమిటీ వేశారు . ఆ కమిటీ పరిశీలిస్తుంది . ఇందులో ఏజెన్సీ ఏరియాలలో 1/70 యాక్ట్ లో జరిగే లోపాలు ఇటువంటి వాటిపై కమిటీ ఉంది . ఆ కమిటీలో వారి అభిప్రాయం తెలియజయవచ్చు . అటువంటి నిర్ణయం తీసుకుంటే తప్పకుండా చర్య తీసుకుంటాము . బినామీ ఇందులో వర్తించదు . గిరిజన మహిళ పేరున ఉంది . కాబట్టి క్లియర్‌గా మీకూ మాకు తెలుసు . ఇది అన్యాక్రాంతం అని భావించడానికి వీలులేదు . దీనికి 1/70 వర్తించదు . ఇది గౌరవసభ్యులకు తెలియని విషయం కాదు .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారూ, ఒక్క నిముషం . కొంచెం వయొలేటివ్‌గా కనిపిస్తుంది, మిస్‌యూజ్ అవుతుందనే మాట అన్నారు . ఆ యాస్పెక్ట్‌లో ఎగ్జామిన్ చేయుస్తారా ?

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ ః అధ్యక్షా, ఎగ్జామిన్ చేసినా రిజల్ట్సు రాదు . ఎందుకంటే మహిళ పేరున ఉంది . ఎఫెక్టెడ్ పర్సన్స్ మాకు అన్యాయం జరుగుతున్నది, మా పేరున ఉన్నది వారు అనుభవిస్తున్నారు అని ఎవరైనా వచ్చి ఫిర్యాదుచేస్తే చేస్తాము తప్ప స్యుమొటోగా మేము చేయడానికి లేదు . 1/70 దీనికి వర్తించదు .

మిస్టర్ స్పీకర్ ః మన అసెంబ్లీ కమిటీ ఉంది . దాంట్లో this can be taken up.

( గౌరవసభ్యులు సర్వశ్రీ ఎల్ రాజారావు, జి . దేవుడు, సున్నం రాజయ్య ప్రభృతులు తమస్థానాలనుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు )

దయచేసి కూర్చోండి . మినిస్టరుగారు చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు . Regarding the Committee వారు ఏ ఆప్షన్స్ ఉన్నాయో ఎక్స్‌ప్లెయిన్ చేశారు . మిస్ యూజ్ అవుతున్నది అనే విషయం మీద కూడా చెప్పారు . శాసనసభకు సంబంధం ఉన్న ఎస్‌టి వెల్ఫేర్ కమిటీ ఉన్నది . దానిపైన it can definitely make any further recommendations. ఏదన్నా సూచనలు ప్రభుత్వానికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . ఇన్ని మార్గలు ఉన్నాయి . Leave it here.

శ్రీ ఎల్ . రాజారావు ః అధ్యక్షా, 1/70 యాక్ట్ వయొలేషన్ జరుగుతున్నది . దానికి సంబంధించి అది కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయం తీసుకుంటుంది ? ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది అనేవి మంత్రిగారు చెప్పినదాంట్లో స్పష్టత లేదు . హౌస్‌కమిటీ వేస్తే దానికి అధ్యయనం చేస్తారు . పరిస్థితులు ఏమిటి అనేది పూర్తిగా ప్రభుత్వదృష్టికి రావడానికి అవకాశం ఉంటుంది .

మిస్టర్ స్పీకర్ ః మన శాసనసభ కమిటీ ఉంది . అందులో రిఫర్ చేయండి . Anything more - Minister for Tribal Welfare.

శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ ః అధ్యక్షా, భారత రాజ్యాంగం ప్రకారం ఎవరు ఎవరినైనా పెండ్లి చేసుకోవచ్చు . గిరిజన మహిళ గిరిజనేతరులకు చేసుకోవద్దు అని ఎక్కడా లేదు . ఒకవేళ చేసుకున్నా

ఆమె పేరున ఉన్న భూములు తీసుకోవాలని ఎక్కడా లేదు. 1/70 ఎఫెక్టెడ్ పర్సన్స్ ఫిర్యాదుచేస్తే చట్టం పరంగా చర్య తీసుకుంటాము. ఎవరూ ఫిర్యాదు చేయలేదు. దానికి ఏమిచేస్తాము ? ఎవరైనా ఫిర్యాదుచేస్తే తప్పకుండా పరిశీలించి, ఏ మేరకు న్యాయం చేయగలుగుతామో, ఏ మేరకు చర్య తీసుకోగలుగుతామో తప్పకుండా తీసుకుంటాము.

MR. SPEAKER: We have already a Committee. We can put forward any further issue to it. సలహా ఏమున్నా ఉంటే కమిటీ ద్వారా ఇవ్వండి.

( అంతరాయం )

కమిటీ ఉంది. It can make a recommendation.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవసభ్యులను దయచేసి వ్రాతపూర్వకంగా ఇవ్వమనండి. స్టేట్ ల్యాండ్ కమిటీలో ఎగ్జామిన్ చేస్తాము. ఎటువంటి మార్పు తెస్తే దీనిని నిరోధించగలుగుతాము అనేది విచారణ చేస్తాము. తప్పకుండా ఫిర్యాదు ఇవ్వండి. తప్పకుండా గిరిజన శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి దాంట్లో తగుచర్యలు తీసుకుంటాము.

## ట్రాక్టర్లు తిరగడం వల్ల రోడ్లు దెబ్బతినుట

ప్రశ్న నెం. 43(6606)

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. వరిపండే భూమిని దున్నడంకోసం ఉపయోగించే చక్రాలుగల ట్రాక్టర్లు తిరుగుతున్న కారణంగా తారురోడ్లు దెబ్బతింటున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

ఆ. అయితే, అట్టి చక్రాలు ఉన్న ట్రాక్టర్లు తిరగడాన్ని తనిఖీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె. సి దివాకర రెడ్డి):**

అ అవునండీ.

ఆ రోడ్లపై ముఖ్యంగా తారురోడ్లపై ఇనుపచక్రాలు గల ట్రాక్టర్లను నడపరాదని గ్రామాలలో దండోరా వేయడం ద్వారా కావలసినంత ప్రచారాన్ని ఇవ్వవలసిందిగా గ్రామ పంచాయతీలను కోరడం జరుగుతున్నది.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి : అధ్యక్షా, వరి పండే కోస్తా ప్రాంతంలో ముఖ్యంగా కెనాల్స్ ఉన్న ప్రాంతాలలో, మాగాణి ప్రాంతాలలో వేల కోట్ల రూపాయలతో తారురోడ్లు వేస్తున్నా, ట్రాక్టరు దమ్ము చక్రాలతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ప్రతి సంవత్సరం కూడా ఉండని విషయం మనకు తెలిసినదే. ప్రత్యేకించి ఆ దమ్ము చక్రాలు దాదాపు సీజను నెలరోజులు రోడ్ల పైన, పొలాల్లో తిరగకుండా, కేవలం తారురోడ్ల

మీద తిరుగుతున్నాయి . ఈ దమ్ము చక్రాలకు ప్రత్యేకంగా ఇనుప పట్టాలు చేసుకుంటే గ్రామీణ ప్రాంతాలలోని చాలా రోడ్లను డ్యామేజ్ నుండి నిలుపుదల చేసే అవకాశం ఉంది . కాబట్టి గ్రామ కార్యదర్శుల ద్వారా గానీ, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా గానీ ట్రాక్టర్లు గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల మీద తిరగకుండా చేస్తే వేల కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లను రక్షించిన బాధ్యత నెరవేర్చిన వారం అవుతాము . నాబార్డులో ఎన్ని సదస్సులు చేసినా, పూర్వం మనకున్న గ్రావల్ రోడ్లు మీద దమ్ము చక్రాలు తిరిగినా ఆ రోడ్లు డ్యామేజ్ కావు . ఈ రోజు మారుమూల ప్రాంతాలకు కూడా లింక్ రోడ్లు తారు రోడ్లు ఉండడం వలన ఈ దమ్ము చక్రాలతో డ్యామేజ్ అవుతున్న విషయం గత 5, 6 సంవత్సరాల నుండి ప్రతివ్యక్తికి తెలిసినా కూడా ఇంజనీరింగ్ శాఖ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు .
ఉ.9.20

కాబట్టి దానికి వున్న ఆ దమ్ము చక్రాలను మార్చుకోవడం చేయాలి. అట్లా కాకుండా వీల్ చేంజ్ చేయకుండా రోడ్ల మీద తిరిగే ట్రాక్టర్లను ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కాని, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వారి ద్వారా కాని కంట్రోల్ చేయాలి. మనం ఆ విధంగా చేయలేనపుడు, లక్షలాది రూపాయలతో వేసిన రోడ్లు పాడైపోతాయి కాబట్టి ఈ విషయంలో సక్రమమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, ఇనుప చక్రాల ట్రాక్టర్లు ఊళ్లలో రోడ్ల మీద తిరగడం వల్ల రోడ్లన్నీ పాడైపోతున్నాయి. గత సంవత్సరమూ, ఈ సంవత్సరమూ భారీ వర్షాలు పడడం వల్ల, రాష్ట్రంలో పంచాయతీరాజ్ రోడ్లన్నీ కూడా చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. ఇది మంత్రి గారికి కూడా తెలుసు. ఇప్పుడు ప్రధాన మంత్రి సడక్ యోజన క్రింద నాబార్డ్ నుంచి ఇచ్చిన రోడ్లు తప్ప గతంలో వేసిన రోడ్లకు ఎక్కడా మరమ్మతులు లేవు. ఇది నేను చెప్పడం కాదు, అందరికీ తెలుసు. గతంలో పాత రోడ్లను మరమ్మత్తు చేయడానికి జిల్లా పరిషత్తుకు ఆర్.ఆర్.ఎం. గ్రాంట్స్ వుండేవి.

సందర్భం కాకపోయినా సరే, అవకాశం వచ్చింది కాబట్టి మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తే, వారు ఈ విషయం మీద దృష్టి పెడతారని, తద్వారా మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో నేను చెబుతున్నాను. గతంలో ఆర్.ఆర్.ఎం . గ్రాంటు, స్పెషల్ గ్రాంట్ అని వుండేవి. ఈ రెండున్నర సంవత్సరాల కాలం నుంచీ ఆ గ్రాంట్ రిలీజ్ కావడం లేదు. రోడ్ మీద ఒక గొయ్యి పడితే దానిని పూడ్చే పరిస్థితి లేదు. ఈ విషయం అందరికీ తెలుసు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, తుపాన్ల వల్ల రోడ్లనీ అధ్వాన్నంగా తయారయ్యాయి. ఇది అందరు శాసన సభ్యులకూ తెలుసు. కాబట్టి పాత రోడ్లను మరమ్మతు చేయడానికి మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి జిల్లాకు రెండు, మూడు కోట్ల రూపాయల చొప్పున మంజూరు చేసినట్లయితే పరిస్థితి కొంత మెరుగుపడుతుంది కాబట్టి ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, పంచాయతీరాజ్ రోడ్లన్నీ కూడా పాడైపోకుండా వుండాలంటే, ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో గ్రామాలలోని రోడ్లపై తిరగరాదని గ్రామ పంచాయతీల ద్వారా చాటింపు వేస్తే సరిపోతుందని మంత్రిగారు చెప్పారు. మంత్రాలకు చింతకాయలు రాలవు. పంచాయతీ రోడ్లు మాత్రమే కాదు, మా దగ్గర నేషనల్ హైవేస్ మీద కూడా ట్రాక్టర్లు అట్లానే తిరుగుతున్నాయి. కేజ్ వీల్స్‌తో బి.టి. రోడ్ల

మీదకు ట్రాక్టర్లు వస్తే అందుకు పెనాల్టీ వేసి, బండిని సీజ్ చేసే విధంగా చేయాలి. అట్లా చేసే కంట్రోల్ అవుతుంది తప్ప ఊరికే మంత్రాలకు చింతకాయలు రాలవు.

శ్రీ జి. మురళీ రామకృష్ణ (చింతలపూడి): అధ్యక్షా, ట్రాక్టర్ల వల్ల గ్రామీణ ప్రాంతాలలో రోడ్లన్నీ పాడైపోతున్న విషయం అందరికీ తెలుసు. రోడ్లకు ఇరువైపులా వుండే చేలల్లో దమ్ము చేసిన తరువాత 100 మీటర్లు, 200 మీటర్ల దూరం మేరకు ఆ ఇనుప చక్రాలను ఊడదీయకుండా వెళ్లిపోతున్నారు. ఆ చక్రాలను తీయాలంటే దానికి వున్న ప్లేట్‌ను కొంచం బిగించినట్లయితే , రోడ్డు ఎక్కినపుడు ఆ రోడ్డు పాడు కాకుండా వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎవరెవరికైతే ట్రాక్టర్లు వున్నాయో, వారి జాబితాను తీసుకుని, గ్రామ పంచాయతీ సెక్రటరీలు బాధ్యత తీసుకుని, ఎవరి ట్రాక్టర్ల వల్లనైతే రోడ్లు పాడైపోతున్నాయో, వారిని గుర్తించి, ఏ మేరకు నష్టం వాటిల్లిందో, ఆ మొత్తాన్ని వారు చెల్లించే విధంగా నిబంధననలను రూపొందించినట్లయితే ఇది కంట్రోల్ అవవచ్చు. అసలే మనకున్న రోడ్లు చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి, ఈ ట్రాక్టర్ల వల్ల ఇంకా అధ్వాన్నంగా మారుతున్నాయి.

శ్రీ ఎస్. రంగరాజు (విశాఖపట్నం 2) : అధ్యక్షా, కేజ్ వీల్స్ గురించి రెండు మూడు సార్లు ఆర్ అండ్ బి మంత్రి గారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. డెల్టా ప్రాంతంలో కేజ్ వీల్స్ వల్ల రోడ్లు పాడైపోతున్నాయి. అందువల్ల దీనికొక చట్టం తయారు చేసి ఆర్ అండ్ బి, సి.సి. రోడ్ల మీదకు వచ్చిన ట్రాక్టర్లను సీజ్ చేసి యాక్షన్ తీసుకునేలాగ నిబంధనలను రూపొందించాలి. ప్రతి మండలంలోనూ ఒక కమిటీని వేసి, రెవిన్యూ, పోలీసు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల నుంచి ప్రతినిధులను అందులో సభ్యులుగా వేసి, ఆ గ్రామంలో వుండే ట్రాక్టర్లను నోట్ చేసుకుని ఎవరి వల్లనైతే రోడ్లు పాడవుతున్నాయో, వారిపై చర్య తీసుకోవాలి. ఆ మేరకు వచ్చే బడ్జెట్ సమావేశాలలో ఒక చట్టాన్ని తీసుకు రావాలి. రోడ్లు పాడు కావడానికి కారకులైన వారికి చాలా ఎక్కువగా 20,000, రు.25,000 పెనాల్టీని వేస్తే ఈ పరిస్థితి బాగా మారుతుంది.

అట్లా కాకుండా మనం ఏదో రు.500, రు.1000 పెనాల్టీ వేస్తే అది కట్టేస్తున్నారు, మళ్లీ మర్నాడు మామూలే. ఎక్కువగా లేట్ నైట్స్, ఎర్లీ మార్నింగ్స్‌లో తిరుగుతాయి కాబట్టి వాటిని పర్యవేక్షించడం కష్టం కాబట్టి, దీనికి హెవీగా ఫైన్ వేయాలని కోరుతున్నాను. అందువల్ల ఈ విషయంలో ఒక చట్టం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన మాటలతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. కేజ్ వీల్స్‌తో తిరిగే ట్రాక్టర్ల వల్ల రోడ్లు చెడిపోతున్నాయనే మాట కూడా వాస్తవం . ఇప్పటికే చాలా గ్రామాలలో సర్పంచ్‌లు దండోరా వేయడం జరిగింది. ఇప్పటికైతే కేజ్ వీల్ వున్న ట్రాక్టర్లను వాడకూడదని ఎక్కడా లేదు. ఇప్పుడు గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకొచ్చారు కాబట్టి ఈ విషయం మీద సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుంది. ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికీ, న్యాయశాఖా మంత్రిగారికీ తెలియజేసి చట్టంలో మార్పులు తీసుకురావడానికి ఎంతవరకూ అవకాశం వుందో చూసి ఆ ప్రకారంగా చేయాలని వారికి చెప్పడం జరుగుతుంది.

అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అంటున్నారు. అది సత్య దూరమైన విషయం. ఆర్.ఆర్.ఎం . గ్రాంట్ క్రింద మూడవ విడతలో రు.75 కోట్లను విడుదల చేయడం జరిగింది. నిన్నటి రోజున ప్రత్యేకంగా రోడ్ల రిపేర్లను చేపట్టడానికి ఒక్కొక్క జిల్లాకు రు.3 కోట్ల చొప్పున విడుదల

చేయడం జరిగింది. అయితే అన్నీ చాలా బాగున్నాయి, అంతా ఈ డబ్బులతోనే అయిపోతుందని నేను అనడం లేదు. ప్రభుత్వానికి అదనంగా ప్రయారిటీలు వున్నాయి కాబట్టి ఈ డిపార్ట్‌మెంట్ కొంత మేరకు ఇబ్బందికి లోనైన మాట వాస్తవమే కాని, నిర్లక్ష్యం చేయడం జరగలేదు.

## అల్ప సంఖ్యాక వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రశ్న నెం.44(6517)

Sarvasri Akbaruddin owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura), Md. Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar) and Mohd. Moazam Khan(Asifnagar) - Will the Miniter for Minorities Welfare, Wakf, Urdu Academy be pleased to state:

a) whether it is a fact that the Hon'ble Chief Minister has announced on the Floor of the House that the Government will provide scholarships for Minorities on par with Backward Classes;
b) whether it is also a fact that the Government has promised to open the Hostels for poor students of Minorities;
c) if so, budget required to provide scholarships to Minorities on par with Backward Classes;
d) number of Hostels that have been opened for Minority students; and
e) number of applications received this year for Pre-Matric students and Post-Matric scholarships from Minority students when compared to last year.

**MINISTER FOR MINORITIES WELFARE (SRI MOHD. FARIDUDDIN) :**

a) Yes Sir.
b) Yes Sir.
c) Budget required to provide scholarships to Minorities on par with Backward Classes is estimated to be as follows:

| | |
|---|---|
| 1) Pre Matric Scholarship for 1,74,873 students | Rs. 1197.07 lakhs |
| 2) Post Matric Scholarships for 70,191 students | Rs. 1814.79 lakhs |
| Total Budget required | Rs. 3011.86 lakhs |

d) 12 Hostels are sanctioned for Minority students at 12 Districts as follows: Hyderabad, Rangareddy, Nizamabad, Medak, Adilabad, Mahabubnagar, Kurnool, Cuddapah, Anantapur, Chittoor, Guntur and Krishna vide G.O.Ms.No. 34 MW (MFC) Department, dated 20.11.2006.
e) The number of applications received under Pre & Post Matic Scholarships compared to last year are as follows:

| | 2005-06 | 2006-07 |
|---|---|---|
| 1. Pre Matric | 84,918 | 1,74,873 |
| 2. Post Matric | 34,758 | 70,191 |

ఉ.9.30

PASHA KHADRI

جناب سید احمد پاشاہ قادری۔ ہماری پارٹی مجلس اتحادالمسلمین کا دیرینہ مطالبہ تھا کہ اسکالرشپ جو بی۔سی۔ طلباءکودیاجاتاہے اس کے مماثل اسکالرشپ مسلمان طلباءکوبھی دیا جائے ۔ بڑی خوشی کی بات ہیکہ منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ مسلمان طلباء کو بھی بی۔سی۔طلباء کے مماثل اسکالرشیپ دیئے جائیں گے ۔ میں منسٹر صاحب کا جواب مکرر سنا چاہتاہوں کہ مسلمان طلباء کو بھی بی۔سی۔ طلباءکے مماثل اسکالرشپ دیا جائے گا ۔ دوسرا سوال یہ ہیکہ اسکالرشپ کیلئے بجٹ کہاں سے دیاجائے گا ۔ کیااس کیلئے حکومت کوئی خاص بجٹ دے رہی ہے۔ مسلم طلباء کے 6 ہاسٹل علاقہ تلنگانہ میں اور 6 ہاسٹل علاقہ آندھرا میں کھولنے کاوعدہ کیاگیا ہے۔ ہمارایہ مطالبہ ہیکہ ساری ریاست میں سب سے زیادہ مسلم آبادی شہر حیدرآباد میں موجود ہے اس لئے شہر حیدرآباد میں کم از کم دو مسلم ہاسٹل قائم کئے جائیں اوریہ 12 ہاسٹل کھولنے کیلئے بجٹ کتنا ہوگا اور یہ بجٹ کہاں سے فراہم کیاجائے گا ۔

శ్రీ ఎమ్. ఏ. గఫూర్ (కర్నూలు) :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, డబ్బు ఇంత అవసరం అవుతుందని చెప్పారు. అసలు మైనారిటీస్ బడ్జెటులో ఇవి ఇంక్లూడ్ అయ్యాయా లేదా. స్కాలర్‌షిప్స్ నిమిత్తం అప్లికేషన్స్ వచ్చాయని అన్నారు. అప్లికేషన్స్ అన్నింటికి మంజూరు చేస్తారా, లేక అప్లికేషన్స్‌ని ప్రయారిటీలో తీసుకొని కొంతమందికే స్కాలర్‌షిప్ ఇస్తారా, ఆ వివరాలు ఇవ్వాలి. బి.సి. విద్యార్థులతో సమానంగా మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది ఇంతవరకు యింప్లిమెంట్ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం బి.సి. కమిషన్ ద్వారా రిపోర్టు తీసుకొన్నా, సెంట్రల్‌లో ప్రైమినిస్టర్ హై లెవల్ కమిటి వారు ఇచ్చిన రిపోర్టు చూసుకొన్నా, విద్యా రం గంలో మైనారిటీలు దళితుల కంటే వెనుకబడి ఉన్నారని అర్థమౌతోంది. మైనారిటి పిల్లలు చదువుకోవాలంటే హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. స్కాలర్‌షిప్స్‌ని ఇవ్వాలి. 20.11.2006న ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కానీ ఇంత వరకు ఒక్క జిల్లాలో హాస్టల్ ఏర్పాటు చేయలేదు. ఈ సంవత్సరం కూడా పూర్తి కావస్తోంది. మీరు వీటిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు. గవర్నమెంట్ తరఫున నైవాసిక పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, నవోదయ పాఠశాలలు ఉన్నాయి. అటువంటి పాఠశాలలో మైనారిటీ పిల్లలకు కొంత శాతమైనా మీరు రిజర్వేషన్ ఇస్తారా? జిల్లాలో ఉన్న మైనారిటీ పిల్లలు హెడ్ క్వార్టర్స్‌కి వచ్చి చదువుకోవాలంటే సాధ్యమవుతుందా అంటే సాధ్యం కాదు. కాబట్టి, మైనారిటి జనాభాని ఆధారంగా చేసుకొనైనా కొంత శాతమైనా ఇస్తారా. దీని విషయంలో ముఖ్యమంత్రి గారు స్పందిస్తే బాగుంటుంది. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో మహిళలకు సంబంధించిన ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదు. డిగ్రీ చదువుకోవాలంటే న్యూవ్ సిటీకి వచ్చి చదువుకోవాల్సి ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు స్పందించి నిర్ణయాలు తీసుకొని మైనారిటి విద్యార్థులను ఆదుకోవాలిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు బడ్జెటు కేటాయింపులు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు ఉన్నాయని సమాధానం చెప్పాను. బడ్జెటులో కేటాయింపు ఇచ్చాము. extension of non-statutory educational benefits to the minorities including hostels from the financial year 2006-07, the budget is being allocated at Rs. 33.65 crores అందులో నుండి కేటాయింపులు ఇస్తున్నాము. బడ్జెటు కేటాయించడం జరిగింది. ఇంత వరకు హాస్టల్స్ ప్రారంభం కాలేదని సభ్యులు అన్నారు. అకడమిక్

ఇయర్ మధ్యలో హాస్టల్ ప్రారంభం చేయడానికి ఉండదు. కాబట్టి, ఈ సమయంలో కావాల్సిన వసతులను ఏర్పాటు చేసుకొంటున్నాము. వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి హాస్టల్స్ 12 జిల్లాలలో ఏర్పాటు కాబోతున్నాయి. స్కాలర్‌షిప్స్‌ని ఈ సంవత్సరం నుండే ఇస్తున్నాము. అప్లికేషన్స్‌ని రిసీవ్ చేసుకొని వాటిని స్క్రూటిని చేస్తున్నాము. అర్హులైన వారికి మంజూరు చేయడం జరుగుతోంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- అధ్యక్షా, 2004-05వ సంవత్సరంలో స్కాలర్‌షిప్స్‌ని ఎంతమంది విద్యార్థులకు ఎంత చొప్పుని ఇచ్చారు. మైనారిటీలు ఓల్డ్ సిటిలోనే కాకుండా నా నియోజకవర్గంలో కూడా ఉన్నారు. వారి గురించి కొత్తగా స్కూల్స్ కానీ, డిగ్రీ కాలేజీలు కానీ ప్రారంభించడాని కి ప్రభుత్వం ఆలోచన చేస్తోందా. 2004-05, 2005-06వ సంవత్సరంలో ఒక్క విద్యార్థికి ఎంతెంత చొప్పున స్కాలర్ షిప్ మంజూరు చేశారు.

CHRISTINE LAZARES (Nominated): Mr. Speaker, Sir, I would like to refer to the answer to "C" question given by the Hon'ble Minister. It indicates that the scholarships to the minorities would be provided on par with the BC students. But, despite the promise given by the Hon'ble Chief Minister, it is not being implemented. In case of pre-matric students only about 1193 students and in case of post-matric students only about 1814 students were provided the scholarships. Providing of scholarships to the minorities is very important as they are economically backward. Therefore, I request through you Mr. Speaker, Sir, the Government to kindly sanction the scholarships to all the applicants particularly the women students.

శ్రీ టి. హరీష్‌రావు :-అధ్యక్షా, మంత్రిగారు పది హాస్టల్స్ పెట్టామని చెప్పారు. హాస్టల్స్ ఏ ప్రాతిపదికపై పెడుతున్నారు. తెలంగాణాలో మైనారిటీలు అధిక సంఖ్యలో ఉన్నారు. ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల్లో సమానంగా హాస్టల్స్ పెట్టడం సరికాదు. జనాభా ప్రాతిపదికన, జనాభాను బట్టి ఎక్కువగా హాస్టల్స్‌ని ఏర్పాటు చేయాలి. మెదక్ జిల్లాలో హాస్టల్ పెడతామని అన్నారు. మా మెదక్ జిల్లా సిద్ధిపేట నియోజకవర్గంలో 30వేల మందికి పైగా మైనారిటీలు ఉన్నారు. కాబట్టి సిద్ధిపేటలో హాస్టల్‌ని ఏర్పాటు చేస్తారా అని మంత్రి గార్ని అడుగుతున్నాను.

శ్రీ షేక్ నాజర్‌వలి (విజయవాడ-పశ్చిమ) :-అధ్యక్షా, ఈ ఉర్దూ విషయంలో పిల్లలకు జూనియర్, డిగ్రీ కాలేజీలు లేక పదవ తరగతితోనే చదువు ఆపేస్తున్నారు. విజయవాడ లాంటి నగరంలో కూడా డిగ్రీ కాలేజీ అడిగినా దాని విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం లేదు. విజయవాడలో లక్షలాది మంది మైనారిటీలు ఉన్నారు. అక్కడ డిగ్రీ కాలేజీ నెలకొల్పాల్సిన అవసరం ఉంది. అక్కడ స్థలం, అన్ని సౌకర్యాలు ఉన్నాయి. వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- మంత్రి గారు సమాధానం చెపుతూ, హాస్టల్స్ మంజూరు కాబడ్డాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పెడతామని అన్నారు. స్కాలర్‌షిప్స్‌కి కూడా అప్లికేషన్స్ వచ్చాయని అన్నారు. అప్లికేషన్ నెంబరు చెప్పడం వల్ల లాభం ఏమిటి? బి.సి. విద్యార్థులతోబాటు ఇస్తామని అంటున్నారు. అందరికి స్కాలర్‌షిప్స్ వస్తాయో రావో అన్న అనుమానం ఉంది. పోయిన సంవత్సరం నా నియోజకవర్గంలో అకాడమిక్ ఇయర్ అయిపోయిన తరువాత స్కాలర్‌షిప్స్ వచ్చాయి. అలాగే ఈ సంవత్సరం ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్స్ వచ్చే

సంవత్సరం ఇవ్వదలచుకొన్నారా? ఎప్పటిలోపు ఇస్తారు. గవర్నమెంట్ తరఫున వివిధ స్కూల్స్ ఉన్నాయి. వాటిలో రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించాలి. దాంట్లో కొంత మంది మైనారిటీ విద్యార్థులకైనా పర్సంటేజీ ఫిక్స్ చేస్తే కొంత వరకైనా మైనారిటీలకు లాభం ఉంటుంది. దయచేసి ఈ విషయాన్ని పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ :-అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఎన్ని అప్లికేషన్స్ రిసీవ్ చేసుకొన్నారో అది చెప్పక్కరలేదని అన్నారు. కాని సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా Number of applications for this year both pre-matric and post-matric received from the minority students when compared to the last year. ఈ కంపారిజన్ అడిగారు. దాన్ని ఆధారంగా చేసుకొనే నేను సమాధానం చెప్పడం జరిగింది. Post-metric scholarships out of 1,74,873 applications, 1197 ఇస్తున్నామని చెప్పారు. For this purpose, at least Rs. 1197.07 lakhs amount is required. బడ్జెటు ఎంత అవసరం ఉంటుందో అది చెప్పాము. ఇంత వరకు అప్లికేషన్స్ రిసీవ్ అయినవాటికి రూ. 3011.86 లక్షల వరకు బడ్జెటు అవసరం ఉంటుంది. మొత్తం సాంక్షన్ చేశాను. అందరికి సాంక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.
ఉ.9.40

హాస్టల్స్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాము. మిగిలిన వాటిని మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో మొదలు పెడితే ప్రయోజనం లేకుండా పోతుంది కాబట్టి వచ్చే ఎకడమిక్ ఇయర్ నుంచి ప్రారంభిస్తాము. వచ్చిన మొత్తం అప్లికేషన్సును చూసి అర్హత కలిగి ఉన్న వారందరికీ స్కాలర్‌షిప్స్‌ను ఇవ్వడం జరుగుతుంది.

جناب سید احمد پاشاہ قادری - میں صرف تین سوال پوچھنا چاہتا ہوں کہ پہلا یہ کہ مسلم طلباء کو بی-سی- طلباء کے مماثل اسکالرشپ اس سال سے دیا جارہا ہے یا نہیں؟ تعلیمی سال ختم ہورہاہے فوری اسکالرشپ کی اجرائی عمل میں لائی جائے- دوسرا سوال یہ ہیکہ بی-سی- طلباء کے مماثل اسکالرشپ دینے کیلئے بجٹ کہاں سے لائیں گے ؟ تیسرا سوال یہ ہیکہ شہر حیدرآباد میں مسلمانوں کی کافی آبادی ہے اس آبادی کے تناسب سے کم از کم مسلم ہاسٹلوں کا قیام عمل میں لایا جائے-

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మైనారటీ వెల్ఫేర్‌ను గురించి పరిశీలించారు. అప్పుడు వారు రూ. 200, రూ. 120, రూ. 80 అన్న అంశాన్ని పరిశీలించారు. అది చూసిన వారు , అది దేనికి సంబంధించిందో తెలుప వలసిందిగా కోరారు. అవి స్కాలర్‌షిప్స్‌కు సంబంధించినదా అని అడిగారు. నెలకు ఇంత ఇస్తున్నారా అని కూడా అడిగారు. అప్పుడు మేము నెలకు కాదు పర్ యానమ్ అని చెప్పడం జరిగింది. అప్పుడు వారు ఈ 200, 120, 80 రూపాయల చొప్పున ఎందుకు ఇస్తున్నారు? మానేయండి. దీనికోసం అప్లికేషను వస్తున్నాయా? పిల్లలు ఎవరైనా అడుగుతున్నారా? పిల్లలు దరఖాస్తులు పెట్టుకుంటున్నారా ? ఇంత తక్కువ ఇవ్వడం ఎందుకు మానేయండి అని అన్నారు. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు స్పందించారు. తర్వాత , మనం టేకోవర్ చేసిన సంవత్సరంలో 2004-05లో రూ.4 కోట్లు ఉంటే ఉంటే దానిని ఎన్‌హేన్సు చేసి, రూ.10 కోట్లు చేయడం జరిగింది. 2005-06లో దానిని రూ. 33 కోట్ల 65 లక్షల వరకూ పెంచడం జరిగింది. On par with B.C.s ఇస్తున్నాము. ఖచ్చితంగా ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పులు on par with B.C.s ఇచ్చే రీతిలో మైనారిటీస్ కు కూడా ఇవ్వడం జరుగుతుంది.

( అంతరాయం)

MR. SPEAKER: I have already made it clear that after 9.30 a.m., there will be only Single Supplementaries. As far as the policy decision of the Government is concerned, the Minister is very clear on his part.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : నేను చాలా క్లియర్‌గా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. మైనారిటీస్‌కు on par with B.C.s స్కాలర్‌షిప్స్ ఈ సంవత్సరం నుంచి ఇస్తున్నాము. అందుకు బడ్జెట్ రూ.33 కోట్ల 65 లక్షలు కేటాయింపు చేయడం జరిగింది. హాస్టల్సు ఎక్కువ కావాలని సభ్యులు అడుగుతున్నారు. మైనారిటీస్ ఎక్కువ ఉన్న చోట్ల అదనంగా కావాలని వారు అంటున్నారు. 12 జిల్లాలలో మైనారిటీలు ఎక్కడైతే ఎక్కువగా ఉన్నారో అక్కడ , ఉర్దూ సెకండ్ లాంగ్వేజిగా ఎక్కడైతే డిక్లేర్ చేశారో ఆ ప్రాంతాలను ప్రథమంగా మేము ఎంపిక చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం నుంచి వీటిని పొడిగించే అవకాశం ఉంది. ఆ విషయమై ఆలోచన చేస్తున్నాము. హైదరాబాదు, కర్నూలులోనే కాకుండా అవసరమైన చోట ఇవ్వడం జరుగుతుంది. లాస్ట్ టైమ్ ఎంత అమౌంట్ ఇచ్చారని వారు అడుగుతున్నారు. 2004-05 సంవత్సరంలో రూ.4 కోట్లు, 2005-06 సంవత్సరాలకు రూ.10 కోట్లు ఇప్పుడు బడ్జెట్‌లో రూ.33 కోట్ల 65 లక్షలకు పెంచడం జరిగింది.

## రాష్ట్రంలో వంట గ్యాస్ కనెక్షన్ల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం. 45(6694)

సర్వశ్రీ / శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) , మాగుంట పార్వతమ్మ (కావలి), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), ఎం. చంద్ర శేఖర రెడ్డి (ఉదయగిరి), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), కె. విష్ణు వర్ధన్ రెడ్డి (అల్లూరు) – గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వంట గ్యాసు కనెక్షన్లన్నింటినీ క్రమ బద్ధీకరించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న మాట నిజమేనా?

ఆ) అయితే, చాలా వరకు గ్యాస్ కనెక్షన్‌లను వాస్తవ కేటాయింపు దారులు ఉపయోగించకుండా, వాటిని ఇతర వినియోగదార్లు ఉపయోగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఇ) అయితే, అట్టి గ్యాస్ కనెక్షన్‌లను వాస్తవంగా ఉపయోగిస్తున్నట్టి వినియోగదారుల పేరుపై అట్టి గ్యాస్ కనెక్షన్లను క్రమబద్ధీకరించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఈ) రాష్ట్రంలో వంట గ్యాసను అక్రమంగా ఇవినియోగించడాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఉ) అయితే, అక్రమ వంట గ్యాసు వినియోగంపై నమోదు చేసిన కేసుల సంఖ్య ఎంత?

**వ్యవసాయ శాఖ మంత్రి( శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి):**

అధ్యక్షా,

అ) అవునండీ,

ఆ) లేదండీ.

ఇ) రాష్ట్ర స్థాయి ఆయిల్ కో ఆర్డినేటరు, ఆయిల్ మార్కెటింగు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు జరిపి, అనుమతిని మంజూరు చేయవలసిందిగా, ఆయిల్ మార్కెటింగు కంపెనీలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా, కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను పంపింది.

ఈ) అవునండీ

ఉ) అక్రమ ఎల్‌పిజి వినియోగంపై నమోదు చేసిన కేసుల సంఖ్య ఈ కింది విధంగా ఉంది.

| వరుస సంఖ్య | కేసుల స్వభావం | 2005 | 2006 |
|---|---|---|---|
| 1) | హోటళ్లు, రెస్టారెంట్లు మొదలైన వాటిపై నమోదు చేసిన కేసులు | 1078 | 2304 |
| 2) | ఎల్‌పిజిని దుర్వినిరిగం చేసిన వాహనాలు స్వాధీనం చేసుకున్న వాహనాల కేసులు | 0 | 149 |
| 3) | ఇతర కేసులు | 66 | 17 |
| | మొత్తం | 1144 | 2470 |

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఈ గ్యాస్ కనెక్షన్లు 30 సంవత్సరాల కిందట విలాసవంతమైనది. కాని ఈ రోజు నిత్యావసరమైన పరిస్థితి వుంది. మనకు అవసరమైన మొత్తం దాదాపు 64 వేల మెట్రిక్ టన్నులు అని ఒక అంచనా ప్రకారం మనకి తెలుసు. 69 వేల మెట్రిక్ టన్నులు మనకు వస్తున్నాయి. అయినప్పటికీ సామాన్యుడికి ఇచ్చే గ్యాస్ కనెక్షన్లు సిలిండర్లు మార్పిడి కొంతమంది డీలర్లు వద్ద 45 రోజులు ఆలస్యం అయ్యే పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో ఉంది. చాలా మంది డీలర్లు ముఖ్యంగా మా నెల్లూరు జిల్లా, ఇతర ప్రాంతాలలో ఈ విధంగా ఆలస్యం చేసి, ప్రజలకు ఇబ్బంది కలగజేస్తున్నారు. వీటికి ఒక కారణం ఉంది. అది, కమర్షియల్ వెహికిల్సుకు ఇచ్చే విధంగా డైవర్షన్ చేస్తున్నారు. అందువల్ల ఆలస్యం ఎక్కువ అవుతున్నది. బినామీ పేర్లతో గ్యాస్ డీలర్లు కలిసి ఒక ఆర్టిఫిషియల్ స్కేర్సిటీ కలగజేస్తున్నారు. దీని మూలంగా దాదాపు కోట్ల రూపాయలు వారు సంపాదించుకుంటున్నారు. అంచనా ప్రకారం 12.5 శాతం గ్యాస్ సక్రమంగా ప్రజలకు అందడం లేదని ఉంది. 6 లక్షల 25 వేల సిలిండర్లు ఈ రోజు మార్కెట్‌లో అక్రమంగా వెడుతున్నాయి. వాటిని నివారించవలసిన బాధ్యత మన మీద ఉంది. ఈ సంవత్సరం కొత్త కనెక్షన్లు ఎన్ని ఇస్తున్నారు? ఎన్ని కనెక్షన్లు లైవ్‌లో ఉన్నాయి? మార్కెట్‌లో దీపం పథకం కింద ఎన్ని కనెక్షన్లు ఇచ్చారు? కొత్తగా ఎన్ని కనెక్షన్లు ఇవ్వబోతున్నారో తెలియజేయాలి. ఢిల్లీ వంటి మహానగరాలలో మాదిరి సి. అండ్ డి. గ్యాస్ సప్లయి మన రాష్ట్రంలో కూడా తీసుకువచ్చే అవకాశం ఉందా? ఆల్‌రెడీ చాలా వెహికిల్సు ఈ రోజు గ్యాస్ ఆధారితంగా నడుస్తున్నాయి. వీటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా? అదే విధంగా దీపం కనెక్షన్లు కింద ఇచ్చిన వన్నీ ఈ రోజు చాలా వరకు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోతున్నాయి. వాటిని నిరోధించే విధానం ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా? వినియోగదారుల పేర్లను ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఏదైనా ప్రభుత్వం కల్పిస్తున్నదా? రాష్ట్రంలో దాదాపు 25 శాతం డీలర్లు గుర్తింపు కృత్రిమంగా సృష్టిస్తున్నారు. దీపం పథకం కింద ఇచ్చినవన్నీ బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. అందుకు బాధ్యులైన వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటారా?

ఉ.9.50

అక్రమంగా తరలిపోతున్నటువంటి సిలిండెర్సు వాటిని నిలుపదలచేసి దాని కోసం గ్యాస్ డిస్ట్రిబూటరీస్ అడ్వైజరీ కమిటీలను అంటే స్థానిక సంస్థల ప్రతినిధులతో కౌన్సిలర్లతో, కార్పొరేటర్లు, పంచాయితీ సర్పంచులతో కూడా నిఘాసంఘాలను ఏర్పాటు చేసేటటువంటి అవకాశం ఏమైనా వున్నదా?అక్రమ డీలర్లను గుర్తించిన వారిమీద చర్య,ఇంకా ఎక్కువ తనిఖీలు చేసి వాటిని నిలుపదల చేసే అవకాశం ఏదైనా వున్నదా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. కొత్త కనక్షన్సు ఎవరు కావాలని అప్లికేషన్ పెట్టినా వాళ్ల అందరికి కనక్షన్సు ఇవ్వడం జరుగుతుంది. ఇంతవరకు దీపం కనక్షన్సు 32 లక్షలు ఇచ్చాము. ఈ సంవత్సరం దాదాపు 3 ½ లక్షలు కొత్త దీపం కనక్షన్సు ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలో నెలకు 64 వేల మెట్రిక్ టన్నులు గ్యాస్ అవసరం అయితే ఇప్పుడు ప్రతి నెల కూడా 65 నుంచి 70 వేల మెట్రిక్ టన్నులు గ్యాస్ మనకు సప్లయి వున్నది. కొరత లేదు. రాష్ట్రంలో మొత్తం 1,02,83వేల ఎల్పిజి కనక్షన్సు ఉన్నాయి. డొమిస్టిక్ సిలిండర్సు ఒకరి పేరుతో వుండి మరొకరు ఉపయోగించుకుంటే వాళ్లకే రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని మేము కోరినాము. 1986 సంవత్సరంలో వన్‌టైమ్ క్రింద రెగ్యులరైజ్ చేశారు. మరోసారి అటువంటి అవకాశం ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము. ప్రతి జిల్లాలో కూడా టాస్క్ ఫోర్సు కమిటిని ఏర్పాటు చేశాము. చాలా తీవ్రంగా శిక్షించే కార్యక్రమం చేస్తున్నాము. ఇంతవరకు ఈ సంవత్సరం 2470 కేసులు నమోదు చేశాము. దాదాపు 10 వేల సిలిండర్సును సీజ్ చేశాము. 50 లక్షల రూపాయలు విలువగల సిలిండర్సును కూడా మేము సీజ్ చేయడం జరిగింది. చాలా చోట్ల 30 వేల నుంచి 50 వేల గ్యాస్ కనక్షన్సు ఒక్కొక డీలర్ దగ్గర ఉన్నాయి అక్కడ చాలా ఇబ్బంది అవుతుంది ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తున్నారా అని అడిగారు రాష్ట్రంలో అటువంటి కేంద్రాలు 126ను మేము ఐడింటిఫై చేశాము. 20 వేలకు మించి గ్యాస్ కనక్షన్సు ఉన్న చోట అక్కడ కొత్తగా డీలర్‌షిప్ ఇవ్వాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే మొన్ననే అనుమతి మంజూరు చేశారు. ఒక నెల లోపల ఆ 126 చోట్ల నోటిఫికేషన్ వస్తుంది. రాష్ట్రంలో 770 డీలర్సు ఉన్నారు, అందులో 536 మంది డీలర్సు దగ్గర బుక్ చేసిన 4 రోజుల లోపలే వారికి సిలిండర్సు దొరుతున్నాయి. 134 డీలర్ల దగ్గర 5 నుంచి 10 రోజులు టైమ్ తీసుకుంటుంది, ముగ్గురు డీలర్ల దగ్గర మాత్రము 10 రోజులకు మించి ఉన్నది. ఇది ఎందుకు జరుగుతుంది అని మేము వివరాలు తెచ్చుకున్నాము. కొంతమంది డీలర్సు ఇంటెన్షనల్‌గా డైవర్సిఫై చేస్తున్నారని మా నోటీసుకు వచ్చింది. దానికి చాలా తీవ్రమైన చర్యలు తీసుకున్నాము. ఇప్పటికి 3,4 డీలర్లను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. దురదృష్టం వాళ్లు కోర్టులో స్టే తెచ్చుకున్నారు. అవసరమైతే వాళ్ల లైసన్సులు రద్దు చేసే విషయం తీసుకుంటాము. మార్చి నెలాఖరు లోపల కూడా రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో కూడా ఆటో ఎల్పిజి రిటేల్ ఔట్‌లెటను మేము ఏర్పాటు చేయబోతున్నాము. హైద్రాబాదులో ఇప్పటికే 16 కేంద్రాలు ఉన్నాయి. మరో 12 కేంద్రాలు మంజూరు చేశాము. త్వరలో వాటిని ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుంది.

## రైతులకు సహాయం అందించటంలో అవకతవకలు

ప్రశ్న నెం . 46(6500 )

సర్వశ్రీ కళా వెంకట్రావు (ఉణుకూరు), కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) , డి.నరేంద్రకుమార్ (పొన్నూరు), ఎస్.మారుతి (చొప్పదండి), ఇ.దయాకర్‌రావు (వర్థన్నపేట), కె.బలరామకృష్ణమూర్తి (అద్దంకి) - గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో ఈ సంవత్సరం సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రధాన కాలువలు, చెరువులకు గండ్లు పడటం వల్ల ఎంతమేర పంట నష్టం జరిగింది?

ఆ) ఇప్పటి వరకు చెల్లించిన నష్ట పరిహారం వివరాలు ఏమిటి?

ఇ) రైతులకు సహాయాన్ని సమకూర్చడానికి, ప్రత్యామ్నాయ పంటలను వేయడానికి, వరపతి సౌకర్యాన్ని సమకూర్చేందుకు ఏదేని ప్రత్యేక ప్యాకేజీని రూపొందించడ మయిందా? అయినట్లయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఈ ) నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో పలు అవకతవకలు జరిగిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఉ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు)**

అ) రాష్ట్రంలో ఈ సంవత్సరం వర్షాలు, వరదలు కారణంగా కాలువలు, చెరువులకు గండ్లు పడటం వల్ల 8.42 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది.

ఆ) నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిమిత్తం 2006 సంవత్సరంలో ఇప్పటివరకు 179.73 కోట్ల విడుదల చేయడం జరిగింది. ఈ ప్రశ్న సమాధానానికి అప్రూవ్ చేసిన తరువాత ఇంకా 9.65 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. దీనికి ఆన్సర్ 189.38 కోట్ల రూపాయాలని సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఇ) తుపాను/వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పంటలను వేయడానికి, వరితో సహా విత్తనాలపై 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించింది. నష్టపోయిన రైతులందరికి కొత్తగా పంట రుణాలను మంజూరు చేసేందుకు, వినియోగ రుణాలను సమకూర్చేందుకు వీలుగా ఇప్పటివరకు తీసుకొన్న రుణాలను రీషెడ్యూలు చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. కళా వెంకట్రావు:అధ్యక్షా, 189 కోట్ల రూపాయలు ఇంతవరకు ఇచ్చామని చెప్పారు. నష్టపోయిన రైతులకు సంబంధించి 24 లక్షల ఎకరాలు అని చెప్పారు. 24 లక్షల ఎకరాలలో పంట నష్టపోతే దానికి 189 కోట్ల రూపాయలు మాత్రమే ఇంతవరకు చెల్లించామని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని 3 వేల కోట్ల రూపాయలకు పైచిలుకు అడిగారు. నవంబరు నెలలో 3 వేల కోట్ల రూపాయాలు అడిగితే జులై, అగస్టు నెలలు కలుపుకుంటే 6 వేల కోట్ల రూపాయలు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఇచ్చింది 270 కోట్ల రూపాయలు మాత్రమే. ప్రకృతి వైపరీత్యాల క్రింద వచ్చేటటువంటి మన నిధి కేంద్ర ప్రభుత్వంలో వున్నది 270 కోట్ల రూపాయల వరకే ఇచ్చారు తప్పా ఒక్క పైసా కూడా ఇంతవరకు ప్రభుత్వం రాబట్టలేకపోయింది. రైతులకు ఇచ్చె సబ్సిడితో జరుగుతుంది, ఎట్లా జరుగుతుంది, ఇంతవరకు జరిగింది. ఈ 189 కోట్ల రూపాయాల వివరాలు మంత్రిగారు ఏమి చెప్పలేదు.

ఉ.10.00

జులైలో నష్టపోయిన రైతులకు, ఆగస్ట్‌లో నష్టపోయిన రైతులకు, నవంబర్‌లో నష్టపోయిన రైతులకు ఎంత ఇచ్చారు? ఏ కేటగిరీక్రింద ఎంతెంత ఇచ్చారు? కమర్షియల్ పంటలకు ఎంత మొత్తం, సాధారణ పంటలకు ఎంత మొత్తం ఇచ్చారు? అదేవిధంగా సబ్సిడి రేటుపై విత్తనాలు సరఫరా చేస్తామని అన్నారు. ఏయే రకమైన విత్తనాలు ఎన్నెన్ని క్వింటాళ్లు సరఫరా చేశారు? వాటిపైన సబ్సిడి ఏవిధంగా ఇచ్చారు? ఇది ఏవిధంగా రైతులకు ఉపయోగపడింది? నష్టపడిన రైతుల మొహాలు, రంగులు చూసి ఇచ్చే పరిస్థితి అక్కడక్కడా జరిగింది. ఈ మూడు దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు ఏయే రైతులకు ఎంతెంత ఇచ్చారనేది తెలియచేయాలని కోరుతున్నాను. రైతులలో కౌలు రైతులు కూడా ఉన్నారు. కౌలు రైతులకు ఏవిధంగా సహాయం అందించగలుగుతారు? అదేవిధంగా దేవాలయ భూములు ఉన్నాయి. వాటి తాలూకూ కౌలును పూర్తిగా రద్దుచేస్తారా, లేదా? పంట నష్టపోయిన రైతులెవరికీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సెంట్రల్ గవర్నమెంట్‌నుండి ఇన్సూరెన్స్ రాలేదు. దానిపై కమర్షియల్ బ్యాంక్‌లు కొన్ని లోపాలు చెబుతున్నాయి. ఈ వరదలలో నష్టపోయిన రైతులకు ఏవిధంగా, ఎట్లా ఇన్సూరెన్స్ ఇప్పిస్తారు? ఇప్పించటానికి కావలసిన చర్యలు ఏవి తీసుకుంటున్నారో తెలియచేయాలి. ఏ జిల్లాకు ఎంత ఎలొకేట్ చేశారు? ఏ పంటకు ఎంత ఎలొకేట్ చేశారు? విత్తనాలమీద సబ్సిడి ఎంత ఇచ్చారు? ఇప్పటివరకు అందుకొరకు వినియోగించిన మొత్తం ఎంత? రూ.6,000 కోట్లలో సెంట్రల్ గవర్నమెంట్ రూ.270 కోట్లు మాత్రమే ఇచ్చింది కాబట్టి మిగిలిన మొత్తాన్ని ఏవిధంగా రైతుకు రాష్ట్రప్రభుత్వం సమకూర్చగలదో తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ సంవత్సరం విచిత్రంగా నాలుగు సందర్భాలలో భారీవర్షాలు, వరదలు, తుఫాన్లు రావటం జరిగింది. ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఈ వరదలు రావటం జరిగింది. ఒకే సంవత్సరం నాలుగుసార్లు ఇంత పెద్దయెత్తున వరదలు వచ్చి నష్టపోయిన సంవత్సరం బహు అరుదు. రైతాంగానికి ప్రభుత్వ సహాయం అందుతున్నా వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చే సి.ఆర్.ఎఫ్. నుండి మాత్రమే నిధులు రావటం జరిగింది, అదనంగా ఏమీ రాలేదనేది వాస్తవం కాదు. కెలామిటి కంటింజెన్సీ ఫండ్ నుండి రూ.200 కోట్లు రాష్ట్రానికి అందిన మాట మనవిచేస్తున్నాను. కేంద్రంలో ఇటువంటి సందర్భాలలో రాష్ట్రప్రభుత్వాలకు కేటాయించే కెలామిటి రిలీఫ్ ఫండ్ రిలీజ్‌కాక ఇదే సందర్భంలో రాష్ట్రప్రభుత్వంనుండి విజ్ఞప్తులు వచ్చినప్పుడు యూనియన్ గవర్నమెంట్ తరపున వాటిని పరిశీలించటానికి ఒక క్యాబినెట్ సబ్‌కమిటి ఉంటుంది. ఆ సబ్‌కమిటి సమావేశమై మనం పంపించిన విజ్ఞప్తులు తగువిధంగా పరిశీలించే సాంప్రదాయం అక్కడ ఉన్నది. మనం పంపించిన

విజ్ఞప్తులు ఇంకా క్యాబినెట్ సబ్‌కమిటి పరిశీలించలేదు. వారింకా ఫైనల్ డెసిషన్ తీసుకోలేదు. రాష్ట్రప్రభుత్వం కూడా అందుకోసం ఎదురుచూస్తోంది. వారినుండి ఏమేరకు విడుదల వస్తుందో తెలిసిన తరువాత మిగిలిన మొత్తాన్ని మనం రాష్ట్రప్రభుత్వ నిధులనుండి విడుదలచేసి ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇప్పటివరకు ఇన్‌పుట్ సబ్సిడి క్రింద రూ.189 కోట్లు జిల్లాలకు విడుదలచేయటం జరిగింది. ప్రతి పంటకు మనం ఎస్టాబ్లిష్ చేసుకున్న స్కేల్ ఆఫ్ రిలీఫ్ అనేది ఉన్నది. ఏ ప్రాంతంలో ఏ మేరకు ఏ పంట ఎంత విస్తీర్ణంలో వస్తే ఆ మేరకే ఇస్తాము. ఇంకొక రూ.200 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడి క్రింద ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అది కూడా రిలీజ్ చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటాము.

జిల్లాలవారీగా వివరాలు అడిగారు. ఆ వివరాలను వారికి పంపిస్తాము. ఏ క్రాప్‌కు ఎంత అనే దాని విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన రిపోర్ట్‌ను సభ్యులకు పంపిస్తాము. ఇంత పెద్దయెత్తున ఆదుకోవటానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎప్పుడూ లేనంతగా పెద్దయెత్తున ఇన్‌పుట్ సబ్సిడీని గతంలో ఉన్నదానికంటే 25% ఎక్కువగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే నిర్ణయించటం జరిగింది. ఇన్సూరెన్స్ కోసం ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇన్సూరెన్స్ రావటానికి రాష్ట్రప్రభుత్వంనుండి చేయవలసిన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ఇన్సూర్ చేసుకున్న మొత్తం వస్తుందన్న పూర్తి నమ్మకం రాష్ట్రప్రభుత్వానికి ఉన్నది. ఆ ప్రయత్నాలను రాష్ట్రప్రభుత్వం సమర్ధవంతంగా చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకట్రావు: అధ్యక్షా, కేంద్రప్రభుత్వంలో సబ్‌కమిటి కూర్చుంటుందని చెప్పారు. ఈ మధ్య కాలంలో పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెబుతూ చెరువులు, కాలువలు, నదులు మొదలగు వాటికి పడిన గండ్లు పూడ్చటం కోసం రాష్ట్రప్రభుత్వం ఊహించిన దానికంటే ఎక్కువ ఇచ్చామని చెప్పారు. ఊహకు అందనంతగా ఇచ్చారు కాబట్టే ఇందులో సరైన ఋజువులు పెట్టలేకపోయారు. పెద్ద ఎమౌంట్ వేసి పంపించారు, డీటెయిల్డ్‌గా వివరాలన్నీ వస్తే ఆలోచిస్తామని వారు ప్రస్తావించిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, లేదా? డీటెయిల్స్ పంపించలేని పరిస్థితిలో యంత్రాంగం ఎందుకు ఉన్నది? రెవెన్యూ, అగ్రికల్చర్ ఆఫీసర్స్ సమన్వయ లోపంవలన ఫిగర్స్ రెండు, మూడుసార్లు సవరించి పంపించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఇందులో సరైన ఫిగర్స్ ఎందుకు ఇవ్వలేకపోయారు? నష్టం పూడ్చటానికి కేంద్రప్రభుత్వంనుండి రాయితీలు తెచ్చుకునే పరిస్థితిలో పార్లమెంట్‌లో చర్చ రూపంలో మన ముందుకు వచ్చినప్పటికీ ఎందుకు చేయలేకపోయారు? ఈ రూ.189 కోట్లలో మొత్తం అవకతవకలే. పూర్తిగా నష్టపోయినవారికి బదులుగా బయటివారికి నిధులు అందుతున్నాయి. ఉదాహరణకు మా జిల్లాలో ఏమి జరిగిందో రెవెన్యూ మంత్రిగారికి తెలుసు. మా జిల్లాలో ఇద్దరు, ముగ్గురు ఎమ్.ఆర్.ఓ.లు సస్పెండ్ అయ్యే పరిస్థితి వచ్చిందంటే ఏవిధంగా దుర్వినియోగం జరిగిందో, ఎంతవరకు వెళ్లిందో తెలుస్తోంది. దుర్వినియోగం అయిన ఎమౌంట్‌తోనే సరిపుచ్చకుండా నిజంగా నష్టపోయిన రైతులకు ఇవ్వవలసినది కరెక్ట్‌గా ఇవ్వాలి. సరైన ఫిగర్స్‌ను కేంద్రప్రభుత్వానికి ఎందుకు సమర్పించలేకపోయారు? ఆ విషయం కేంద్ర హోంమంత్రిగారే చెప్పారు. కాబట్టి దానిని పూర్తిగా వివరించాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ సంవత్సరం వరదలు వచ్చిన సందర్భంగా రెండు ప్రధానమైన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించినది. 1) నాగావళి, వంశధార, గోదావరి కరకట్టలను నిర్మించి మరలా ఇటువంటి వరదలు వచ్చినప్పుడు భారీ నష్టాన్ని నివారించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని కేంద్రప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించటం జరిగింది. అది పరిశీలనలో ఉన్నది. వారు

అడుగుతున్న వివరాలన్నీ టైమ్ టు టైమ్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారికి అందచేస్తుంది. మొదటి ఫేజ్‌లో కొన్ని వర్క్స్ టేకప్ చేయటానికి ఇప్పటికే కొన్ని ఎస్టిమేట్‌లు ప్రిపేర్ చేసుకున్నారు. ఆ పని త్వరితగతిన సాగుతోంది. అతి త్వరలోనే అవి ఒక కొలిక్కి వస్తాయనే నమ్మకం ఉన్నది. ఫైనాన్సెస్‌ను ఎలా మొబిలైజ్ చేయాలనే దాంట్లో రకరకాల యాంగిల్స్‌ను ప్రభుత్వం స్టడీ చేస్తోంది. సందర్భం వచ్చినప్పుడు అన్ని వివరాలను అడిగిన సభ్యులకు తెలియచేయటం జరుగుతుంది.

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఒక ఇర్రెగ్యులారిటీ జరిగిందని వారు మనవిచేశారు. వంగర మండలంలో జరిగిన దానిగురించి వారు ప్రస్తావించారు. రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడి పంపిణీలో అవకతవకల జరగలేదని వారికి నేను మనవిచేస్తున్నాను. లబ్దిదారులను ఎంపిక చేసేప్పుడే కొన్ని అవకతవకలు జరిగాయనేది వార్తా పత్రికల్లో వచ్చినప్పుడు వెంటనే కలెక్టర్ సంబంధిత డెప్యూటి ఎమ్.ఆర్.ఓ.ను సస్పెండ్ చేయటం జరిగింది. నిజమైన లబ్దిదారులను గుర్తించే కార్యక్రమం సరిచేయటం జరిగింది. రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడి దుర్వినియోగం జరుగుతుందనే ఆరోపణకు ఇందులో ఆస్కారమే లేదు. పత్రికల్లో వచ్చిన వార్తతో ప్రభుత్వం వెంటనే వారిని సస్పెండ్ చేయటం, సరిదిద్దటం, సంబంధిత లబ్దిదారులకు సజావుగా అందించే కార్యక్రమం జరిగింది.

శ్రీ కె. కళా వెంకట్రావు: కౌలుదారులకు సబ్సిడి ఎట్లా ఇస్తారని అడిగాను. అది ఒకటి క్లారిఫై చేయాలి. దేవాదాయశాఖ భూములు సాగుచేసుకుంటున్న కౌలుదారులకు పూర్తిగా నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. రంగుమారిన ధాన్యం కొంటామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇంతవరకు కొనలేదు. ఆ సిస్టమ్ ఇంతవరకు రంగంలోకి దిగలేదు. ఈ మూడు విషయాలను క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, కౌలుదారుల విషయంలో ఈ రాష్ట్రంలో చాలా కాలంగా ఒక వివాదం నడుస్తోంది. రెవెన్యూ రికార్డులలో కౌలుదారులు ఒక రకం, రెవెన్యూ రికార్డ్స్‌లో లేకుండా అనఫిషియల్‌గా కౌలుచేసుకుంటున్న కౌలుదారులు మరొక రకం.
ఉ.10.10

ఇందులో మొదటిరకం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందే అవకాశముంది. రెండోరకం రైతులకు అందలేని పరిస్థితి ఉంది. ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ప్రభుత్వం చట్ట పరిధిలో దానిని అందించటానికి ఎలాంటి అవకాశాలు లేవు. అలాగే దేవాలయ భూముల విషయంలో కూడా చట్టపరమైన హక్కులున్న వారికి అందచేసే అవకాశముంటుంది తప్ప లేని వారికి అందచేసే అవకాశం లేదని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## వోల్వో వారిచే ఆఫ్ షోర్ బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు

ప్రశ్న నెం.**47(6314)**

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), శ్రీమతి జి.కుతూహలమ్మ (వేపంజరి)– గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. స్వీడన్ స్థావరంగా గల బస్సు తయారీదారు వోల్వో చిత్తూరు సమీపంలో ఆఫ్‌షోర్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు ఆసక్తిని ప్రదర్శించిన విషయం వాస్తవమేనా?

ఆ.	అయితే విధి విధానాలేమిటి?

**సహకార, రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ.	లేదండీ.

ఆ.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.(శ్రీమతి) జి.కుతూహలమ్మ: అధ్యక్షా, ఆఫ్‌షోర్ బాడీ బిల్డింగ్ వోల్వో బస్సుకు సంబంధించి మొదటి ప్రశ్నకు మంత్రి గారు లేదండీ అన్నారు. రెండో పశ్నకు ఉత్పన్నం కాదన్నారు. ఈ ఆఫ్‌షోర్ బాడీ బిల్డింగ్ యూనిట్‌కు సంబంధించిన అంశం మీద ఇటీవల స్వీడన్‌లో జరిగిన వర్క్‌షాప్‌లో మన రాష్ట్ర రవాణా మంత్రివర్యులు, ఆర్‌టీసీ ఛైర్మన్ గారు పాల్గొన్న విషయం వాస్తవమేనా? ఆ వర్క్‌షాప్‌లో ఈ ప్రతిపాదన వచ్చిన విషయం కూడా వాస్తవమేనా? అలా వచ్చినప్పుడు చిత్తూరు ఔట్‌స్కర్ట్స్‌లో బెంగుళూరుకు పోయే దారిలో కాని లేదా బెంగుళూరు నుండి వచ్చే ఔట్‌స్కర్ట్స్ దారిలో కాని దీనిని నెలకొల్పాలన్న ప్రతిపాదన ఆ వర్క్‌షాప్‌లో చర్చకు వచ్చిందా? వచ్చి వుంటే ఎప్పటి లోపల దీనిని కార్యరూపం దాల్చేవిధంగా చర్యలు చేకొంటారు? చర్యలు చేకొని ఇది కార్యరూపంలో వచ్చినప్పుడు స్థానికులకు ఎంప్లాయ్‌మెంట్ ప్రొవిజన్ ఏమైనా చేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సార్, వోల్వో ఇన్విటేషన్ మీద 28.9.2006న స్వీడన్‌లోని గౌటెంబర్గ్‌లో వోల్వో ఫ్యాక్టరీని నేను, ఆర్‌టీసీ ఎమ్‌డి మరియు ఇడి (ఆపరేషన్స్) ముగ్గురం సందర్శించటం జరిగింది. ఇందులో ఛైర్మన్‌కు పార్ట్ లేదు. ఈ వోల్వో బస్సు లక్జరీ బస్సు. వోల్వోబస్సు స్వీడన్‌లో ఉండే వారి యొక్క ఒరిజనల్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ మాన్యుఫ్యాక్చర్ చేసిన చోట చాలా క్వాలిటీగా ఉంటుంది. వాళ్లు ఏమి చేశారంటే బెంగుళూరులో వున్న జేకో వారితో ఒక ఎమ్ఓ యు సైన్ చేసి వారు అక్కడి నుండి బస్సు యొక్క ఛాసిస్, ఇంజిన్ పంపించేటట్లు, బెంగుళూరులో వున్న జేకో వారు బాడీ బిల్డింగ్ చేసే చర్య ఇప్పటిదాకా జరుగుతోంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఆ బస్సు మూలంగా మనం రెగ్యులర్‌గా ఆపరేషన్స్ సైడ్ చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నాం. రూఫ్ లీకేజ్‌కాని, బాడీ రాట్లింగ్‌సౌండ్ కాని, ఏసీ ఫెయిల్యూర్ కాని, గ్లాస్ బ్రేకేజెస్ కాని ఇవన్నీ వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సిన్స్ ఉయ్ ఆర్ ది లార్జెస్ట్ ఫ్లీట్ ఇన్ ది వరల్డ్, మన ఆర్ టిసి దగ్గర దగ్గర కోటి 20 లక్షల మంది ప్యాసెంజర్స్‌ని క్యారీ చేస్తున్నది కాబట్టి, స్వీడన్ జనాభా దగ్గర దగ్గర 90 లక్షలు మాత్రమే ఉన్నది కాబట్టి, ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారి బస్సు బాడీ బిల్డింగ్‌లో క్వాలిటీ లేదు కాబట్టి వోల్వో బస్సులను ఈ ప్రాబ్లమ్స్‌తో మేం తిప్పలేమని, మేం వారి బస్సును ఫర్దర్‌గా వాడాలంటే వారు మెయింటెయిన్ చేస్తున్న క్వాలిటీ మరింతగా పెంచితేతప్ప వీలు కాదని వారి మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకొచ్చాం. అందువల్ల వారు వెంటనే స్పందించి ఇండియాలో బాడీ బిల్డింగ్ యూనిట్‌ను పెట్టటానికి ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. ఇన్ ప్రిన్సిపుల్‌గా వారు ఒప్పుకున్నప్పుడు మేం ఒక ఆఫర్ చేశాం. మీరు బెంగుళూరులోని జేకోతో కలిసి చేస్తున్నారు. ఇప్పటికే కంప్లెయింట్స్ ఉన్నాయి కాబట్టి మీరే డైరెక్ట్‌గా చేస్తామంటే మీకు బెంగుళూరుకు దగ్గరలోనున్న ప్రాంతాలలో అంటే చిత్తూరు జిల్లాలో కాని, అనంతపురం జిల్లాలో కాని మీరు ఎక్కడ కోరితే అక్కడ ప్రభుత్వ పరంగా మీకు కావలసిన సపోర్ట్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఆఫర్ చేశాం. దానికి వారిచ్చిన రిప్లయ్ ఏమిటంటే మా ఆఫిషియల్స్‌ని పంపుతాం, వారు మిమ్మల్ని కలుస్తారు, మేం ఆలోచించుకొని చెబుతాం అన్నారు.

ఇన్ ప్రిన్సిపుల్‌గా వాళ్లు ఇండియాలో బాడీ బిల్డింగ్ యూనిట్ పెట్టటానికి అంగీకరించారు. అక్కడి నుంచే వారు పాలసీ మ్యాటర్ కూడా సేమ్ డేసే అనౌన్స్ చేయటం జరిగింది. తరువాత మాకు వచ్చిన సమాచారం ఏమిటంటే వారు కొత్త ప్లాంట్ ఏర్పాటు చేసుకునేదానికన్నా జేకోతోనే వారు పార్ట్నర్‌షిప్‌చేసి వోల్వో సూపర్విజన్‌తో ఎలాంటి కంప్లెయింట్స్ లేకుండా క్వాలిటీతో మెయింటెయిన్ చేసే విధంగా బాడీ బిల్డింగ్ యూనిట్‌ను పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారని మాకు వచ్చిన సమాచారం. ఇది అన్ అఫీషియల్‌గా మాకు అందిన సమాచారం. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పటం జరిగింది. దిసీజ్‌ది బ్యాక్‌గ్రౌండ్ ఆఫ్‌ది క్వశ్చన్.

## పోలవరం కుడి కాలువ నిర్మాణం వల్ల గ్రామాల ముంపు

ప్రశ్న నెం.**48 (6709 )**

సర్వశ్రీ/ శ్రీమతి కె.సుబ్బారాయుడు (నర్సాపురం), నాగం జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు), ఎస్.మారుతి, దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ), పి.సుజాత (ఆచంట), పి.వెంకట కృష్ణారావు (కొవ్వూరు), సిహెచ్.సత్యనారాయణమూర్తి (పాలకొల్లు)–గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పోలవరం కుడి కాలువ నిర్మాణంలో అవినీతి, అవకతవకలు చోటుచేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) పశ్చిమ గోదావరి జిల్లా, పెదవేగి మండలం, అంకన్నగూడెం గ్రామంనుండి కుడి కాలువను త్రవ్వడానికి ప్రణాళికను రూపొందించిన విషయం వాస్తవమేనా?

ఇ) ఈ ప్రణాళిక వల్ల అంకన్నగూడెం నుంచి ఏలూరు పట్టణంవరకు 20 గ్రామాలు ముంపుకు గురికాగలవని అనుభవజ్ఞులైన ఇంజనీర్లు సూచించిన విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ప్రజా ప్రయోజనం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) లేదండీ.

ఆ) లేదండీ, ఇందిరా సాగర్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ అలైన్‌మెంట్ పెదవేగి మండలంలోని అంకన్నగూడెం గ్రా మ సరిహద్దుల గుండా వెళుతున్నది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.సుబ్బారాయుడుః అధ్యక్షా, క్వశ్చన్ చాలా స్పెసిఫిక్‌గా వేశాం. పోలవరం కుడి కాలువ నిర్మాణం విషయంలో అవకతవకలు, అవినీతి జరిగిన విషయం వాస్తవమేనా, అది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే దానికి గౌరవ మంత్రి గారు లేదండీ అని సమాధానం ఇచ్చారు. మేం అనేక సందర్భాలలో, అనేక ఫోరంలలో అక్కడ జరిగిన అవకతవకల గురించి, అవినీతి గురించి ప్రభుత్వం దృష్టికి మేం చాలా క్లియర్‌గా తీసుకురావటం జరిగింది. అన్ని రకాల మీటింగుల్లో కానీ, శాసన సభలో కానీ పబ్లిక్ ప్రకటనల ద్వారా కాని తెలియజేయటం జరిగింది. సార్, మా ఏరియాలో పానకాల స్వామి దేవాలయం ఉంది. ఆ స్వామికి పానకం పట్టుకెళ్లి పోస్తారు. ఎన్ని బిందెల, వేల లీటర్ల పానకం పోసినా ఏమవుతుందో తెలియదు. అవినీతి అంటే అసలు నిర్వచనం ఏమిటని

మంత్రి గారిని నేను అడుగుతున్నాను. అంకన్నగూడెంలో ఈ కాలువ105వ కిలో మీటర్ నుండి 108వ కిలో మీటర్ వరకు రమారమి మూడు కిలోమీటర్ల దూరం వెళుతుంది ఈ పోలవరం రైట్ కెనాల్. అయితే నేను స్పెసిఫిక్‌గా మంత్రి గారిని అడిగేదేమంటే ఒరిజినల్ అలైన్‌మెంట్ ప్రకారం కాంటూర్ లెవెల్స్‌ని 32.5 మీటర్లుగా ఉండే విధంగా ఆనాడు కాంట్రాక్ట్‌కి ఇవ్వటం జరిగింది. ఆ విధంగానే అక్కడ సర్వే కూడా జరిగి ఆ ప్రాంత ప్రజానీకానికి నిర్మాణం జరుగుతుందని చెప్పటం జరిగింది. తరువాత కొంత కాలానికి దానిని 32.5 మీటర్ల లెవెల్ కాకుండా 27.5 మీటర్ల కాంటూర్ లెవెల్ వచ్చే విధంగా కాలువ నిర్మాణం చేస్తామని అక్కడ మార్కింగ్ చేయటం మొదలుపెట్టారు. దానితో అక్కడి రైతాంగం, గ్రామస్తులు తిరగబడటం జరిగింది. ఈనాడు ప్రభుత్వం దానిని ఇ పి సి క్రింద కాంట్రాక్ట్‌కివ్వటం జరిగింది. ఆ పద్ధతిలో తనకిష్టమైన విధంగా డిజైన్ చేసుకునే రైట్ కాంట్రాక్టర్‌కు వుంటుంది. కాంట్రాక్టర్ యొక్క లాభం కాకుండా రైతాంగం గురించి, ప్రజల గురించి పట్టించుకోమని నేను గౌరవ మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

32.5 మీటర్లు కాంటూర్ లెవెల్స్ వర్క్ చేసినట్లయితే అక్కడ కాలువ త్రవ్వకం జరగాలి. అలా త్రవ్వటం మూలాన క్రింద నుండి కాలువ వెళుతుంది. అప్పుడు ఎవరికీ ఎటువంటి ప్రమాదం ఉండదు. కాని దీని వల్ల కాంట్రాక్టర్‌కు తక్కువ డబ్బులు మిగులుతాయి. అట్లా కాకుండా 27.5 మీటర్లు కాంటూర్ లెవెల్స్ ఉండేటట్లు వర్క్ చేసినట్లయితే బండ్స్ వేయాలి. ఆ విధంగా బండ్స్ నిర్మాణం చేయటం వలన కాంట్రాక్టర్‌కి ఎక్కువ డబ్బులు మిగులుతాయి. తద్వారా ఎక్కువ లబ్ది మీకు చేకూరుతుందేమో నాకు తెలియదు.
ఉ.10.20

లో లెవెల్‌లో వెళ్లడం వల్ల అక్కడి వారికి ప్రమాదం వుంది. ఐదు మీటర్ల బండ్స్ వేసి కాలువ పదహారు అడుగుల ఎత్తులో కాలువ వెళ్లడం వల్ల నిత్యమూ ప్రమాదం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గమనించిందా లేదా? అని అడుగుతున్నాను. భారీ వర్షాలు కురిసి వరదలు వచ్చినపుడు ఆ బండ్స్ బ్రేక్ అయ్యే అవకాశాలు న్నాయి. గత సంవత్సరం గాని, ఈ సంవత్సరం గాని వచ్చిన వరదలకు సంబంధించి మీరు ఒక్క పైసా కూడా మంజూరు చేయకపోవడం మూలంగా కాలువల బండ్స్‌గాని, గోదావరి బండ్స్‌గాని మొదటినుంచీ ఏవిధంగా నైతే వీక్‌గా వున్నాయో అదే విధంగా ఉండిపోయాయి. ఆ బండ్స్‌ను బలోపేతం చేయడానికి మీరు ప్రభుత్వ పరంగా మా జిల్లాకు ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదు కాబట్టి కనీసం కొత్తగా నిర్మాణం చేసే కాలువలను ప్రతి సంవత్సరమూ రిపేర్ చేయడానికి .............

మిస్టర్ స్పీకర్ : సుబ్బారాయుడుగారూ, డబ్బులు రిలీజ్ చేయలేదని అంటున్నారా?

శ్రీ కె. సుబ్బారాయుడు : గత సంవత్సరము వచ్చిన వరదలకు గానీ, ఈ సంవత్సరం వచ్చిన వరద లకు గానీ మా జిల్లాలో ప్రభుత్వపరంగా ఒక్క పైసా కూడా రిలీజ్ చేయకపోవడం మూలంగా ఎప్పుడు వరద వచ్చినా, భారీ వర్షాలు కురిసినా అక్కడి రైతులు నష్టపోతున్నారు. కొత్తగా వస్తున్న కుడికాలువకైనా బండ్స్ లేకుండా కాలువ డీపెనింగ్ చేసి తీసుకెళితే బాగుంటుంది. మన మొదటి అలైన్‌మెంటు ఆవిధంగానే వుంది. కాంటూరు లెవెల్ 32.5 మీటర్లు ఉన్న చోట్ల ఇటువంటి బండ్స్ లేకుండా కాలువలను డీపెనింగ్ చేస్తే బాగుంటుంది. అప్పుడు ఎవ్వరికీ ప్రమాదం ఉండదు. 21.5 మీటర్లలో ఈ బండ్స్ ఏర్పాటు చేయడం మూలంగా ప్రమాదం ఏర్పడుతుంది. ఏలూరు పట్టణానికి కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం వుంది గనుకు మంత్రిగారు క్లియర్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ప్రశ్నతోబాటు అవినీతికి అర్థం చెప్పాలని గౌరవసభ్యులు అడిగారు. దీనికి సమాధానం చెప్పేముందు మీరు నాకు ఎంత సమయం ఇస్తారో చెబితే దాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతాను. నేను సమాధానం చెబితే రాజకీయాలంటారు. ప్రశ్నకు దీనికి సంబంధం లేకుండా ఏదో బట్ట కాల్చి ముఖం మీద వేసినట్లు, మొదటి ప్రశ్నలోనే అవినీతి జరిగిందాఅని అడిగారు. తెలుగుదేశం వాళ్ల ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఈ శాసనసభ వ్యవహారాలను చూస్తున్న రాష్ట్ర ప్రజానీకం చేత గుర్తింపు పొందడానికి మాత్రమే వాళ్లు ఆవిధంగా ప్రశ్న అడిగారు తప్ప మరొకటి కాదు . ఇంకా వివరాలు చెప్పాలంటే చాలా చెబుతాను. ప్రస్తుతం దాని జోలికి పోవడం లేదు. కాంట్రాక్టర్లకు లాభం చేసే విధంగా అలైన్‌మెంట్లు చేశారనే వాదన శుద్ధ తప్పు . చిత్తు కాగితాలు, మధ్య కాగితాలు, పూర్తిగా అర్థం చేసుకోలేని కాగితాలు, తుది నిర్ణయాలు జరగకముందే ఇచ్చిన కాగితాలను ఆధారంగా చేసుకుని ఆరోపణలు చేసే సంస్కృతికి ఫుల్‌స్టాప్ పెట్టమని కోరుతున్నాను. మొట్టమొదట 22. 6. 05 న ఒర్జినల్ అలైన్‌మెంటు ఇచ్చారు. ఇది ఆ గ్రామ మధ్య నుంచి పోయే విషయాన్ని మళ్లీ అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పుడు దీన్ని మార్చడానికి ప్రయత్నం జరిగింది. ఆ మార్పే ప్రయత్నంలో రెండు ప్రపోజల్స్ గుర్తించారు. అవి ఒకటి – ఆల్టర్‌నేట్–1 మరియు ఆల్టర్‌నేట్–2 . ఆల్టర్‌నేట్ –1 అన్నది ఊరికి పైభాగాన, ఆల్టర్‌నేట్ – 2 ఊరికి క్రింది భాగాన ఉంటుంది. ఆల్టర్‌నేట్–2 లో ఒక కిలోమీటరున్నర కాలువ దూరం పెరగడమేగాకుండా 110 ఎకరాల భూమి అదనంగా సేకరించే పరిస్థితులున్నప్పటికీ కూడా, దీని ధర ఎక్కువ ఉన్నప్పటికీ కూడా, ఎంబ్యాంక్‌మెంటు మరియు బెడ్ ఫిల్లింగ్ లు ఉన్నా రెండో ఆల్టర్‌నేటును చీఫ్ ఇంజినీర్ రికమెండ్ చేశారు. దీని మీద సుదీర్ఘంగా చర్చ జరిగిన తర్వాత 9.3.06 నాడు సిఇసిడిఓ దగ్గర సమావేశమైన తర్వాత ఈ రెండు ప్రతిపాదనలకు సంబంధించి కాస్ట్ కంపేరిజన్ చేయమని ఇచ్చారు. దానికి సమాధానంగా ఈ బెడ్ ఫిల్లింగ్, ఎంబ్యాంక్‌మెంటు లతో రెండో ఆల్టర్‌నేట్‌కు ఎక్కువ ఖర్చయినా బాగుంటుందని వారు పంపారు. అయితే సిఇసిడిఓలో ఒక ప్రత్యేక విభాగం వుంది, ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. దాని మీద 7.6.06 న టెక్నికల్ కమిటీ కూర్చుని, వారు ప్రతిపాదించిన వాటికంటె మెరుగైన ప్రతిపాదనలతో వయా డక్ట్స్‌తో, ఎంబ్యాంకుమెంటుతో, సైడ్ వాల్స్‌తో, ఈ రెండు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మొదటి ప్రతిపాదనే ఈ కొత్త కండీషన్స్‌తో దాదాపు రూ. 3.83 కోట్లు ఈ వర్క్స్ మీద అధికంగా ఉన్నప్పటికీ కూడా ఆ ప్రతిపాదనకే అంగీకారం తెలపడం జరిగింది. దీంతో ప్రభుత్వానికి మరో రూ. 3.3కోట్ల విలువైన అదనపు భూమి సేకరించవలసిన అవసరం లేకుండా 110 ఎకరాల భూమిని మిగిల్చే విధంగా దానికి అనుగుణంగా 110 ఎకరాల రైతులు నష్టపోకుండా తీసుకున్న చర్యలు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. ఏదేమైనా సాంకేతికపరమైన విషయాలను అవినీతితో కలిపి మాట్లాడి ఎవరి ప్రయోజనాలనో కాపాడుతున్నట్లుగా ఆపాదించడం మంచిది కాదు. ఈ ప్రభుత్వం ఏ ఒక్కరి కోసమో లేకపోతే , అదనంగా ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేసే ప్రతిపాదనలు గాని, కార్యక్రమాలు గాని ఈ ప్రభుత్వంలో లేవని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు : మరొకసారి మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, బండ్స్‌కన్నా డీపెనింగ్ ద్వారా వెళితే భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం లేకుండా వుంటుందనే విషయాన్ని ఒకసారి పునరాలోచన చేయాలి. అలైన్‌మెంటు క్రింద పోయిన భూములకు అక్కడ ఇంతవరకు డబ్బులు పూర్తి స్థాయిలో పే చేయ లేదు. ఆ డబ్బులు కూడా ఎకరాకు రూ. 2.50 లక్షల లోపు మాత్రమే పే చేస్తున్నారు. ఈ ప్రాంతంలో అదే భూములకు రిలయన్స్ గ్యాస్ వారు ఎకరానికి రూ. 7.50 లక్షలు పే చేయడం జరిగింది. ఈ భూములు బీడు భూములు కావు, ఆల్‌రెడీ మంచి ఫలసాయాన్ని అందిస్తున్న భూములు ఇవి. మామిడి తోటలు, కమర్షి

యల్ పంటలు ఈ భూముల్లో వున్నాయి. ఆ ప్రాంతంలో ఈనాడు ఎకరం రూ. 10 లక్షల విలువ చేస్తుంది. కాని కేవలం ప్రభుత్వం ఎకరానికి రూ. 2 లేదా 2.50 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోకుండా రిల యన్స్ వాళ్లు ఇచ్చిన పద్ధతిలో ఇవ్వాలని కోరుతున్నాను. ఒర్జినల్‌గా అక్కడ ఎకరం భూమి ఖరీదు రూ. 10 లక్ష లుంది. భూమి ధర చెల్లించే విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తగిన నష్టపరిహారం పే చేయాలని కోరుతున్నాను. బండ్స్ ఏర్పాటు చేయడం వల్ల వరదలు వచ్చినపుడు ఆ ప్రాంత ప్రజలకు ప్రమాదం వాటిల్లుతుంది కాబట్టి కాలువ డీపెనింగ్ చేసే ఆలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు బండ్స్‌తో గాకుండా అనే పదం వాడి అవకాశం వుంటే మొదటి ప్రతిపాదన గాకుండా రెండో ప్రతిపాదనే అమలు చేయమని కోరినట్లు నాకు అనిపిస్తోంది . సాంకేతికంగా చూస్తే రెండు ప్రతిపాదనల్లో కూడా బండ్స్ ఇమిడి ఉన్నాయి. కాకపోతే డిస్టెన్స్ తేడా వుంది. మొదటి దాంట్లో length of bed filling is 2.1 kilo metres. Alternate - 2 లో అది 1.4 కిలోమీట ర్లుంది. ఈవిధమైన సాంకేతిక విషయాలు చాలా వున్నాయి. వారికి ఇంకా ఏమైనా సంశయాలుంటే మా సాంకేతిక నిపుణులతో తీర్చుకోవడానికి తప్పకుండా మా కార్యాలయానికి రావలసిందిగా ఆయనను ఆహ్వాని స్తున్నాం . వారికున్న అనుమానాలన్నీ నివృత్తి చేసుకోవచ్చు .

ఇక పేమెంటు విషయానికి వస్తే – జలయజ్ఞంలో భాగంగా ఈ రాష్ట్రంలో చేపట్టిన భూసేకరణకు సంబంధించి కాన్‌సెంట్ అవార్డుతో చేస్తున్న విషయాన్ని , న్యాయస్థానాలకు పోకుండా మూడంచెల ద్వారా తీసు కున్న చర్యలను గమనించవలసిందిగా కోరుతున్నాను. నిర్బంధ భూసేకరణ చట్టం ఉండీ కూడా అది అమలుప రచకుండా ప్రజల ఒప్పందం మేరకే సేకరించే కార్యక్రమాలు చేస్తున్నాం . ఎక్కడైనా, ఎప్పుడైనా పొరపాట్లుంటే తప్పకుండా వాటిని సరిజేసుకుంటాం , మిగతా వివరాలేమైనా కావాలంటే గౌరవ సభ్యులకు తప్పకుండా ఇస్తా మని తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

MR. SPEAKER : There are other two Questions which have been postponed. Now, tea break for ten minutes.

**(The House then adjourned at 10.29 A.M. for Tea Break for ten minutes .)**

(The House reassembled at 10.45 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

Annual Statement of Accounts of the Transmission Corporation of A.P Ltd., for 2005-06:

> "A copy of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2005-06, in compliance with Section 619-A (3) (b) of the
> Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

> "That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2006."

MR..SPEAKER: Motion moved. The question is:

> "That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

> "That leave be granted to introduce the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## ప్రకటనలు

1. Re: Taking up of Government Bills.

MR. SPEAKE: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Monday, the 18th December, 2006 and the amendments to the Bills will be received upto 5.00 P.M today.

1. The Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2006. (L.A. Bill No. 28 of 2006.)

2. The Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Amendment) Bill, 2006. (L.A. Bill No. 29 of 2006)

3. The Andhra Pradesh School Education (Community Participaltion) (Amendment) Bill, 2006. (L.A. Bill No. 30 of 2006.)

4. The Andhra Pradesh Government Property (Preservation, Protection and Resumption) Bill, 2006. (L.A. Bill No. 31 of 2006.)

5. The Registration (Andhra Pradesh Amendment) Bill, 2006 (L.A. Bill No. 32 of 2006.)

6. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2006. (L.A. Bill No. 33 of 2006.)

7. The Andhra Pradesh Survey and Boundaries (Amendment) Bill, 2006. (L.A. Bill No. 34 of 2006.)

2. Re: Workshop on 'Water for Life and Livelihood.

MR. SPEAKER: I am to announce to the House that as a part of the Knowledge Partnership with the United Nations a Workshop on 'Water for Life and Livelihood' will be held at 2.30 P.M today, the 15th December, 2006 in the Central Hall, Old Assembly Buildings. All the Members are requested to participate in the Workshop.

The Workshop is preceded by Lunch arranged for the Members in the Inner Lobby and for the Press behind Committee Hall No. (1).

MR. SPEAKER: Now, the short discussion will continue. Jeevan Reddy garu will continue. Yesterday the debate was for about one hour and forty five minutes. నిన్న రాజేశ్వరరావుగారు 27 నిమిషాలు, విజయరామారావుగారు 16 నిమిషాలు, జీవన్ రెడ్డిగారు 45 నిమిషాలు

అంటే ఇంటరప్షన్స్‌తో కలిపి ఒక గంటా నలభై అయిదు నిమిషాలు మాట్లాడారు. జీవన్‌రెడ్డిగారు అయిదు పది నిమిషాలలో ముగించాలి.

## సభా కార్యక్రమము

(శ్రీ జి.విజయరామారావు పోడియం వద్దకు వచ్చి సభకు అభ్యంతరం కలిగించసాగారు.)

Vijayarama Rao garu, you go to your seat. You go to your seat.

MR. SPEAKER: Vijayarama Rao Garu, I request you to kindly take your seat.

DR.G.VIJAYARAMA RAO: Sir, I have a grievance.

Mr. SPEAKER: You go to your seat.

శ్రీ టి. హరీష్‌రావు: మా మెంబర్ మీద ఆరోపణ చేసినప్పుడు మాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: నేను చెప్పాను కదా మీకు అవకాశం ఇస్తానని. I have already told you. If you have a grievance, it cannot be addressed in this fashion. Please take your seat. You can seek clarifications on the grievance.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ సభ్యులు తమ తమ సీట్ల వద్దకు వెళ్లారు)

డా.జి. విజయరామారావు: స్పీకర్ సార్, నిన్న చర్చ జరిగిన సందర్భంగా జీవన్ రెడ్డి గారు నా పైన లోకాయుక్తకు సంబంధించి కొన్ని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి గారు సరండర్ చేసిన అసైన్డ్ భూములకు సంబంధించిన అంశం పైన నిన్న చర్చ జరిగింది. జీవన్‌రెడ్డి గారు గాని సభలో ఎవరైనా గాని అసైన్డ్ ల్యాండ్స్, ఫారెస్ట్ ల్యాండ్స్, దేవాదాయ భూములు నేను ఎక్కడైనా కబ్జా చేస్తే, నేనేమైనా కొంటే ఆ సమాచారం గౌరవసభ్యుల దగ్గర ఉంటే they got every right to raise the matter under the particular rules. మీ దృష్టికి తీసుకురావచ్చు సార్. గతంలో 2004 సంవత్సరంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో నా పైన ఒక కథనం వచ్చింది. నేను భూవివాదంలో చిక్కుకున్న సందర్భంగా లోకాయుక్త నా పైన తీవ్రమైన ఆరోపణలు చేసిన సందర్భంగా నేను ఆ రోజున నేను లోకాయుక్తను అడిగాను. భూవివాదంలో నేను ఎప్పుడు ఎక్కడ పార్టిసిపేట్ చేశాను, ఎవరు నా మీద కంప్లెయింట్ ఇచ్చారు, నా పై ఇలాంటి కథనాలు రావడానికి కారణం ఏమిటని నేను లోకాయుక్తను అడిగాను, అడిగిన సందర్భంగా లోకాయుక్త దానికి స్పందించింది. వారు చాలా స్పష్టంగా చెప్పారు. With your permission I want to read out the letter addressed to me by the Registrar of Lokayukta. "Lr.No.439 & 440/92/B1/Lokayuukta/633/2004, dated 1.9.2004." The Registrar is addressing a letter to me. అందులో he was taking a reference. అందులో లోకాయుక్త రిజిస్ట్రార్ గారు రాసిన లెటర్ మీ ముందు చదివి వినిపిస్తాను. "With reference to your letter, dated 28.8.2004, I am directed to inform you that as at present no enquiry or no investigation is pending against you. However, a perusal of news-report in Andhra Jyothi, dated 24th August, 2004, which you have referred in your letter, shows that certain observations were made against you in the case of Sri Santhanam in the year 1992. When the references of this institution are perused with reference to the news item, it is noticed that in the year 1992, reports were submitted by the Lokayukta, Sri Justice A.Seetharami Reddy, to the Hon'ble Chief

Minister of Andhra Pradesh in Complaint Nos.439 and 440 of 1992, dated 5.1.1992 and 15.12.1992, in respect of lands at Miyapur, Devara Yamjal and Aalwal." Sir, in the said complaints, I want to underline the relevant sentence to draw your attention to this issue. "In the said complaints you were not a party." Sir, in the said complaint I was not a party. This was the letter received from the Registrar with reference to the coverage in Andhra Jyothi, when I insisted the Lokayukta to clarify the matter as to what is the factual position. లోకాయుక్త నాకు ఈ సందర్భంగా ఇలాంటి సర్టిఫికేట్ ఇచ్చింది. లోకాయుక్త మీ పైన ఇట్లా ఆరోపణలు చేసిందని నిరాధారంగా నా పైన ఆరోపణలు చేశారు. నేను దళితుడను అయినందుకు, నేను షెడ్యూల్డ్ కులం నుండి వచ్చినందుకు .....

సార్, నేను శాసన సభ టి.ఆర్.ఎస్ పక్ష నేతను. నేను నా పార్టీ పక్షాన వ్యక్తిగతంగా, సమస్య ఏది వచ్చినా స్పందించకూడదా? నిన్నటి షార్ట్ డిస్కషన్ సందర్భంగా నా అభిప్రాయాన్ని చెప్పకూడదా? నేను దళితుడినైనంత మాత్రాన చెప్పకూడదా?

MR. SPEAKER: You made your point clear. మీరు చెప్పారు. You have made your point explanation on that. Let us continue with the debate.

డా.జి. విజయరామా రావు: సార్, మీరు నాకు టైం ఇచ్చారు, నన్ను పూర్తి చెయ్యనివ్వండి. They cannot interfere with my speech. They cannot obstruct me. Since you have given me permission, I am entitled to speak.

MR. SPEAKER: Nobody is stopping you. Please complete.

డా.జి. విజయరామా రావు: వారు మాట్లాడుతూ ఇంకేమన్నారు? నేను ఒక ఛాలెంజ్ చేసాను. నేను ప్రైవెట్ ల్యాండ్ డిస్ప్యూట్‌లో రిప్రజెండ్ చేసాను, జిల్లా కలెక్టర్‌కు రిప్రజెంట్ చేసాను. కోర్టులో కూడా ఆ పార్టీ తరపున రిప్రజెంట్ చేసాను. ఆ ల్యాండ్ నాది అని క్లెయిమ్ చెయ్యలేదు. ఏ ల్యాండ్‌లో కూడా, ఏ సర్వే నంబర్‌లో కూడా నాకై నేను క్లెయిమ్ చెయ్యలేదు. ఎక్స్, వై, జెడ్ పట్టాదారు తరపున నేను రిప్రజెంట్ చేసిన మాట వాస్తవమే! కాని నేను ఎన్నడూ ఏ ల్యాండ్‌లో కాలు మోపలేదు, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేదు, నిర్మాణాలు చేపట్టలేదు.

MR. SPEAKER: You made your stand very clear.

DR.G. VIJAYARAMA RAO: Sir, Kindly permit me to continue. నేను రాజీనామా చేస్తానంటే జీవన్‌రెడ్డి గారు ఏమన్నారంటే ఇక నువ్వు రెండేళ్లే ఇక్కడ కూర్చునేది, ఎందుకు రాజీనామా చేస్తావు అని అన్నారు. మా మిత్రులు నాకు సలహా ఇస్తున్న సందర్భంగా నేను రియాక్ట్ కావలసిన అవసరం ఉంది. కరీంనగర్‌లో నిన్న, మొన్న ఎన్నికయ్యారు. ఆయనకు, ఆయన పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టారు. వాత పెడితే రెండున్నరేళ్లు .....

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారు ! మీరు ఎక్స్‌ప్లనేషన్ కావాలన్నారు. You have given your explanation. You wanted to explain to the House. That is enough.

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, నేను మళ్లీ మళ్లీ స్పష్టం చెయ్యదలచుకున్నాను. పోరంబోకు ల్యాండ్స్, ఫారెస్ట్ ల్యాండ్స్, ప్రైవేట్ ల్యాండ్, దేవాదాయ భూములను నేను ఎన్నడూ హస్తగతం చేసుకున్న

దాఖలాలు లేవు. ఒక వేళ ప్రభుత్వ పక్షాన ఉంటే, నిన్న మాట్లాడుతున్నప్పుడు మీ ద్వారా సభను అడిగాను. అవన్నీ బహిర్గతం చెయ్యవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: Vijayarama Rao garu, you made your stand very clear. We will leave it here. Yes, Jeevan Reddy Garu.

డా.జి. విజయరామా రావు : ప్రభుత్వ, ప్రైవేటు, ఫారెస్ట్, అసైన్డ్, దేవాదాయ భూములు, చెరువులు, కుంటలు నేను నా స్వంత జిల్లా వరంగల్‌లో గాని ............

MR. SPEAKER: You made it clear. మీరు చాలా స్పష్టంగా చెప్పారు. We will leave it here. Jeevan Reddy garu, please complete now.

శ్రీ కె. కళావెంకట్రావు : అధ్యక్షా, నిన్న వన్ అవర్ పైన మాట్లాడారు. దాని మీద ఇప్పుడు విజయరామారావు గారి వివరణలు లాంటివి చాలా ఉన్నాయి. రైతుల గురించి, వరదల గురించి మాట్లాడడానికి మనకు టైం లేదు. వాళ్లను వీళ్లు తిట్టడానికి, వీళ్లను వాళ్లు తిట్టడానికి టైం ఉంటుంది. అసలు ఈ 610 ఎకరాలు ఏమిటి, ఈ 310 ఎకరాలు ఏమిటి అవి చెప్పకుండా వీళ్ల మీద వాళ్లు, వాళ్ల మీద వీళ్లు బురద జల్లుకుంటున్నారు. తమరు వినాలి సార్. ఏ సబ్జెక్ట్ మాట్లాడడానికి ఎవరికి ఎంత టైం ఇచ్చామో, ఆ టైం లో ఏమి మాట్లాడుతున్నారో చెప్పాలి. అంతేగాని సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. తమరు లిమిట్ పెట్టండి, సబ్జెక్ట్ పై మాట్లాడించండి.

ఉ.11.00

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గౌరవ మిత్రులు విజయరామారావుగారు నిన్న పాసింగ్ రిమార్క్స్ సందర్భంగా పత్రికల్లో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకొని మాట్లాడడం జరిగిందనే భావం వ్యక్తంచేశారు. అది వాస్తవం కాదు. పత్రికల్లో వచ్చిన వార్తను వాస్తవమని భావిస్తున్నాను. వార్తలన్నీ వాస్తవానికి విరుద్ధంగా ఉంటాయని ఎవరూ కూడా తలంచరు. మిత్రులు మాట్లాడుతూ కరీంనగర్ ఉప ఎన్నికలలో మాకు వాతలు పెట్టారని చెప్పారు. ఎవరు ఎవరికి వాతలు పెట్టారనేది ప్రజలందరూ గమనిస్తున్నారు. కరీంనగర్ ఉప ఎన్నిక ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన ఎన్నిక. అక్కడ తెలంగాణా రాష్ట్ర సమితి తరపున పోటీ చేసిన అభ్యర్థి స్వయంగా 'the vote you are casting is not in my favour. You are going to cast your vote in favour of Telangana' అనే భావనతో తెలంగాణా అంశంపైన ఓటు పొంది, వ్యక్తిగత గెలుపుగా మీరు భావించినట్లయితే పొరపాటు. దయచేసి మిత్రులు ఈ విషయాన్ని గ్రహించాలి అది మీ వ్యక్తిగత గెలుపుగా భావించినట్లయితే – కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలోని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం – which I represent, TRS went in third place. స్వయంగా చంద్రశేఖరరావుగారు నాల్గవ తేదీనాడు ఎన్నిక జరుగనుండగా రెండవ తారీఖు నాడు రాత్రి..

( టీఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుంచిఅంతరాయం)

MR.SPEAKER: No, no. We will leave it here. All of you made your stands clear. Now no more on this. Nothing is going on record now. మీరు వెళ్లి కూర్చోండి. జీవన్‌రెడ్డిగారూ, విజయరామారావుగారూ, Please go back to your seats. All the mikes are cut off. Please go back to your seats now.

(Continued interruptions)

Let us leave the election issue. We will go on to the subject. During the course of the debate, little references here and there can be allowed. But going beyond the point, will not be allowed. I am advising all the members from all the sides. Yesterday also I have seen lot of incidents where we went beyond the rules and regulations and normal practices. I am appealing to all the members. Let us leave it here. I am allowing Jeevan Reddy Garu to complete. Now on the subject please.

## లఘుచర్చ

## కడప జిల్లా, వెంపల్లి మండలంలోని భూములను స్వాధీన పరచటం గురించి (కొనసాగింపు)

శ్రీ టి.జీవన్‌రెడ్డిః అధ్యక్షా, విజయరామారావుగారు వారు వ్యక్తిగతంగా వివరణ ఇచ్చుకుంటూ పార్లమెంటు ఎన్నికల విషయం ఎందుకు లేవనెత్తారు. మీరు లేవనెత్తి మామీద కామెంట్ చేస్తే మేం దానికి ప్రతిస్పందించవద్దా? ప్రజలు ఏ పరిస్థితుల్లో తీర్పు ఇవ్వడం జరిగింది. కానీ వారు వారి పార్టీ అభ్యర్థి పేరు చెప్పుకోనిగానీ, పార్టీ పేరు చెప్పుకోని గానీ ఓటు అడిగే నైతిక హక్కు మీకు లేదు. వారి అభ్యర్థి మీరు ఓటు వేస్తున్నది టీఆర్ఎస్‌కు కాదు, చంద్రశేఖర్‌రావుకు కాదు, తెలంగాణాకు ఓటు వేస్తున్నారని ఓటు అడుక్కొని, గెలిచి వచ్చి మీరు మామీద కామెంట్ చేస్తారండీ. జగిత్యాలలో ఎందుకు గెలిపించలేకపోయారు.

( టీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచిఅంతరాయం)

(టీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు దూసుకవచ్చారు)

MR.SPEAKER: Please go back to your seats. It is not proper. మీరు సీట్లకు వెళ్లి కూర్చోండి. I have told everyone. ఆ ఇస్యూ గురించే చెబుతున్నాను. నిన్నగానీ, ఈ రోజుగానీ చాలా డీవియేషన్స్ వస్తున్నాయి. I am only trying to advise and caution the members. Let there be no deviations from all the sides. Let them be restricted to the subject. During the course of discussion there can be references here and there relevant to the subject. But beyond the point I am not permitting. I advise you to kindly limit to the subject. జీవన్‌రెడ్డిగారికి, విజయరామారావుగారికి, మిగతా సభ్యులందరికి చెబుతున్నాను.

DR. G.VIJAYARAMA RAO: Do you want to control only this side Sir?

MR.SPEAKER: Vijayarana Rao garu, when I speak something from the Chair, it is meant for the entire House. Yes, there have been incidents yesterday also. Lot of incidents happened which did not bring glory to the House and which are not in line with the rules and regulations, but they happened. Let us not get into it please. Jeevan Reddy Garu, on the subject only. Please complete in five minutes.

శ్రీ టి.జీవన్‌రెడ్డిః అధ్యక్షా, వారు మాట్లాడిన విషయంమీద రియాక్ట్ అయ్యాను తప్ప, విజయరామారావుగారిమీద నాకు వేరే ఉద్దేశ్యం లేదు. నేను రికార్డు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను తప్ప మరేమీ లేదు. పత్రికల్లో రావడమే కాదు. Land Grabbing Case No.10 of 1994, in which he is one of the respondents. The Land Grabbing Court has given its findings. "The respondents are land-grabbers within the meaning of Sub-sections (2) and 2(e) of the Act."

అ(అంతరాయం)

ఇది నేను సృష్టించి చెప్పలేదు. Let us leave the subject. వాస్తవాన్ని ప్రజలు గ్రహించారు, గ్రహిస్తున్నారు. ఆ జడ్జిమెంట్ కాపీని తమరికి పంపుతున్నాను.

(జడ్జిమెంట్ కాపీని సభాధ్యక్షులకు పంపించారు)

మిత్రులు, టీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిగారు సరెండర్‌చేసిన పది ఎకరాల భూమి either the candidate, while giving declaration he has not mentioned అనే సమస్య లేవనెత్తడం జరిగింది. Might be, I have not verified as to what is the fact. అధ్యక్షా, ఏ చట్టం రూపొందించే ముందు అయినా దానికి కొన్ని అబ్జెక్టివ్స్ ఉంటాయి. ల్యాండ్ అసైన్‌మెంట్ యాక్ట్‌లో , ప్రొహిబిషన్ ఆఫ్ ల్యాండ్ అసైన్‌మెంట్ యాక్ట్‌లో ప్రత్యేకంగా ఒక నిబంధన రూపొందించి, పేదవారికి ఏ భూమిని దఖలుపరుస్తున్నామో ఆ భూమి ఏ పరిస్థితుల్లోనూ అనగా తాత్కాలిక, ఆర్థిక సహాయంకొరకు దానిని కోల్పోకూడదని, శాశ్వతంగా అతనికి జీవనాధారంగా ఉండాలనే భావనతో దానిలో ఆవిధమైన నిబంధన పెట్టడం జరిగింది. ఎన్నికల్లో whatever declaration filed, ఏ అభ్యర్థి గానీ, పార్టీ గానివ్వండి, భవిష్యత్తులో ఎంపికైన తరువాత తన డిక్లరేషన్‌లో పొందుపరచిన ఆస్తులకు మించి ఆస్తులు సమకూర్చుకున్నట్లయితే దానికి తగిన ఆధారాలు ఉండాలి. ఏ పరిస్థితుల్లోనూ, ప్రజా ప్రాతినిథ్య చట్టం కింద పోటీ చేసే అభ్యర్థి తప్పు చేయకూడదనే భావనతో ఆ విధమైన నిబంధన పెట్టడం జరిగింది. ఎవరైనా కానీ అఫిడవిట్‌లో ఇచ్చినదానికంటె, తదుపరి కొనుగోలు చేసినట్లయితే దానికి వివరణ ఇవ్వవలసిన బాధ్యత అతనిపై ఉంటుంది. అప్లికెంట్ కంటే ముందు it is admitted, prior to 1980 that land was purchased by Sri Raja Reddy and in succession it came to Sri Y.S.Rajasekhara Reddy Garu, whether he has mentioned in the affidavit or election nomination paper or not, దానిని పట్టుకొని మీరు మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. మిత్రులు చాలా మాట్లాడారు. నిన్న గౌరవ చంద్రబాబునాయుడుగారి బాలాయపల్లె భూములగురించి మాట్లాడుతూ హెరిటేజ్ పక్షాన కొనుగోలు చేసినటువంటి ప్రభుత్వ భూములు డీకేటీకీ సంబంధించినవని నేను చెప్పడం జరిగింది.

ఉ 11.10

నేను ఈ రోజు పత్రికలలో కూడా చూశాను. వారు DKT భూములు కాదు. పట్టాదారు పాసుబుక్స్ వెరిఫై చేసి కొన్నాను అన్నారు. I was really shocked. చంద్రబాబు నాయుడు గారు లాంటి అనుభవజ్ఞులు వారు నేను పట్టేదారు పాసు పుస్తకాలు చూసి కొన్నాను అంటే నాకు ఆశ్చర్యం కలుగుతోంది. ఇవ్వాళ అసైనీకి పట్టేదారు పాసుపుస్తకాలు కల్పించే అవకాశం గతంలో మీరు ఇచ్చారో లేదో కానీ ఈ ప్రభుత్వం ఇవ్వాళ పేదవాడికి ప్రభుత్వ భూమి ఏదైతే ఉన్నదో దానిని అతనికి సంక్రమింప చేస్తే వాళ్లకు పట్టేదారు పాసు బుక్ యుక్తంగా భూమి ఇచ్చి అది పూర్తి హక్కులు టైటిల్‌డీడ్ ఇచ్చి మేము కల్పించడం జరుగుతున్నది. సమస్య అంతా మీరు పట్టేదారు పాసు పుస్తకాలు చూసి కొన్నారా, లేక ఎట్లా కొన్నారు అని కాదు. అది DKT భూమి ఔనా, కాదా, అది దేవాలయ భూమి ఔతుందా,, కాదా అని దయచేసి దాని పైన వివరణ ఇవ్వండి. ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వారి తండ్రి గారి కాలంలో... not directly from assignee, with a registered link document, వారు కొనుగోలు చేసి Section 5 నిబంధన ఉండి కూడా మరి అందులో మార్పు జరిగింది కాబట్టి intention was good, దానిని అబ్జర్వ్ చేయవలసింది పోయి వారికి ఉన్న 10 ఎకరాలే కాదు, వారి కుటుంబ సభ్యులు 15 మంది, 15 holdings they can hold 810 acres. అందులో నుంచి 310 ఎకరాలు దఖలు పరిచారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ చూడండి. నాన్ కమాండ్ ఏరియా, నాన్ ఆయకట్ , నాన్ ఇరిగేటెడ్ ఏరియా కాబట్టి one

family can hold 54 acres, 54 ఎకరాలు అంటే వారు సరెండర్ చేసింది ఇవ్వాళ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు తాను ఏదో నామ మాత్రంగా చేస్తున్నాను అని అనిపించుకోవాలంటే కేవలం 15 ఎకరాలు చేస్తే సరిపోతుంది. ఆయన కమతం ఏద్తై తే ఉన్నదో 10 ఎకరాలు చేస్తే పరిపోతుంది. కాని ఆ విధంగా కాకుండా వారి కుటుంబ సభ్యులు దూరపు బంధువులు అయినప్పటికీ కూడా ఇవి అసైన్డ్ ల్యాండ్స్ గతంలో తెలియక కొనుగోలు చేసినప్పటికీ ప్రస్తుతం ఉన్న నిబంధనలకు అనుగుణంగా పేదలకు చెందవలసిన భూమి మనం కలిగి ఉండకూడదు అని ముఖ్యమంత్రిగా బాధ్యత గల హోదాలో ఉన్నాను కాబట్టి please surrender it to the Government అని చెప్పి కుటుంబ సభ్యులను ఒప్పించి, మెప్పించి ప్రభుత్వానికి దఖలు పరచిన ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది అంటున్నాను.

Sir, I will read out the particulars. Sri YS Rajasekhara Reddy 10.11 acres, Smt. M. Sharmilamma 42.29 acares, YS Raja Reddy Private Ltd. 115 acres, Sri YS Vivekananda Reddy 9.96 acres, Sri YS Sudheekar Reddy 21.31 acres, Narreddy Suneethamma 28.12 acres, Sri YS Ravindra Reddy 6.46 acres, Sri YS Suneel Reddy 4.50 acres, Sri YS Aneel Reddy 5.27 acres, Smt. Makela Rajamma 4.00, Sri Mekala Chirstopher 2.86, Sri YS George Reddy 9.01 acres, Sri Aswals David Smith 5.00 acres, Smt. V. Madamma 6.16 acres, Raja Reddy Resorts Private Ltd. 40 acres.

Sir, నేను ల్యాండ్ సీలింగ్ యాక్ట్ గురించి చెబుతున్నారు. 15 హోల్డింగ్స్ లెక్కపెడితే 810 ఎకరాలు వస్తుంది. 54 x 50 comes 810 acres అని చెప్పి అంటున్నాను. చంద్రబాబు నాయుడు గారు హెరిటేజ్ కొరకు ఉన్న భూమి DKT పట్టా అంటే వారు ఒప్పుకోరు. దయచేసి ఇప్పటికైనా క్లారిఫికేషన్ ఇవ్వండి. ఇవి పట్టేదారు పాసు పుస్తకాలు వెరిఫై చౌశారా అన్న సమస్య కాదు. ఇది DKT పట్టా అవుతుందా, కాదా అది చెప్పండి. అది చెప్పకుండా నేను పట్టేదారు పాసు బుక్స్ చూశాను అంటే కాదు.

(అంతరాయం)

బాలాయపల్లె గురించి చెప్పారు. 238 ఎకరాలు అమ్మేసుకున్నాను అన్నారు. I am not going into the details. నిజంగా అమ్మేశారో, ఉన్నదో. వాస్తవానికి కొంత ఉంది. కొంత అమ్ముకున్నారు. కొంత బినామీ పేరు మీద ట్రాన్సాక్షన్ చేశారు. కాదనడం లేదు. కొంత భూమి ఇప్పటికీ వారి పేరు మీద, వారి శ్రీమతి పేరు మీద, వారి కొడుకు పేరు మీద ఉంది. When you hold 238 acres? పూర్తి స్థాయిలో కలిగి ఉన్నప్పుడు మీకు భూ సంస్కరణల చట్టం వర్తిస్తుంది అన్న భావన ఎందుకు కలగలేదు. మీరు రెవిన్యూ మంత్రిగా పని చేసిన వారు. ముఖ్యమంత్రిగా ఉండి 238 ఎకరాలు.. then you son was also a minor, now, he became a major. కావచ్చు. ఆనాటి పరిస్థితి ఏదైతే ఉన్నదో కేవలం ఒక్క హోల్డింగ్ మాత్రమే కలిగి ఉండే అవకాశం ఉండగా 238 ఎకరాలు కలిగి ఉండి ఇవ్వాళ నేను దానిని వదులుకున్నాను. నేను అమ్మేసుకున్నాను బినామీ పేర్ల మీద అంటే ఎట్లా? Legally, is it correct? నేను మాట్లాడే ప్రతి దానికి ఆధారాలతో మాట్లాడుతున్నాను. నేను ఆరోపణగా కాదు. నేను మాట్లాడుతున్నది వాస్తవం. ప్రతిదీ ఆధారాలతో మాట్లాడుతున్నాను. గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు ఇవ్వాళ ప్రతిపక్ష నాయకుల హోదాలో ఉండవచ్చు. ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకులు ఆనాడు కానీ ఈనాడు కానీ చట్టాలను, నిబంధనలను కాపాడవలసిన బాధ్యత వారికి ఉంది. అధ్యక్షా, వారు ఫైనాన్స్ మినిస్టరుగా, రెవిన్యూ మినిస్టరుగా ఉండగా 1995 లో కొండాపూర్ విలేజ్‌లో అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎంక్వయిరీ while in process, knowing fully well that the land holder was going to be declared as surplus land holder.. వీరు హెరిటేజ్ సంస్థ కొరకు అప్పటి ఎమ్.డి గార్రైన భువనేశ్వరీ గారి పేరిట 3

ఎకరాల భూమి 1995 లో ఇల్లీగల్‌గా....pending process of inquiry, if anybody purchases a land, it is null and void. ఇది తెలిసి ఉండి అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం విచారణలో ఉండగా, during process of inquiry, తెలిసి మూడు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. సర్వే నెంబర్లు చెప్పమంటే చెబుతాను.

Sir, the Vendor is Smt. Sarojini Devi, W/o. Sri Gopal Reddy Vendee was Heritage Foods. It was represented by its Executive Director, Smt. N. Bhuvaneswari, W/o Sri N. Chandrababu Naidu. Sir, the Document No.5835/95, dt. 19-4-1995. Another document was executed on the same date with Registered No.5858/95, executed by Smt. B. Savithri, W/o Sri Rosi Reddy, in favour of Heritage Foods Ltd. represented by its Executive Director Smt.N. Bhuvaneswari, W/o. Sri N. Chandrababu Naidu. The land is to the extent of 20 guntas. Sir, on the same date another document by No.5860/95 was executed by Smt. B. Savithri, W/o. Sri Rosi Reddy, in favour of Heritage Foods Ltd. represented by its Executive Director, Smt. N. Bhuvaneswari, W/o Sri N. Chandrababu Naidu, to the extent of 20 guntas. Similarly, another was executed by Smt. B. Savithri in favour of Smt. in favour of Heritage Foods Ltd. represented by its Executive Director, Smt. Bhuvaneswari, W/o. N. Chandrababu Naidu to the extent of 20 guntas. The document number is 5863/95. Again on the same date. i.e., on 19-4-1995, another document to an extent of 20 guntas was executed by Smt. B. Savithri, W/o. Rosi Reddy, in favour of Heritage Foods Ltd. represented by its Executive Director, Smt. Bhuvaneswari, W/o Sri N. Chandrababu Naidu. Again, on the same date another document by No.5874/95 was executed by Smt. B. Savithri, W/o Sri Rosi Reddy, in favour of Heritage Foods Ltd. represented by its Executive Director Smt.N. Bhuvaneswari, W/o. Sri N. Chandrababu Naidu. The land is to the extent of 20 guntas. Sir, again on 19-4-95, another deal was executed by Smt. B. Savithri, W/o Sri Rosi Reddy, in favour of Heritage Foods Ltd. represented by its Executive Director Smt.N. Bhuvaneswari, W/o. Sri N. Chandrababu Naidu. The land is to the extent of 20 guntas. 6 డాక్యుమెంట్లు 20, 20 కుంటలు మూడు ఎకరాలు చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఆర్థిక మంత్రిగా, రెవిన్యూ మంత్రిగా ఉండి చట్టాన్ని కాపాడవలసిన వారు వారి స్వంత కంపెనీకి రిజిస్టర్ చేసుకున్నారు. ఇవ్వాళ ఆ పర్టిక్యులర్ ల్యాండ హోల్డర్ , executant has been declared as Surplus Land Holder. దయచేసి గమనించండి. ఇవ్వాళ రెగ్యులరైజ్ చేయమని ప్రభుత్వానికి నివేదిస్తున్నారు.

ఉ.11.20

వీరంతా ఈ రోజు ఆరోపణలు చేస్తున్నారని అంటున్నారు. వారు ఏ రోజైనా వాస్తవం మాట్లాడతారా? ఎవరి మీద ఆరోపణ చేసే భావన మాలో లేదు. ఎవరి వద్ద ఎంత భూమి ఉందో ఆలోచన లేదు. రామచంద్రారెడ్డిగారు, శివారెడ్డిగారు ఎవరయినా కానివ్వండి, ఎవరి జోలికి పోదలచుకోలేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు ఏ పేదలకు చెందవలసిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంఅయి బడా భూస్వాముల, కంపెనీల పేరిట ఉందో దానిని మార్పిడి చేయడం జరిగిందో, ఆ భూములను వెలికితీసి వాటిని నిరుపేద వర్గాలయిన దళితులకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. కమ్యూనిస్ట్ పార్టీలు దశాబ్దాల తరబడి భూమి కోసం పోరాటం చేశారు. వారు సాధించలేనిది ఈ రోజు ఒక కలం పోటుతో గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని చేశారు. చట్టాన్ని రూపొందించడమే కాదు, మార్పు చేయడం కాదు, తాను ఆదర్శంగా నిలిచే భావనతో వారి తండ్రి కాలంలో పట్టా భూములుగా పరిగణించి కొనుగోలు చేసిన భూమి ఈనాడు దాదాపు రు. 100 కోట్ల ఆస్థి విలువ ఉంటుంది. చట్టప్రకారంగా భూములు నిలుపుకోవడానికి అవకాశం ఉన్నా ప్రయత్నం చేయకుండా పేదలకు భూములను అందచేసిన మహానుభావుడు రాజశేఖరరెడ్డిగారు. వారిని అభినందించవలసిన అవసరం

ఉంది. అటువంటి గొప్ప మనిషి మీద వారికి పెద్ద మనసు లేకుంటే సైలెంట్‌గా మాట్లాడకుండా కూర్చోమనండి. దేవుడే వారిని కాపాడతాడు. అంతేకానీ, ఈ విధంగా ఆరోపణ చేయడం కాదు. చెప్పాలంటే చాలా ఉన్నాయి. నేను వాటి జోలికి పోదలచుకోలేదు. నేను పూర్తి చేయదలచుకున్నాను. ప్రతిపక్షాలవారు ఇప్పటికయినా పెద్ద మనసు, పెద్ద బుద్ధి ఇచ్చి ఈ ప్రభుత్వం చేపడుతున్న ఈ మంచి కార్యక్రమాన్ని అమలుపరచడంలో వారు కూడా భాగస్వామ్యులు కావాలని భగవంతుడిని ప్రార్థిస్తూ , సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఒక పార్టీ నుండి ఒకరే మాట్లాడాలి. సెకండ్ స్పీకర్‌కి లేదు. దీనిని మనం పూర్తి చేయాలి.

( తెలుగుదేశం పార్టీ వైపు నుండి తీవ్ర అభ్యంతరాలు )

పార్టీకి ఒక సభ్యుడు మాట్లాడారు. మీ పార్టీ నుండి మీరు మాట్లాడారు. వారి పార్టీ నుండి వారు మాట్లాడారు. ఇప్పుడు నోముల నర్సింహయ్యగారు మాట్లాడాలి. పార్టీకి ఒక సభ్యుడు మాట్లాడతారు. మిగతా పార్టీలు ఇంకా మాట్లాడాలి, వారు కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పాలి కదా.

( డా. ఎన్. జనార్ధనరెడ్డిగారు అవకాశం ఇవ్వాలని మాట్లాడసాగారు )

జనార్ధనరెడ్డిగారూ నేను క్లియర్‌గా చెబుతున్నాను. ఒక పార్టీకి ఒక సభ్యుడు. మీ పార్టీ తరఫున మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వారు మాట్లాడారు. టి.ఆర్.ఎస్. తరఫున అయింది. సి.పి.యం., తరఫున ఇప్పుడు నోముల నర్సింహయ్యగారు మాట్లాడాలి. మంత్రిగారి సమాధానం తరువాత నేను మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. పార్టీకి ఒక సభ్యుడని చెప్పాను. దయచేసి అందరూ కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకున్నారు)

పార్టీకి ఒక సభ్యుడు మాట్లాడాలి. మంత్రిగారి జవాబు తరువాత మీరు క్లారిఫికేషన్ అడగండి. ఒక్కో పార్టీకి ఇద్దరు సభ్యులు ఎలా మాట్లాడతారు?

( అంతరాయం )

లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ మాట్లాడతానంటే అలా చేస్తాను. దయచేసి అందరూ అర్థం చేసుకోవాలి. మంత్రిగారి జవాబు తరువాత క్లారిఫికేషన్ ఉంటుంది. చర్చ జరగాలంటే ఈ విధంగా కాదు. దయచేసి అర్థం చేసుకోవాలి. పార్టీకి ఒక సభ్యుడు మాట్లాడతారు.

( అంతరాయం )

జనార్ధనరెడ్డిగారూ, నేను క్లియర్‌గా చెప్పాను. మీకు క్లారిఫికేషన్ కావాలంటే జవాబు తరువాత అవకాశం ఇస్తాను.

( శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు నేను ముఖ్యమంత్రిగారి మీద నోటీస్ ఇచ్చానుఅని మాట్లాడసాగారు )

If you have given a notice, నిన్న మీ పార్టీ తరఫున మాట్లాడారు. వారి పార్టీ నుండి మాట్లాడారు, ఈరోజు పూర్తి చేశారు. మిగతా పార్టీల వారు మాట్లాడాలి. సెకండ్ స్పీకర్‌కి ఏ పార్టీకీ అవకాశం ఇవ్వలేదు. నోముల నర్సింహయ్యగారూ మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: హౌజ్ ఆర్డర్‌లో లేదు. నేను మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాను...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: నేను రూల్ పొజిషన్ చాలా స్పష్టంగా చెప్పాను. మీరు సీరియస్‌గా ఉన్నారు. డిబేట్ కంటిన్యూ అన్నాను. జనార్ధనరెడ్డిగారు నోటీస్ ఇచ్చారు. If I will allow you, I have to allow other parties.

( పోడియం వద్ద ఉన్న సభ్యులందరూ తమ తమ స్థానాలకు చేరుకున్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): నేను నిన్నటి నుండీ చెబుతున్నాను. ఎదురుదాడి చేయడంతప్ప ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. నిన్న కూడా చెప్పాను. ఏ మాత్రమైనా చట్టం మీద గౌరవం ఉన్నా, బయటి వారు ఏమనుకుంటారో అనే భావన ఉన్నా, ఈ విధంగా మాట్లాడరు. వారు చేసే తప్పుడు విధానాలను కప్పిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రిగారు ఏ చట్టం ఉల్లంఘన చేస్తున్నారో, అటువంటి ముఖ్యమంత్రిని కొమ్ముకాసే వారిని చూసి ప్రజలే నిర్ణయించుకుంటారు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: పర్సనల్ ఎక్సప్లనేషన్ గురించి మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నిన్నటి నుండి తమరే చూశారు. వారు చేసిన తప్పుడు విధానం సమర్ధించుకుంటూ ఎదుటివారి మీద దాడి చేయడం తప్ప మరొకటి చేయడం లేదు. నేను ఈ ముఖ్యమంత్రి మాదిరిగా, గౌరు వెంకటరెడ్డి ఫైల్ వచ్చినప్పుడు నేను ఆ ఫైల్ చదవ లేదు, చూడలేదు, గుడ్డిగా సంతకం పెట్టాననిచెప్పే విధానం నాది కాదని తమరికి తెలియచేస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఎదురుదాడి చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ....

( అంతరాయం )

బాలాయపల్లి ల్యాండ్స్ గురించి మాట్లాడారు. ఆగష్టు 23,2001లో ఏమయితే ఉన్నాయో, అవి నా పేరుతో, నా భార్య పేరుతో, మా అబ్బాయి పేరుతో ఉన్న షుమారు 49.5 ఎకరాలు ఆ రోజే అమ్మాము. సదరు రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నా వద్ద ఉంది. తమరికి పంపిస్తున్నాను. పర్యూ్య చేసుకోవచ్చు.

( సదరు డాక్యుమెంట్‌ని పరిశీలనకు పంపించడం జరిగింది )

సీలింగ్ భూముల నుండి ఎగ్జెంప్షన్ చేశామన్నారు. ఆ భూములు నా సొంత భూములు. ఆ రోజు జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంక్వయిరీ కమీషన్ వేశామన్నారు. మూడు సంవత్సరాలూ ప్రూవ్ చేయలేదు. అవన్నీ కూడా వారి భూములు. వారు అనుభవిస్తున్నారు. ఆ ఫలసాయం మొత్తం అనుభవిస్తున్నారు.

ఉ.11.30

అలాంటి తప్పుడు విధానాలు అవలంభిస్తున్నారు. ఆ రోజునే మీరు ఎంక్వయిరీ వేశారు. కాని ప్రభుత్వం చేత కాదని నిరూపించుకున్నది. తిరిగి ఈనాడు అవే ఆరోపణలు చేస్తున్నారు. మేము ఆ భూముల్ని అమ్మివేస్తే, ఇంకా నా పేరు మీదే ఉన్నాయని ఏ మాత్రం తెలియకుండా ఈ రోజూ ఆరోపణలు చేస్తున్నారంటే, అటువంటి అడ్మినిస్ట్రేషన్ నడిపిస్తున్నారు. అటువంటి చేతకాని అడ్మినిస్ట్రేషన్ నడిపిస్తూ, మళ్లీ ఆరోపణలు చేస్తున్నారంటే మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది...

MR. SPEAKER: Chandrababu Naidu Garu, he has given notice and you have given your personal explanation.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : వినండి. గంటల తరబడి వారు మాట్లాడారు. మీరు కూడా వినాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.శాసనసభ్యుల నుండి నిరశన ధ్వనులు, అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఎస్...చంద్రబాబునాయుడుగారూ, you have given your explanation. Let the Minister give his reply.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అదే మాదిరిగా అధ్యక్షా, నిన్న హెరిటేజ్ విషయం చెప్పారు. మీరు ఇప్పుడు ఎందుకూ పనికి రాని చిన్న చిన్న ఇండస్ట్రీస్‌కు కూడా వందల ఎకరాలు ఇస్తున్నారు. క్యాష్ అండ్ క్యారీ వ్యాపారం చేసుకునే వాళ్లకు కోట్లాది రూపాయల విలువ చేసే భూముల్ని మీరు అప్పజెప్పారు. మీరు మొత్తం ల్యాండ్స్ కొన్నారు. ల్యాండ్స్ కొనేటప్పుడు టెన్‌వన్ చూశారు. అడంగల్ చూశారు. పట్టాదారు పాసు పుస్తకం చూశారు. ఎన్‌కంబరెన్స్ చూసి కొన్నారు. లింక్ డాక్యుమెంట్ చూసి కొన్నారు. వాళ్లు అన్నీ చూసి కొన్నాక, అది ఇప్పుడు అసైన్డ్ ల్యాండ్ అని తెలిసిందని చెప్పి తప్పుడు ప్రచారం చేసి, ఈ ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకుంటుంది అని అడుగుతున్నాను. ఆ డాక్యుమెంట్స్ కూడా ఉన్నాయి. వాటిని మీ ముందు పెడతాను. నేను అడుగుతున్నాను --ఇవి వాస్తవం కాదని ప్రూవ్ అయితే ముఖ్యమంత్రి ఇప్పుడే తక్షణమే రాజీనామా చేయాలి. దానికి ఏమి సమధానం చెపుతారు అని అడుగుతున్నాను.

ఇక మూడవ విషయం. హైదరాబాద్‌లో వేలాది ఎకరాలకు అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎగ్జంప్షన్ ఇచ్చారు. దానిపైన జ్యుడీషియల్ కమీషన్ వేశారు. మా కంపెనీ మూడు ఎకరాలు కొన్నదని మాట్లాడారు. దానిని ఒకవేళ చట్ట ప్రకారం కొని ఉంటే, యు.ఎల్.సి. ఎగ్జంప్షన్ వస్తుంది. అంతా డబ్బులు కట్టారు. మీరు మరో వైపు అర్బన్ ల్యాండ్ భూముల్నే కాదు, మరో ప్రక్క ప్రభుత్వ భూముల్ని కూడా అమ్మేశారు. హెరిటేజ్‌కు సంబంధించి ఇది కొనుక్కొన్న భూమి. కొనుక్కొన్న భూమికి రూల్ ప్రకారం యుఎల్‌సి ఎగ్జంప్షన్ ఇచ్చే అవకాశం ఉంటే మీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. దానిని కూడా రాజకీయ కారణాల్ని అడ్డం పెట్టుకుని కావాలని చేస్తూ, ఎదురు దాడి చేసే పరిస్థితి వస్తున్నది. ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని మీ ద్వారా అడుగుతున్నాను.

ఆయన 12-12-2006వ తేదీన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు .......

MR. SPEAKER: Now, you have to listen. You have given your explanation.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు పోడియం దగ్గరకు దూసుకుని వచ్చి అంతరాయం కల్గించసాగారు)
మీరు ఇప్పుడు వినవలసిందే. You wanted to give personal explanation, I had given you opportunity. మీ మీద అలిగేషన్స్ చేశారని చెప్పారు కాబట్టి, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇచ్చాను. మినిస్టర్‌గారి రిప్లయ్ వచ్చిన తరువాత మీ డిమాండ్స్ పెట్టండి.

(అంతరాయం కొనసాగింపు)

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ప్రతిపక్ష నాయకుడికి అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : మీరు ఒకటి అర్థం చేసుకోవాలి. చర్చ ఇంకా పూర్తి కాలేదు. మిగతా సభ్యులందరూ మాట్లాడవలసి ఉంది. మిగతా పార్టీల వారు మాట్లాడిన తర్వాత, మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తారు. దాని తర్వాత మీరు అడగండి. That is the procedure. You must know the procedures. ఇదేమి పద్ధతండీ? పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇవ్వమంటే ఇచ్చాను. వారు మాట్లాడారు. దాని తర్వాత గవర్నమెంట్ నుండి రిప్లయ్ రానీయండి. దాని తర్వాత మీరు అడగండి. అంతేగాని మధ్య మధ్యలో లేచి అడుగుతాను, ఇప్పుడే నాకు జవాబు చెప్పాలి అంటే ఎట్లా అవుతుందండీ? It cannot be allowed. Everything is going as per the procedure, nobody can hold the House to ransom. చంద్రబాబునాయుడుగారు పైన అలిగేషన్స్ చేశారని చెప్పడంతో వారికి అవకాశం ఇచ్చాను. Everybody is getting opportuinity to express.

(అంతరాయం )

అంతేగాని, నేను ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే, నడవదు. Now, C.P.I. (M) will get the opportunity. ~~ఈ~~ హౌజ్‌లో ప్రతి ఒక్కరూ మాట్లాడేందుకు అవకాశం ఉండాలి. నేను మాత్రమే మాట్లాడుతాను, ఇతరులు మాట్లాడవద్దు అంటే కుదరదండీ ! మీరు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. ఇప్పుడు సిపిఐ(ఎం). అందరూ మాట్లాడిన తర్వాత, మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తారు. దాని తర్వాత మీరేదైనా చెప్పదలచుకుంటే చెప్పండి.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

You can seek clarification after the reply by the Minister. వారి (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు) మీద ఉన్న గౌరవంతోనే పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇచ్చాను. We will close it now, kindly cooperate. I am requesting you once again. ప్రభుత్వ రిప్లయ్ వచ్చిన తరువాత, అప్పుడు మీరు మాట్లాడండి. ఎస్......నరసింహయ్యగారూ......

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, హౌజ్ ఆర్డర్‌లో లేదు. ఎట్లా మాట్లాడాలి?

(అంతరాయం )

MR. SPEAKER: I am appealing to the Leader of Opposition. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కొరకు మీరు అడిగారు. మీరు మాట్లాడారు. చర్చ ఇంకా పూర్తి కాలేదు. మిగతా పార్టీల వాళ్లు మాట్లాడవలసి ఉంది. మినిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వాలి. దానిపైన మీకేమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పండి. అంతేగాని మధ్య మధ్యలో లేచి నేను ప్రశ్నలు అడుగుతాను అంటే - it cannot be allowed. I am sorry, you should understand it very clearly.

(పోడియం దగ్గర నిలబడి, తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

This House belongs to everybody and it is my duty to protect everybody. That is why I am doing my duty. ఇప్పుడు సిపిఎం వారు మాట్లాడాలి. ఆ తర్వాత మిగతా పార్టీల వాళ్ల మాట్లాడాలి. ఈ హౌజ్‌లో మాట్లాడే హక్కు వారికి ఉంది. వారికి అవకాశం కల్పించవలసిన బాధ్యత నా మీద ఉంది. ఈ విధంగా చేయడం బాగుండదు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అడిగారు. ఇచ్చాను. I feel sorry for this kind of behaviour in the House.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : మీరు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

హౌజ్ ఎట్లా నడుస్తుందో కాస్త తెలుసుకోండి. What is this? It cannot be allowed. చాలా స్పష్టంగా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇచ్చిన తరువాత మీరు ఈ విధంగా తిరిగి పోడియం దగ్గరకు రావడం ఎట్టి పరిస్థితుల్లోనూ బాగోలేదు. మినిస్టర్‌గారు మాట్లాడిన తరువాత మీరు అడగండి. Nobody can hold the House to ransom. It will not be allowed, it will not be tolerated. If you have anything against me, you can move the motion. You cannot enter into argument from here. Go back to your seats. What is this behavour?

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా ......

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : హౌజ్ నడవాలంటే, I cannot allow this kind of behaviour in this House. It is most unfortunate. I have made it very clear.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

హౌజ్ నడవాలంటే ప్రొసీజర్, పద్ధతులుంటాయి. మనం ఇప్పుడు డిబేట్‌లో ఉన్నాము. అందులో ప్రతి ఒక్క పార్టీకి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. వాళ్లు ఆరోపణలు చేశారు, మీరు క్లారిఫై చేశారు. మళ్లీ మీకు అవకాశం ఇవ్వాలంటే ఎట్లా? ప్రభుత్వం నుండి రిప్లయ్ రానీయండి. Kindly go back to your seats. (Addressing Sri P. Kesav) What is this? You cannot force the chair like this. I am sorry, this kind of unruly behaviour in the House cannot be tolerated. I am warning you that you cannot threaten me like this. I will not be cow down and cut down by such acts. Please go back.

(At that juncture, the Hon'ble Members belonging to T.D.P., resumed their seats)

Chandrababu Naidu Garu, you wanted opportunity for personal explanation and I have given you opportunity. This is totally unfair; you have to advice your Members. Let the Minister give his reply. This is the way that it should go.

(Interruptions)

ఉ.11.40

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమ ద్వారా ముందు మా పాలకపక్ష సభ్యులకు, సభ మొత్తానికి చేసే విజ్ఞాపన ఏమిటంటే, మనం అసలు విషయాన్ని వదలిపెట్టి పరస్పర ఆరోపణలకు వెళ్లడం....

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను అందరికీ ఒక విజ్ఞాపన చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. మీ అనుమతితో ఒక తీర్మానం మూవ్ చేస్తున్నాను. ఇంతకంటే మరో మార్గం లేదు. దయచేసి, అందరూ సంయమనం పాటించి, పరస్పర ఆరోపణలు వదలిపెట్టి, చర్చించుకుందాం. నర్సింహయ్య గారిని మాట్లాడిద్దాం. అది కూడా వినే ఓపిక లేకపోతే ఎట్లా?

ఒకటే మనవి చేస్తున్నాను. వాద ప్రతివాదాలు ప్రభుత్వ పక్షం మీద గాని ప్రతిపక్షం గాని, మరొకపక్షం మీద గాని, ప్రతిపక్షం మీద ప్రభుత్వ పక్షంలో ఉన్న వాళ్లు గాని చెయ్యడం అది ఒక రకం. ప్రత్యేకంగా నేను కేశవ్ గారిని, సుబ్బారాయుడు గారిని పర్సనల్‌గా రిక్వెస్టు చేస్తున్నాను. స్పీకరు గారి మీద మీరు వాడిన పదాలు సవ్యంగా లేవు. దయచేసి ఉద్రేకంగా మాట్లాడి వుంటే విరమించుకోండి. సభలో హుందాగా ఉంటుంది. మీరిద్దరూ ఏం మాట్లాడేరో రిపీట్ చేయనక్కర లేదు. అందరం విన్నాం. నేను రిక్వెస్టు చేస్తున్నాను. సుబ్బారాయుడు గారు, కేశవ్ గారు ఆ పదాలను విరమించుకుని, సభ గౌరవాన్ని కాపాడుకుందాం. తర్వాత నర్సింహులు గారు మాట్లాడతారు. విషయానికి పరిమితమై మాట్లాడుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : రోశయ్య గారూ, let me also say. ఈ డిబేటే కాక for the last so many months and after assuming the Office of Speaker, I have been trying to ensure that all parties, irrespective of their size and number, get their due share of time. ఎందుకంటే ఈ సభలో అన్ని రాజకీయ పక్షాలూ పార్టిసిపేట్ చేయాలనే ప్రయత్నం జరుగుతోంది.

రెండవది, రూల్సు అండ్ రెగ్యులేషన్సు ఒకసారి చూస్తే, for the last many months lot of rules and regulations have been set aside. ఎందుకు అంటే going by the mood of the House ని బట్టి ఎజెండా పూర్తి చేయడానికి తగు ప్రయత్నాలు చేస్తూనే వచ్చాం. నిన్న కూడా చర్చలో అటువైపు గాని, ఇటువైపు గాని ఆరోపణలు వచ్చాయి. I have been repeatedly telling the Members to maintain restraint. Inspite of my repeated pleas, some Members have made personal allegations. Today, also certain allegations were made against the Leader of Opposition. వారికి కూడా అవకాశం ఇచ్చాను. ఇచ్చేక, I have made it abundantly clear.

(Interruptions)

Kindly listen to me. That is where, I am coming to. ఈ రోజే కాదు, ప్రతి సారి రూల్సు అండ్ రెగ్యులేషన్సులో పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్సుకి అవకాశం ఉంటుంది. దాని కింద ఆ ప్రొవిజన్‌లో మాట్లాడారు. ఆల్ పొలిటికల్ పార్టీస్ మాట్లాడేక మినిస్టర్ గారి రిప్లయ్ ఉంటుంది. ఆ రిప్లయి తర్వాత you can seek further information. మీరు అడిగిన ఇన్ఫర్మేషను ప్రభుత్వం తరపున రిప్లయిలో రాకపోతే దాని పైన మీ అభ్యంతరం గాని, అడగవలసిన ప్రశ్నలు గాని చేయాలి గాని మిగతా పార్టీలకు కూడా అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో I have

asked Nomula Narasimhaiah to speak. Unless I get support, it will not be possible for me to continue the House.

రెండవది, some of the Members, for whatever may be the reasons, have agitated. I leave it to their wisdom. This chair will not be cow down by any preassure. The chair will go as per the procedure and the chair will be free and fair for all the Members. నేను స్పష్టంగా చెబుతున్నాను. మొదటి రోజు కూడా చెప్పాను. During the process, ఏదైనా తప్పు జరిగితే I am willing to seek your opinion and try to ensure that everybody get their chance. ఇదే చెప్పాను గాని, our intention is not to cow down anybody. ఏదో ఎవరికో అవకాశం తగ్గించాలని కాదు. We will leave the matter here and continue with the debate.

చంద్రబాబు నాయుడు గారూ, మీరు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేక వేరే ఇష్యూస్‌కి వెళ్లినపుడు గవర్నమెంటు రిప్లయి వచ్చేక you can seek further information. మీ పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఆరోపణల పైన అపీల్ ఏమిటంటే, మూడ్ ఆఫ్ ద హౌస్ ఒకటి ఉంటుంది. Now we will leave it here. Let the Minister give his reply and I will ensure that each one of you get opportunity. ~~ఈ~~ డిబేట్ కూడా పూర్తి చేయాలి. There are other issues. Kindly cooperate with the chair. మిగిలిన ఇష్యూస్ ఉన్నాయి. In the larger interest of the House, you have to understand it. వేరే వాళ్లు మాట్లాడేక మినిస్టరు గారికి కూడా అడిగి చెప్పాను. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇప్పుడు అవసరం లేదని చెప్పాను. Please, you have to understand and leave it here.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం సార్.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారూ, నేను ఇంత చెప్పేక కూడా మీరు మళ్లీ ఒక నిమిషం, రెండు నిమిషాలు అంటే ఎట్లా? రిప్లయి వస్తుంది. రిప్లయి వచ్చేక మాట్లాడవచ్చు. Kindly cooperate with the chair.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, మెటీరియల్ పాసాన్ చేస్తాను.

MR. SPEAKER: You can pass on the information. After the Minister's reply, you will be given a chance and you can submit further information.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, భూమికి సంబంధించి, ఒక ప్రధానమైన చర్చ శాసన సభలో సాగడం ద్వారా చాలా మంచి సిగ్నల్సును ప్రజలకు అందించడానికి వీలుంది. కాని మనం జరుపుతున్న చర్చలకు సంబంధించి ప్రజలు ఆశించిన దానికి ప్రజలు ఇప్పటి వరకూ భూమి లేని నిరుపేదలు కనీసం భూమి అంటే తెలియని వాళ్లు నూటికి 80 మంది ఉన్నారు. వాళ్లకు భూమి ప్రధానమైన సాధనం. భూమి జీవనాధారం. అసలు భూమి వల్ల జీవనం లోనే మార్పు వస్తుంది. మనకు తెలుసు. తెలంగాణాలోనే మనం పుట్టి తెలంగాణాలోనే పెరిగాము. మనకు తెలుసు, చాకలి ఐలమ్మ విస్నూరు దొర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి దొడ్డి కొమరయ్య బలిదానం చేశాక 4 వేలమంది నిరుపేదలకు 10 లక్షల ఎకరాలను పంచారు. భూమి వల్ల ప్రశ్నించే శక్తి వస్తుంది. జీవనంలో మార్పు వస్తుంది. ఆదాయవ్యయాలలో మార్పు వస్తుంది. ఇంత ప్రధానమైన సమస్య దున్నేవాడికి భూమి అన్నారు. భూసంస్కరణల చట్టం తెచ్చారు. చట్టం తెచ్చేక అంతా అమలు జరుగుతుందని పేదలు ఆశించారు. ఈ రాష్ట్రానికి సంబంధించి సుమారు 15 లక్షల ఎకరాల భూమి ఎక్కడికక్కడే కాగితాల మీద ఉండిపోయింది.

ఉ.11.50

ఇసుకలో నీరు పోస్తే మాయం అయినట్లుగా మాయం అయింది. ఎవరికి వారు కాగితాల్లో ఎడ్జస్ట్ చేసుకున్నారు. దానికి సంబంధించి మన దగ్గర వున్న వాదోపవాదాలు , నింద ప్రతి నిందలు దానికి సంబంధించిన పిల్లలు మాత్రమే. ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా మేము భూమిని స్వాధీనం చేసుకొని పనిచేస్తాము అని అంటోంది. ' ఇందిరమ్మ భూ సమారాధన' కు సంబంధించి రెండు లక్షల ఎకరాల భూమిని పంచామని అన్నారు. భూములు వున్న వారికే పాస్‌బుక్స్ యిస్తున్నారు. వాస్తవంగా యివ్వవలసిన భూమి యివ్వడం లేదు. లక్షలాది ఎకరాలకు సంబంధించిన భూవివాదాలు గత 20, 25 సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో వున్నాయి. ఎవరూ కదిలించడం లేదు. మీకు భూమిని యిప్పించే ఆలోచన లేదు అని చెప్పాము. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆఖరికి పెద్దలు కోనేటి రంగారావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేశారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత. ఆ కమిటీ వుందో బుట్ట దాఖలు అయిందో తెలియదు. ఆకమిటీ రిపోర్టు యిచ్చిందా? భూముల వివరాలను పరిశీలించిందా? భూములు వున్నాయని, పంచాలనే కన్‌క్లూజన్‌కు వచ్చిందా? ఎన్ని సార్లు సభలో ప్రస్తావించినా దానికి సంబంధించిన రిపోర్టును ఏ కోశానా యిచ్చిన పాపాన పోలేదు. ఇప్పుడు కూడా అడుగుతున్నాము. ఎంత మంది , ఎన్ని రకాలుగా భూములకు సంబంధించిన వివరాలు దాచిపెట్టారు? ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చిన సమయంలోనే డిక్లరేషన్ పేరుతో, సాదా దస్తావేజుల పేరుతో మొత్తం భూములు కమ్మేశారు. భూమికి సంబంధించిన ప్రాధాన్యత అర్థం చేసుకోండి అంటే పాలకులు అర్థం చేసుకోకుండా, భూముల విషయంలో ప్రజలను పట్టించుకోకుండా మభ్యపెట్టడం జరిగింది. ఈ భూములకు సంబంధించి ఎంతో ప్రాధాన్యత వుందని చెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారు ఈ భూములకు సంబంధించిన కార్యక్రమం తీసుకున్నారు. ఈమధ్య కాలంలో హైకోర్టు ఒక చిన్న మాట చెప్పింది. దీనికి సంబంధించి ఈమధ్య కాలంలో ఒక పబ్లిక్ యింటరెస్ట్ లిటిగేషన్, లిటిగేషన్ కూడా కాదు సింపుల్‌గా హైకోర్టుకు ఒక ఉత్తరం వ్రాశారు. To the Hon'ble Chief Justice, Andhra Pradesh, "Violation of Rules and misuse of the public money and property" అనే పేరుతో యిస్తూ, రిట్ పిటిషన్ నంబర్ 14795/2005, దీనిలో చాలా కేటగారికల్‌గా హైకోర్ట్ ఛీఫ్ జస్టిస్ గారి బెంచ్‌లో ఒక తీర్పు వచ్చింది. ఈ తీర్పుకంటే ముందు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఈ భూములకు సంబంధించిన వివరాలు యిచ్చారు. ఆ వివరాలకు సంబంధించి, సుమారు 8 వేల ఎకరాల పైచిలుకు భూమి 90 మంది పెద్దల దగ్గర వుందని వివరాలు యిచ్చారు. ఆ వివరాలు తమకు నేను సమర్పిస్తాను. ఆ విషయంలోకి కూడా వస్తాను. దీనికి సంబంధించి సిపిఐ రాష్ట్ర పార్టీ 13.11.2006 నాడు ముఖ్యమంత్రి గారికి లేఖ వ్రాయడం జరిగింది. ఆ లెటర్‌లో ఒక పాయింట్ నేను చదువుతాను.'' అన్యాక్రాంతం అయిన ఎసయిన్డ్ భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం సంకల్పించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము. అయితే ఏ ఒక్కరి నుండో స్వాధీనపరుచుకుంటే చాలదు. ప్రభుత్వం తరఫున సొ అండ్ సొ రిట్ పిటిషన్ ద్వారా వెల్లడైన భూమలను వెలికి తీసి పేదలకు యివ్వవలసిన అవసరం వుంది'' అని ఆనాడు చెప్పాము. ఈరోజు వున్న పరిస్థితుల్లో నిన్న, ఈరోజు చర్చ జరుగుతున్నదల్లా ముఖ్యమంత్రి గారి భూముకు సంబంధించి. ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత ఆ స్టేట్‌మెంట్‌కు సంబంధించి చర్చ సాగుతోంది. మేము చెప్పదలచుకున్నది ఒకటే. నిన్న ఫ్లోర్ లీడర్ అయిన ముఖ్యమంత్రి ల్యాండ్‌కు సంబంధించిన వివరాలు చెబుతూ ఫారెస్ట్ ల్యాండ్స్, కొన్ని యితర ల్యాండ్స్‌కు

సంబంధించి చెప్పారు. నిన్న యిచ్చిన నోట్ చూస్తే వారి పేరుమీద ( ముఖ్యమంత్రిగారి పేరు మీద ) వున్నది కేవలం 10 ఎకరాల 11 గుంటల భూమి మాత్రమే. మిగతా భూమి వేరే వారి పేర్ల మీద వుంది. They are all majors. రేపు వారు క్లెయిమ్ చేయరు అని గ్యారంటీ లేదు. వారు మొదట 618 ఎకరాలు అన్నారు.ఆ సమాచారం మేరకు శతగలూరు, తిమ్మమాంబ పురం లలోని సర్వే నంబర్ 1 లో వున్న 688 ఎకరాల భూమి కాకుండా ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన భూములు వున్నాయని అంటున్నారు. మీ అంతట మీరే సుమోటోగా ఈ స్టేట్‌మెంట్ బయటకు తీశారు. సుమోటోగా ఈ అంశాలు చెబుతున్నారు. వీటన్నింటికి సంబంధించి క్లారిటీ రావలసిన అవసరం వుంది. నోట్‌లో యిచ్చిన అంశాలకు సంబంధించి పరిశీలన చేస్తే Survey No. 547., 548, 543 లో వున్న భూముల వివరాలు ఎలక్షన్స్ సందర్భంగా యిచ్చిన ఎఫిడవిట్‌లో లేవు. ఇది సప్రెషన్ ఆఫ్ ఫ్యాక్ట్ కాదా అధ్యక్షా? మేము అనేదల్లా, భూములకు సంబంధించిన అంశాలకు వచ్చినప్పుడు మనకు హోల్డ్ చేసుకోవడానికి అర్హత లేని భూములను వెంటనే యివ్వవలసిన అవసరం వుందని చట్టం తెచ్చాము. ఇది మన రాష్ట్రానికి సంబంధించిన చట్టం . కేంద్ర చట్టాన్ని అన్వయించుకొని దీన్ని చేశాము. చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం 01.01.1975 తరువాత , నోటిఫై అయిన తరువాత 30 రోజుల్లో భూములను అన్నింటిని సరండర్ చేయవలసి వుంటుంది. ఆ విధంగా సరండర్ చేయకుండా వుంటే అది ఖచ్చితంగా నేరం అవుతుంది. డిక్లరేషన్ యివ్వడానికి టైమ్ యిచ్చారు. డిక్లరేషన్ యిచ్చిన తరువాత కూడా , ఎబవ్ డిక్లరేషన్ ఆర్ బిలో డిక్లరేషన్ అనే విషయం గవర్నమెంట్ యిచ్చిన నోట్‌లో సర్క్యులేట్ చేయలేదు. మనం ఏదయినా ఒక అంశం గురించి చర్చిస్తున్నప్పుడు కేవలం ఒక ముఖ్యమంత్రి భూములను గురించి చర్చించడానికి వీలులేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి భూములకు సంబంధించి చర్చ సాగుతున్నప్పుడు అటువంటి భూములు ఎవరి దగ్గర వున్నా, చంద్రబాబు నాయుడు గారి దగ్గర వున్నా, తెలుగుదేశం పార్టీ వారి దగ్గర వున్నా, కాంగ్రెస్ వారి దగ్గర వున్నా, టిఆర్‌యస్ వారి దగ్గర వున్నా కమ్యూనిస్టుల దగ్గర వున్నా, ఎవరి దగ్గర వుందనేది చూడవలసిన పని లేదు. భూములకు సంబంధించిన చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది సర్. నేను నొక్కి చెప్పేది ఏమంటే యిచ్చిన డిక్లరేషన్ విషయంలో ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు 618 ఎకరాలు అని చెప్పారు. తరువాత 610 ఎకరాలని, ఆ తరువాత 310 ఎకరాలని చెప్పారు. ఇందులో వేరియేషన్ వచ్చింది. భారత సాక్ష్యాధార చట్టానికి సంబంధించి కన్‌ఫెషన్స్, అడ్మిషన్స్ ప్రూవ్ చేసుకోవలసిన అవసరం లేదు. నేను వివరాలు చెబుతాను తమ ద్వారా చెప్పదలచుకుంది ఏమంటే డిక్లరేషన్ 618 ఎకరాల నుండి 310 ఎకరాలకు వచ్చింది. 310 ఎకరాలకు వచ్చిన తరువాత కేవలం 10 ఎకరాల 11 గుంటలు మాత్రమే వీరి పేరుతో వుంది. ఒక అంశం గురించి చట్టం స్పష్టంగా చెబుతున్నప్పుడు వాస్తవిక విషయాలతో ముందుకు రావడం మంచిది తప్ప వాస్తవిక విషయాలు లేకుండా సెల్ఫ్ డిక్లరేషన్ గాని , సుమోటోగా మీరు సభ ముందుకు తెచ్చింది గాని, లేదా పత్రికల ద్వారా రిలీజ్ చేసింది గాని, వీటన్నింటిని చూస్తే ఇందులో నేరం వుందని ప్రాధమికంగా కనబడుతోంది. ఇప్పుడు ఎసైన్‌మెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి Andhra Pradesh Assignment Lands (Prohibition and Transfer) Act 1977 లో Section 3 is very clear. It should not be alienated on body's name. ఒకవేళ తీసుకుంటే, ఇందులో ఒక విషయం గమనించాలి. ఒక ఫెయిత్‌తో రిజిస్టర్డ్ డాక్యుమెంట్ వున్న తరువాత పర్‌ఛేజ్ చేయబడింది. ఒకవేళ గుడ్ ఫెయిత్‌తో పర్‌ఛేజ్ చేయబడినా మనం నిర్ణయించేది కాదు . It should be decided by the Court of Law. ఒక గుడ్ ఫెయిత్‌తో కొంటే ఎగ్జంప్లరీయా కాదా అనేది మనం డిసైడ్ చేసేది కాదు. మనం మరొకసారి ఆలోచించాలి. ల్యాండ్ సీలింగ్‌కి సంబంధించి డిక్లరేషన్ వున్న తరువాత ఏ రకంగా వుందనేది చూడాలి. ఈ డిక్లరేషన్ అన్ని భూములకు సంబంధించి వుందా అంటే లేదు. ఎలక్షన్స్‌కు ముందు సమర్పించిన ఎఫిడవిట్ పబ్లిక్ డాక్యుమెంట్. అది వారి ఒక్కరి సొత్తు కాదు, ఎలక్షన్ కమిషన్ ఇంటర్‌నెట్‌లో పెట్టింది. అందులో అందరి

వివరాలు వున్నాయి. ఆ రకమైన పబ్లిక్ డాక్యుమెంట్‌లో సప్రెషన్ ఆఫ్ ఫ్యాక్ట్స్ వున్నాయి. దయచేసి తమరు అర్థం చేసుకోవలసింది సప్రెషన్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అన్నప్పుడు totally 100 per cent it is an offence. Suppression of facts is an offence. ఎందుకంటే 'Who seeks equity must do equity' అంటుంది న్యాయశాస్త్రం . ' మాకు న్యాయం కావాలి అని ఎవరు అంటారో వారు న్యాయంగా వుండాలి' అని అంటుంది న్యాయశాస్త్రం . ఎవరైనా తమకు న్యాయం కావాలని కోరినప్పుడు ఇతరులకు అటువంటి న్యాయం పొందే అవకాశం యివ్వండని చెబుతున్నాను సర్. నేను ఏమి అంటున్నానంటే, ఇప్పుడైనా సరే , మీరు ఎప్పుడు ఎక్కడ ఏది చెప్పినా ఈరోజు వున్నటువంటి భూములకు సంబంధించి , మీరు వాటిని బయటకు తీయడానికి సిద్ధంగా వున్నారా, లేదా? మీరే కన్‌ఫెషన్ చేశారు. కన్‌ఫెషన్ కాదు, పబ్లిక్ రిప్రెజెంటేటివ్స్ ఆఫ్ ది పీపుల్స్ యాక్ట్ 1950 వుంది సర్. అందులో It is very clear Sir.

మ.12.00

"Section 75(a) - Declaration of Assets and Liabilities and the Schedule of the Constitution for taking the oath on the Floor of Houses of Parliament - Furnishing of information relating to" It is clearly mentioned in the Constitution of India. మనం రాజ్యాంగం మీద ప్రమాణం చేసాము. రాజ్యాంగం మీద ప్రమాణం చేసినపుడు మనం ఇచ్చే వాస్తవాలు వాస్తవాలుగా వుండాలి. పోనీ కనీసం వాస్తవాలకు దగ్గరగానైనా వుండాలి. ముఖ్యమంత్రి గారు డిక్లేర్ చేసిన సర్వే నెంబర్లు ఎక్కడా లేనే లేవు. పోనీ ఏదైనా కంపెనీ పేరుతో వుందా అంటే, ఏ కంపెనీ పేరు మీదా లేదు. అదే రకంగా భారత సాక్ష్యాధార చట్టం క్లియర్‌గా ఒక అంశాన్ని చెబుతోంది. వారు మీడియా ముందు చెప్పారు, ఎలక్ట్రానిక్ మీడియా ముందు చెప్పారు - Proof of facts by oral evidence. ఇక్కడ ఓరల్ ఎవిడెన్స్ వారి దగ్గరే వుంది. Section 58 of Indian Evidence Act says, "The facts admitted need not be proved."

వారే కన్‌ఫెస్ చేసారు, వారే ఒప్పుకున్నారు. ఇందులో ప్రాథమికంగా నేరం కనిపిస్తోంది. ఇది ఎవరో చెప్పింది కాదు, వారే చెప్పారు. భూములు సీలింగ్‌కు మించి వున్నాయా లేక అంత కంటే తక్కువగా వున్నాయా అనేది ముందు వారు ఇచ్చిన కన్‌ఫెషన్‌కూ, తరువాత వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కూ సంబంధం లేకుండా వుంది. ఈ రోజు వున్న పరిస్థితులలో భూమి ఎవరి దగ్గర వున్నా, ఏ రకంగా వున్నా బయటకు తీయాలి కాని దాచి పెట్టకూడదు. కాని ఆ విధంగా దాచి పెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదని ప్రభుత్వమే చెబుతోంది. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కాని, అసైన్‌మెంట్ చట్టం కాని, ఫారెస్ట్ ల్యాండ్స్‌కు సంబంధించి కాని, ఎండోమెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి కాని, వారంతట వారే సబ్జక్ట్ ఓపెన్ చేసారు. వాటన్నిటి వివరాలూ ఇవ్వండి, అన్ని పార్టీల వారికి సంబంధించిన వివరాలనూ ఇవ్వండి, ఏ పార్టీనీ వదిలి పెట్టడానికి వీలు లేదు. అన్ని పార్టీలకు సంబంధించిన వారి భూములనూ బయట పెట్టాలి.

పార్టీలను అభివృద్ధి చేయడానికో, వ్యక్తిగతంగా వారి కుటుంబ సభ్యులను అభివృద్ధి చేయడానికో కాదు. మనమున్నది ప్రజలకు సేవ చేయడానికి, ప్రజా సంక్షేమమే మన అంతిమ లక్ష్యం కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు సంబంధించిన వారి వివరాలనూ బయటకు తీయండి. ఏ రకంగా చేసారు, కన్‌ఫెషన్ చేసారా, త్యాగాలు చేసారా అనేది కాదు. ఖచ్చితంగా చట్టాలకు సంబంధించి మీ కన్‌ఫెషన్స్, అడ్మిషన్స్ వాటికి అనుగుణంగా వున్నాయా అనేది చూడాలి. Clearly there is a prima facie case. పబ్లిక్ రిప్రజంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం అది వుంది.

ఇన్ని వున్నప్పటికీ, మేము అడిగేది ఒక్కటే. ఇవన్నీ రుజువు చేయాలంటే - that should be decided by the Court of Law. మేము ప్రాసిక్యూషన్‌కు డిమాండ్ చేస్తున్నాము. ప్రిలిమినరీ ఎవిడెన్స్ వున్నపుడు అసలు మొత్తం బయటకు రావాల్సిందే. మొత్తం వాస్తవాలన్నీ బయటకు రావాలంటే ప్రాసిక్యూషన్ జరగాల్సిందే. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఇందులో చాలా మంది వున్నారని చెబుతున్నారు. 90 మంది వ్యక్తుల దగ్గర 8000 ఎకరాలు వున్నట్లుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఒక పెద్ద పుస్తకాన్ని హైకోర్టుకు ఇచ్చారు. అందులో ఉషా కిరణ్ మూవీస్ పేరుతో 142 ఎకరరాలు, సంఘీ ఇండస్ట్రీస్ పేరుతో 120 ఎకరాలు, ఇంకా రెడ్డీ ల్యాబ్స్ వగైరా వగైరా వున్నాయి. మీరు వారందరికీ చెప్పండి, వారం రోజులలో కాని, నెల రోజులలో కాని, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి, ఆ టైమ్ లోపల ఎవరెవరికి ఎంతెంత భూములు ఎక్కడెక్కడ వున్నాయో స్వచ్ఛందంగా చెప్పాలి. లేకపోతే మిమ్మల్ని ప్రాసిక్యూట్ చేస్తామని చెప్పండి.

ముఖ్యమంత్రి గారు త్యాగం చేసారు, వారికి కూడా త్యాగం చేయడానికి ఒక అవకాశం ఇవ్వండి. వారు త్యాగం చేయకపోయినట్లయితే రెండు రకాలుగా శిక్షించవచ్చు. ఒకటి ఇచ్చిన టైమ్‌లోపల సరెండర్ చేయనందుకు శిక్షించండి. అట్లాగే గడువుకంటే ముందరే చట్టాన్ని అతిక్రమించినందుకు కూడా శిక్షించవచ్చు. ఇంకొక విషయం ఏమిటంట్లే 15 లక్షల ఎకరాల మిగులు భూమి మన రాష్ట్రంలో వుంది. 10 లక్షల ఎకరాలు ఇక్కడ పంచిన స్ఫూర్తితో అధికారంలోకి వచ్చిన తరువాత బెంగాల్‌లో 12 లక్షల ఎకరాలు పంచారు. ఈ రోజు వరకూ వారు అధికారంలో వున్నారంటే, మేజర్ ఫ్యాక్టర్ అదొకటే. ఆ రకంగా భూములను పంచడం వల్ల పేదవారికి కొనుగోలు శక్తి పెరుగుతుంది, వారికి ఆదాయం సమకూరుతుంది, పారిశ్రామికోత్పత్తి పెరుగుతుంది, వారి జీవన విధానాలలో మార్పులు వస్తాయి. సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు ఎట్లా వెలికి తీస్తారో, ఎట్లా మానిటర్ చేస్తారో నిర్ణయించుకుని ఒక టైమ్ బౌండ్‌గా ఆ పని చేయాలి.

ఇప్పుడు వున్న పరిస్థితులలో సామాజికంగా అణగత్రొక్కబడిన వర్గాలు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఎంతోమంది వున్నారు. ఈ దేశంలో భూమి గురించి తెలియని వారు చాలా మంది వుండగా, భూమిని అధిక సంఖ్యలో కొంతమంది చేతులలో పెట్టుకుని వాడుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు చట్టానికి అతీతులా ? కాదు. అతీతులైతే చెప్పండి. పార్లమెంట్‌లో ప్రాఫిటబుల్ పోస్టులకు సంబంధించి మనం రాజ్యాంగాన్ని సవరించుకున్నాము. ఆ రకంగా ఎస్కేప్ అవడానికి అవకాశం వుంటే చేయండి. ప్రైమాఫసీగా ఇందులో సాక్ష్యం వుంది. సామాజిక వర్గాల వారు అల్లాడుతున్న పరిస్థితి వుంది. భూస్వాముల చేతులలో ఇరుక్కుపోయిన భూములను బయటకు తీసుకురావడానికి ప్రయత్నం చేయండి.

అణగారిన వర్గాల వారు ఈ హౌజ్‌లోకి ఎంతమంది వచ్చారు ? అంబేద్కర్ గారి పుణ్యమా అని ఎస్.సి., ఎస్.టి.లు కొంత మందైతే వచ్చారు కాని, బి.సి.లు ఎంతమంది వచ్చారు ? మన జనాభాలో 50 శాతం మంది వారే వున్నారు. అనేకమైన దుర్మార్గమైన శక్తులను ఎదుర్కొని ఇక్కడకు రావడం ఎవరికి సాధ్యమవుతుంది ? ఎవరు మాట్లాడితే వారి మీద బురద చల్లే కార్యక్రమం పెట్టకండి. మీ దగ్గర ప్రాథమిక ఆధారాలు వున్నాయి. విచారణకు సిద్ధం కండి. ఏ పార్టీకి చెందిన వారికైనా ఈ తరహా భూములు వున్నట్లయితే, వాటిని బయటకు తీసుకు వచ్చే ప్రయత్నం చేయండి.

మనం నిన్నా, మొన్నా ఈ రోజు కూడా ఎడ్జర్నమెంట్ మోషన్లు ఇచ్చాము. నాకు తెలిసిన ఒక విషయం చెబుతాను. కబడ్డీ ఆడుతున్నారు. అటు ఏడుగురు, ఇటు ఏడుగురూ వున్నారు, రిఫరీస్ చూస్తున్నారు. ఒకడు కూత మొదలు పెట్టి లైన్ దాటి వెళ్లాడు. వారిని కొట్టినా, కొట్టకపోయినా, సెల్ఫ్ అవుట్ అయిపోతాడు. సెల్ఫ్ అవుట్ అయిన తరువాత రిఫరీస్ మన వాళ్లు అయినప్పటికీ వారు అవుట్ కాలేదని చెప్పలేరు. ఎవరెవరి దగ్గర భూములు ఎట్లా వున్నాయో మీరు బయటకు తీసుకు రావాలంటే, మీరు మంచి ప్లేయర్‌లాగ మీరు ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కొంటూనే ఇతరుల వివరాలన్నీ బయటకు తీసుకువచ్చి మంచి క్యాప్టెన్‌గా వుండాలని, పేదలకు భూములు ఇవ్వడానిముందుకు రావాలని నేను కోరుతున్నాను.

చట్టాన్ని అందరం గౌరవించాలి. సప్రెషన్ ఆఫ్ ఫ్యాక్ట్స్ చాలా నేరం, రాంగ్ డిక్లరేషన్ కూడా చాలా నేరం. ఎవరినీ వదిలి పెట్టడానికి వీలు లేదు. చట్టం ముందు అందరూ సమానులే. శిక్షార్హులైన వారందరినీ శిక్షించాలి. చాలా మంది ముఖ్యమంత్రి గారి భూములను బయటకు తీసుకువస్తున్నామని అనుకుంటున్నారు. కాని ఇక్కడ సబ్జక్ట్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి భూములు కావు. భూమి అనేటటువంటిది కమ్యూనిస్టు పార్టీకి ఒక స్పిరిట్ లాంటిది. భూమి కోసం ప్రాణాలను అర్పిస్తాము కాని, ఒకరికి వత్తాసు పలికేది లేదు.

కమ్యూనిస్టు పార్టీ కోరుకునేది ఏమిటంటే, ఈ ఫాక్ట్స్ వున్నాయి, ఈ చట్టాలను ఉల్లంఘించినట్లుగా ప్రాథమిక ఆధారాలు వున్నాయి. మీరు ఎట్లా ప్రాసిక్యూషన్ ఫేస్ చేస్తారు ? ముఖ్యమంత్రి గారు వివరాలు ఇవ్వాలి. ఇంతకు ముందు నేను చెప్పిన పేర్లు, రామోజీ రావు కాని, సంఘీ కాని, – పేర్లతో నాకు నిమిత్తం లేదు. వారు సరెండర్ చేయడానికి టైమ్ ఇవ్వండి. ఈ రాష్ట్రంలో చాలా మంది భూములు దాచుకుని వున్నారు. వారినందరినీ బయటకు తీసి, ఖచ్చితమైన పద్ధతిలో ఒక బిల్ పెట్టండి. ఆ ప్రకారంగా వారినందరినీ ప్రాసిక్యూట్ చేద్దాము. మనం ఆర్గనైజ్డ్ క్రైమ్స్ యాక్ట్‌ను ఇక్కడ పాస్ చేసిన రోజున తమరు కూడా ఇటువైపున వున్నారు. ఈ భూములను బయటకు తీసుకు రావడానికి ఏమి చేస్తారు? మా దగ్గర ఒక మాట వుంది, మేయబోయి మెడకు వేసుకున్నావు అంటారు.

మ.12.10

ఈ ఉచ్చు వారికి పడింది అనడం కాదు, ఈ భూ సంస్కరణల ఉచ్చు ఎలా బయటకు తీస్తారు. పాలకులు ఉచ్చులో పడ్డారు. ఇప్పటివరకూ దానిని సప్రెస్ చేశారు. తగిన విధంగా బయటకు తీసి చేయాలని దానికి సంబంధించి మా డిమాండ్ ఒకటే. ప్రాసిక్యూషన్‌ని ఎదుర్కోవాలి. అందరిని ప్రాసిక్యూట్ చేయాలి. వారికి గడువు ఇవ్వ్వలసిన అవసరం ఉంది. ఎవరు ఏ రాజకీయపార్టీ వారయినా, అధికారంలో ఉన్న వారయినా దీనిలో లాగవలసిన అవసరం ఉంది. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా రెవ్యూ చేయడం కోసం మానిటరింగ్ కమిటిని వేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా విజయ రామారావులాంటి ఒక మిత్రుడిని దీనిలోకి లాగడం బాగా లేదు. నేను ఇంతకుముందే చెప్పాను. దళితులు ఎక్కడో ఒక దగ్గర మచ్చుకు అగుపడతారు. అయినా కూడా మనం ఓర్వలేనట్లుగా మందికి అగుపడదు. అన్ని వర్గాలను సమదృష్టితో చూడాలి. దోపిడీ వర్గాలు ఏ మతంలో ఉన్నా, ఏ కులంలో ఉన్నా బయటకు లాగాలి నైతిక విలువలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఉందని తెలుపుతూ, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః నోముల నర్సింహయ్యగారు మా కమిటి గురించి ప్రస్తావించారు. వారు చక్కగా మాట్లాడుతున్నారు, కాబట్టి నేను మధ్యలో ఇంటరప్ట్ కాకూడదనే వారిది అయిన తరువాత తమరి అనుమతితో మాట్లాడాలనుకున్నాను. ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఒక మంచి కమిటీ వేశారు. అనుభవం కలిగిన అధికారులతో, సాంఘికంగా తెలిసిన పెద్దలతో వేసిన దానిలో నన్ను అధ్యక్షులుగా పెట్టడం జరిగింది. అది ఎక్కడుందో, ఏమి చేసిందో అన్నారు. మేము కొన్ని జిల్లాల్లో పర్యటన చేశాము. అనేక సమావేశాలు జరిపాము. మా కమిటి సభ్యులే కాకుండా, కమీషనర్, రాజుగారే కాకుండా మంచి అధికారులే కాకుండా బయట ఉన్న ఇతర భావాలు కలిగిన సాంఘిక కార్యకర్తలతో నాయకులతో చర్చించి ఒక రిపోర్ట్ తయారుచేయడం జరిగింది. త్వరలో గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆ రిపోర్ట్‌ను మేము సబ్మిట్ చేయాలనే ఒక నిర్ణయం తీసుకున్నాము. తప్పకుండా సదరు రిపోర్ట్‌ని పెట్టి ముఖ్యమంత్రిగారు ఏ ఉద్దేశ్యంతో ఆ కమిటి వేశారో , ఈ రోజు ఏమి మంచి జరుగుతుందో ఆ విధంగా ఉదాహరణ చూసినట్లయితే ఆదర్శవంతమైన, మార్గదర్శకమైన నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. అటువంటి నిర్ణయాలు చాలా మంది తీసుకోవాలనే కమిటి వేయడం జరిగింది. చక్కటి రిపోర్ట్ తయారుచేశాము. త్వరలో ముఖ్యమంత్రిగారికి సదరు రిపోర్ట్ సబ్మిట్ చేస్తామని తెలియచేస్తున్నాను. మేము ఎక్కడికీ పోలేదు, ఏమీ చేయలేదని అనుకోకూడదు. సుదీర్ఘంగా చర్చించాము, ఆలోచించామని నోముల నర్సింహయ్యగారికి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః పెద్దలు రంగారావుగారికి తమ ద్వారా చెప్పేదేమంటే, ఎక్కడా, పేపర్ మీద కూడా అగుపడలేదు. దీనికి సంబంధించి మేము వేసినవి ఎన్ని ప్రశ్నలు ఉన్నాయో పరిశీలించమనండి. ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. రెండున్నర సంవత్సరాలు అయింది. మంత్రిగారు ఇప్పుడు ఇద్దామనుకున్నారు. రేపు బడ్జట్‌కి దాదాపు మూడు సంవత్సరాలు అవుతుంది. ఇక అటూ ఇటూ ఆఖరి సంవత్సరం మా గురించి వారి గురించి చూసుకోవలసిన సమస్య. మధ్యలో మిగిలింది ఒకే ఒక సంవత్సరం. భూసమారాధన అన్నారు. 15 లక్షల ఎకరాలు ఎక్కడ ఉంది? ఎన్ని కోర్ట్‌లలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏ జీ.పి.లతో, ఏ కలెక్టర్లతో ఎక్కడ సిద్ధం అయ్యారో ఆ విషయం చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావుః చాలా జిల్లాలకు వెళ్లాము. అధికారులతో చర్చించాము. కొన్ని జిల్లాల్లో భూ పంపిణీ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నాము. అది కూడా చాలా ముఖ్యమైన జిల్లాల్లో పాల్గొన్నాము. దాదాపు నాలుగున్నర ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచిపెట్టాము. లేదనడం న్యాయం కాదు.

శ్రీ జి. దేముడు (చింతపల్లి)ః ఈ భూ గరిష్ట పరిమితి చట్టానికి సంబంధించి నిన్నటి నుండి చర్చ జరుపుతున్నందుకు నేను ఆనందిస్తున్నాను. ఎందుకంటే, ఈ భూగరిష్ట పరిమితి చట్టం పెట్టాలనీ, ఎవరి దగ్గర మిగులు భూములు ఉన్నాయో అవి తీసుకొని పేదలకు పంచాలని ఈ దేశంలో, రాష్ట్రంలో కమ్యూనిస్ట్‌లు ఎప్పటి నుండో పోరాటం చేస్తున్నారు. ఈ హౌజ్‌లో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ చట్టం గురించి చర్చకు వచ్చింది. తమరికీ తెలుసు. గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు ఈ పక్షంలో అప్పుడు ఉన్నారు. విఠల్‌రెడ్డిగారూ ఉన్నారు. దీనిని తూ.చ. తప్పక అమలుపరచాలని గత ప్రభుత్వాన్ని కోరితే ఆ ప్రభుత్వం ఎంత వరకూ చేసిందో మనందరికి తెలుసు. ఈ రోజు మిగులు భూమి ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు స్వయంగా ముందుకు వచ్చారు. కాబట్టి దానికిగాను నేను ముందుగా అభినందిస్తున్నాను. ఈ భూస్వాములు, మఖాసదారులు, జాగీర్ధారులు, ముఠాదారుల వద్ద ఉన్న మిగులు భూమిని తీసుకొని పేదలకు, దళితులకు

ఇవ్వమని ఎప్పటి నుండో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం చేస్తున్న విషయం రాష్ట్రంలో, దేశంలో అందరికి తెలిసిన విషయమే. ఈ భూమి కోసం పోరాటం చేసినది కమ్యూనిస్ట్ పార్టీనే. ఈ సమయంలో ఈ చర్చ వచ్చింది. ఇప్పుడు ఈ భూములను పంచడానికి శ్రీకారం చుడుతున్నారంటే దానికి నేను సంతోషిస్తున్నాను. నిన్న జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. కమ్యూనిస్ట్‌వారు చేయని పని ముఖ్యమంత్రిగారు చేశారన్నారు. దానికిగాను మేము హర్షిస్తున్నాము. జీవన్‌రెడ్డిగారికి తమ ద్వారా ఒక మాట. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అయింది శాసనసభ ఏర్పడి 50 సంవత్సరాలు అయింది. ఇక్కడ మేము కమ్యూనిస్ట్‌లం భూస్వాములు, జమిందార్లు, జాగీర్ధారులు ఎవరికి ఎక్సెస్ భూమి ఉందో అది పంచమని పోరాటం చేస్తున్నాము, పట్టాలు ఇవ్వడం ప్రభుత్వ పని. ఈ 50 సంవత్సరాలు రాష్ట్రాన్ని, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీవారు పరిపాలించారు. మిగులు భూమినంతా వారు సేకరించి అప్పుడు పంచినట్లయితే ఎవరి పాలనలో వారు పంచినా మాకు ఈ పోరాటం, లాఠీ ఛార్జ్, ఎండలో పోలీసులతో ఈడ్చించుకోవడాలు ఉండేవి కావు. ప్రభుత్వం వారిది, మాది కాదు. మేము రూల్స్ చేయలేదు కాబట్టి రాజశేఖరరెడ్డిగారు చేసిన పని మేము చేయలేము. మేము పోరాటం మాత్రమే చేస్తాము. రూలింగ్‌లో ఉన్న వారు అప్పచెప్పాలి. రూలింగ్‌పార్టీవారు భూస్వాముల పట్ల కొమ్ముకాస్తే న్యాయం ఉండదు. ఈ చట్టం వచ్చి 30 సంవత్సరాలు అయింది. ముఖ్యమంత్రిగారు ముందుగా భూమి ఇస్తున్నానని చెప్పారు. మంచిది.

( కాంగ్రెస్ పార్టీ వైపు నుండి చప్పట్లు )

ముఖ్యమంత్రిగారు ఒక్కరే చాలదు. మంత్రులు, ఇంతకుముందు ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు, ఎం.ఎల్.ఏలు, మాజీ ఎం.ఎల్.ఏలు, భూస్వాములు అందరూ, ఎవరి దగ్గర భూమి ఉందో వారంతా భూమిని ఇవ్వాలి. బడా వ్యాపారస్థుల వద్ద భూమి ఉంది. వీరంతా ఇన్‌కమ్ ట్యాక్స్ ఎగ్గొట్టడం కోసం డబ్బునంతా వ్యవసాయ క్షేత్రంలో పెట్టి వేలాది ఎకరాలు వ్యవసాయం చేస్తున్నారు. అటువంటి భూములను తీసుకొని పంచాలి. రియల్ ఎస్టేటర్స్‌కి, మల్టీ నేషనల్ కంపెనీలకు ఇవ్వకూడదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ భూములను పేదలకు పంచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అటవి బంజర్లు, ఎసైండ్ భూములను, గడ్డా పోరంబోకుల వ్యవస్థకు సంబంధించిన మొదలైన భూములన్నింటిని మా పార్టీ అంచనా ప్రకారంగా ఈ రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల భూమి ఉందని ఒక అంచనా. ఒక కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పేదవారికి ఇస్తే 20 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే అవకాశం ఉంది. ఇటువంటి భూములను సేకరించి పేదలకు ఇస్తే సంతోషించేది కమ్యూనిస్ట్ పార్టీనేఅని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ భూములన్నింటిని ఒక సిస్టం ద్వారా పంచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.20

వడ్డీ మాఫీ చేస్తామని రాయితీ ఇస్తున్నాము. అలాగే, ఈ భూములు, అదనపు భూములు కొంత మంది కలిగి ఉన్నారు. ఈ అదనపు భూములను కలిగి ఉన్న వారు, వారంతట వారే ప్రభుత్వానికి ఒక గడువు తేదీలోపు అప్పగిస్తే, చట్ట ప్రకారంగా విధించాల్సిన శిక్ష పడకుండా చేస్తామని చెప్పి, స్వాధీనం చేసుకొంటే మంచిదన్నది నా ఉద్దేశ్యం. పెట్టిన గడువులోపు కూడా వారు భూములను స్వాధీన పరచకపోతే వారిపై కఠినమైన శిక్ష విధించాలి. జిల్లా, మండల, రాష్ట్ర లెవెల్‌గా అన్ని పార్టీల వారిని ఇన్‌వాల్వ్ చేసి చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మిగులు పంచాల్సినదిగా మా పార్టీ పోరాటాలు చేస్తోంది. మా కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 19వ తేదీ నుండి పోరాటం చేస్తుంది. వీరు ఇవ్వకపోతే, ఎవరి దగ్గరైతే మిగులు భూములు ఉన్నాయో, వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకొని, పేద వారికి, భూమి లేని వారికి మేము స్వాధీనం చేయడానికి

సిద్ధంగా ఉన్నాము. అప్పుడు ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందా, లేక భూస్వాముల, బలవంతుల పక్షాన ఉంటుందో తేల్చుకోవాలి. భూములు ఎక్కడ ఉన్నాయో మేము చూపిస్తాము. పేద వారు, భూమి లేని వాళ్లని కూడా మేము చూపిస్తాము. కాబట్టి, ప్రభుత్వం ముందుకు వచ్చి, పేదల పక్షాన నిలబడి, భూములను పంచాలని కోరుతున్నాను. ప్రభుత్వం కూడా మా పక్షాన ఉండి, భుమి లేని పేదలకు ఈ భూములు ఇవ్వాలి. ఈ భూ పరిమితి చట్టాన్ని అమలు చేయాలని ఎన్నో పోరాటాలు చేసి చాలా మంది అమరులయ్యారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. మిగులు భూముల విషయంలో నేడు ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి గారు తన దగ్గర ఉన్న భూముల విషయం ప్రకటించారు. మిగిలిన వారు కూడా భూములను స్వచ్ఛందంగా బయట పెట్టి, ప్రభుత్వానికి హ్యాండోవర్ చేసి, పేద ప్రజలకు, నిజమైన పేదలకు ఈభూములను ప్రభుత్వం ద్వారా అందించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్) :- అధ్యక్షా, చరిత్రలో త్యాగాలు చేసిన వారు అనేక మంది మహానుభావులు ఉన్నారు. త్యాగాల్లోకెల్ల, దానాల్లోకెల్ల భూ దానం పెద్ద దానం. మనిషి తన మరణానంతరం తన శరీరావయవములను దానం చేసిన ప్పుడు, దాన్ని గొప్ప దానంగా చూస్తాము. అలాగే సర్వ సంపదలకు నిలయమైన భూమి ఒక స్టేటస్ సింబల్‌గా ఉంటుంది. అనేక సందర్భాల్లో సెంటు భూమి గురించి ఎన్నో తగాదాలు ఈనాడు జరిగాయి. కారణం ఈ ల్యాండ్ యొక్క స్టేటస్ అని తెలియజేస్తున్నాను. భారతదేశంలో ల్యాండ్‌కి ఒక గొప్ప స్టేటస్ ఉంది. అటువంటి దేశంలో, ఈ భూమిని త్యాగం చేయడం చరిత్రలో ఒక గొప్ప సంఘటనగా పేర్కొంటున్నాను. ఈ సంఘటనలో, మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేసినట్లు, యావత్ భారతదేశంలో, అధికారంలో ఉన్న ఏ పార్టీ ముఖ్యమంత్రి గానీ, మంత్రి గాని, తన దగ్గర ఉన్న భూమిని ఎక్కడా పంపిణీ చేయడం జరగలేదు. ఇక్కడ మనం స్మరించుకోవాల్సింది కమ్యూనిస్టు యోధుడు పుచ్చల పల్లి సుందరయ్య గారు, తరిమళ నాగిరెడ్డి గారు, వినోభాభావేగారు కూడా ఈ కోవకు చెందిన వారే అని మనవి చేస్తున్నాను. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే, రాజశేఖరరెడ్డి గారు భూమిని సరెండర్ చేస్తే, దాన్ని అన్ని పక్షాల వారు, ముఖ్యంగా రైతు సోదరులు అప్రీషియేట్ చేయకపోగా, మరింత భూమిని ఈ రాష్ట్రంలో ఉన్న చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్ల, మున్నూరు, ముతరాజ, బెస్త, గౌడ, హరిజన, గిరిజన ముస్లీమ్, మైనారిటి క్రిస్టియన్ సోదరుల గురించి పంపిణీ చేయడానికి ప్రభుత్వంపై మరింత వత్తిడి చేయకపోగా, వారిపై విమర్శ చేయడం శోచనీయమని తెలియజేస్తున్నాను. History doesn't make man, man make history i.e., Y.S.R. అని తెలియజేస్తున్నాను. వై.ఎస్.ఆర్. గారి చర్య ఈ 294 మంది శాసనసభ్యులు, దాదాపుగా 370మంది మాజీ శాసనసభ్యులు, వీరందరూ కూడా భూర్జువాలు, భూస్వాములు, ఇండస్ట్రియలిస్టులు ఈ భూదానం కోసం ఎవరైనా సిద్ధపడతారా అని అడుగుతున్నాను. వై.ఎస్.ఆర్ గారి చర్యను సవాలుగా ఎవరైనా స్వీకరిస్తారా అని అడుగుతున్నాను. అందరూ కలసి రండి, కదలి రండి, భూమి లేని నిరుపేదల గురించి భూమి అనే స్టేటస్‌ని కలిపిద్దామని తెలియజేస్తున్నాను. రాజకీయమంటే కేవలం అధకారపక్షం, ప్రతిపక్షం యొక్క ద్విముఖపోరాటం కాదు. రాజకీయమంటే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మసలుకోవాలి. ఆ ప్రజాభిప్రాయం యొక్క ముఖాన్ని తొలగిపోకుండా దాన్ని తగిలించుకొని ఆ విధంగా, ప్రజల విషయకంగా మనందరం కలిసి పనిచేయాలి. ఈ విషయంలో లక్షల, కోట్లా మంది కళ్లు చూస్తున్నాయని గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా భూముల అప్పగింత విషయంలో, కేవలం ఒక అధికార పార్టీ పై అసత్య ఆరోపణ చేయడం కాదు. మరొక కోణం నుండి చూడాలని ప్రతిపక్ష నాయకులకు గుర్తు చేస్తున్నాను. ఇటువంటి ప్రజాభిప్రాయ కోణం నుండి చూస్తే వై.ఎస్.ఆర్. గారి చర్య నిజంగా ఆశాజనకంగా ఉందా లేదా అని యావత్ రాష్ట్ర ప్రజలను

అడుగుతున్నాను. రొటీన్‌గా, మరి దీనికి ఒక భిన్నంగా కాకుండా, ఒక తాజాదనంగా ఉంటుంది. రాజశేఖరరెడ్డి గారు థర్డ్ పార్టీద్వారా కొన్నటువంటి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ సరెండర్ చేస్తే ఇంత రాద్ధాంతం చేయాలా. ఒకసారి ఆలోచించండి. వై.ఎస్.ఆర్. గారి ప్రతిష్ట ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, యావత్ భారతదేశంలో ఇటీవల కాలంలో ఏ ఒక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రముఖుడెవ్వరూ చేయని అరుదైన చర్య, అసాధారణ చర్య. ఈ భూ దానం చేసి ఓర్వలేక అసూయతో అక్కసుతో వై.ఎస్.అర్ గారిపై ఆరోపణలు చేయడం చూస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది. ఆరోపణలు చేసేవారు ఒక్కసారి తమ వీపు గురించి కూడ ఆ ఆలోచించాలని కోరుతున్నాను.

ముఖ్యంగా, 9 సంవత్సరాల తెలుగుదేశం హయాంలో ఒక గుంట భూమి పంపిణీ చేయాలేని ఆ పార్టీ, ఈ రోజు ఈ ప్రభుత్వం వై.ఎస్.ఆర్. గారి ప్రభుత్వం, సోనియాగాంధీ గారి ఆధీనంలో ఉన్న యు.పి.ఏ. ప్రభుత్వం ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో ఇప్పటికే ముడు ధపాలుగా భూమిని పేదలకు పంపిణీ చేసింది. ఆ ఘనత కాంగ్రేస్ పార్టీకి, వై.ఎస్.ఆర్. గారికే దక్కుతుంది. ఈ భూములను పంచడం వల్ల పేద వర్గాల వారికి కొనుగోలుచేసే శక్తి పెరిగి, వారి ఆర్థిక జీవన ప్రమాణ స్థాయి పెరిగే అవకాశం ఉంటుంది. అందుకోసం వై.ఎస్.ఆర్. గారికి, ఈ ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. భూములు ఎవరి దగ్గర ఉన్నాయో వాటి నిమిత్తం రెండు, మూడు మాసాల సమయాన్ని ఇచ్చి, ఆ తరువాత ప్రభుత్వం చేసే ఏ చర్యనైనా మనందరం స్వాగతిద్దామని తెలియజేస్తున్నాను. ఈ చర్యను మనందరం అందరూ హర్షించాలని మరో మారు విజ్ఞప్తి చేస్తున్నాను. వీరి చర్యవల్ల భూములు, అంటే మిగులు భూములను ప్రభుత్వానికి తిరిగి ఇవ్వడం కూడా సాధ్యమేనని మరోమారు గుర్తు చేసినటువంటి మన రాజశేఖరరెడ్డి గారి చర్యను హర్షిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) :- అధ్యక్షా, ఇది పత్రికలద్వారానో, ప్రతిపక్షాల ద్వారానో చేసిన ఆరోపణలు, లేకపోతే సృష్టించిన సమస్య ద్వారానో నేడు ఈ చర్చ జరగడం లేదు. ఈ చర్చ ఈ రాష్ట్ర అధినేతగా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వారు స్వయంగా ప్రకటించిన సమస్య ఆధారంగా, ఈ రోజు ఈ శాసనసభలో చర్చ జరుగుతున్నది.

మ. 12.30

మీరు సమస్యను సృష్టించి దాని మీద చర్చ జరుగుతున్నప్పుడు దానిని వదలి పెట్టి మీరు ప్రతి పక్షాల మీద బురదజల్లడం అనే కార్యక్రమం చేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, ప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించకపోయినా ఈ రోజు ప్రతి ఇంట్లోనూ, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి గ్రామంలోనూ ఈ భూముల సమస్య మీద చర్చ జరుగుతున్న విషయాన్ని మీరు గుర్తించి, ఆ విషయమై ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అంతేగానీ, ఈ విధంగా మీరు ఇక్కడ ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయవచ్చు. కానీ ప్రజల వద్దకు , ప్రతి ఇంటికీ వెళ్లి మీరు ఆరోపణలు చేయలేరు. ప్రజలు ఇప్పటికే ఈ భూములకు సంబంధించిన విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చారు. దానిని మీరు గుర్తు పెట్టుకోవాలి.

ఈ రోజు మన రాష్ట్రంలో దశాబ్దాల తరబడి భూమి ప్రధాన సమస్య. ప్రజలలో చైతన్యం ఏర్పడి, అనేక మైన ఉద్యమాలు జరిగిన చరిత్ర కల దేశం మనది. దున్నేవాడిదే భూమి. అందుకు అనేక ఉద్యమాలు జరిగిన చరిత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఉంది . ఈ రోజు భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో ప్రజలలో ఈ విషయంలో....

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ దున్నే వాడిదే భూమి అంటున్నారు. కాని వారి స్లోగన్ అది కాదు. దున్నగలిగే వాడిదే భూమి అనే స్టాండు ఉంది. మరి వారి స్టాండు ఏది? చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను చాలా వాస్తవాలు చెప్పాను. ఈ రోజు మీరు ట్రాక్టరు పెట్టి దున్నించుకోకూడదని అన్నారు. ఎవరైతే పేదవారు తమ రక్తాన్ని చెమటగా మార్చి, ఈ రోజు బడుగు బలహీన వర్గాల, హరిజన, గిరిజన పేద ప్రజలు ఎవరైతే ఉంటారో వారికి ఈ భూమి ఇవ్వాలని ఉంది. ఈ కౌలు దార్లు వందల ఎకరాల భూమిని వాళ్ల వద్ద పెట్టుకుని పేద వాళ్లకు పంపిణీ చేస్తున్నామనే దగాకోరు చట్టాలు ఏవైతే ఉన్నాయో ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ వందల ఎకరాల భూమి తమ వద్ద ఏ రకంగా పెట్టుకున్నారు? ఏ రకమైన చట్టం చేయాలి? దున్నగలిగే ప్రతి పేదవాడికి భూమి ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఆ విషయాన్ని రెవిన్యూ మంత్రి గారు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు భూముల రేట్లు పెరిగాయి. మన రాష్ట్రంలోనే కాదు అనేక రాష్ట్రాలలో భూముల రేట్లు పెరిగాయి. దానితో భూములకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ విధంగా ఈ అసెంబ్లీలో చర్చ జరుగుతున్నదనే విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి.

అసలు ఈ సమస్య ఎక్కడ వచ్చింది అధ్యక్షా? ఎవరు ప్రకటించారు? ఈ సమస్య గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర రెడ్డి గారు ఈ చర్చకు శ్రీకారం చుట్టారు. నా దగ్గర భూమి ఉందని, 618 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వానికి ఇస్తున్నామని వారు చెప్పడంతో ఈ సమస్య పై చర్చ వచ్చింది తప్ప , ఈ రోజు పత్రికలలో రాయడం వల్లనో, ప్రతిపక్ష నాయకులు అనడం వల్లనో రాలేదు. ఇంకా ఎవరో ఆరోపణలు చేస్తే ఈ విషయంపై ఇక్కడ చర్చకు ఉపక్రమించ లేదు. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వం గానీ, ప్రభుత్వంలోని శాసన సభ్యులు గాని, మంత్రులు గాని దీనిని గుర్తించవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అనేకసార్లు ఎమ్మెల్యే గాను, అనేక సంవత్సరాలు మంత్రివర్గంలోను పార్లమెంటు సభ్యులు గాను పని చేశారు.

డా. వై.ఎస్. రాజ శేఖర రెడ్డి : గౌరవనీయులు కిషన్ రెడ్డి గారు సమస్యను తెచ్చింది ఈ ల్యాండు సరెండర్ చేసి అంటున్నారు. అంటే ఆయన ఉద్దేశ్యం తెలిసి కూడా అలాగే దాచుకుని ఉంటే సమస్య లేదనా? సర్వేజనా స్సుఖినో భవంతు అంటారా మీరేమైనా?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఎందుకు చెప్పానంటే, జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ సమస్య వదిలిపెట్టి, విజయ రామారావు గారో లేకపోతే ఇంకొకరో రాజేశ్వర రావు గారి సంగతో చెప్పారు. ఎవరు మాట్లాడితే వారిపై బురద జల్లడం చేశారు. ఇది వారిని గురించి కాదు. నేను చెప్పడం ఏమిటంటే, విజయ రామారావు గారు చేసిన ఆరోపణ పైన ఈ సభలో చర్చ జరగడం లేదు. రాజేశ్వర రావు గారు చేసిన ఆరోపణ మీద చర్చ జరగడం లేదు. మీ అంతట మీరు దీనిని ఇనీషియేట్ చేశారని మాత్రమే చెప్పడం కోసం చెబుతున్నాను. నేను ఇంతకు ముందు చెప్పినట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎమ్మెల్యేగా ఎం.పీ.గా రాష్ట్ర ముఖ్యమంత్రి సభ్యుడిగా, ప్రతిపక్షనాయకుడిగా ఈ రోజు అతిపెద్ద స్ట్రాటజీ కలిగిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడిగా ఈ రాష్ట్రానికి అధినేతగా ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలుగా పని చేస్తున్నారు. వారు రాజ్యాంగ బద్ధుడనై ఉంటానని ప్రమాణం చేసి, అనేకసార్లు చేసి, ఈ రోజు ఈ విధంగా భూములను చట్ట

విరుద్ధంగా ఏ విధంగా పెట్టుకున్నారు? భూ గరిష్ట పరిమితిని ఇందిరాగాంధీ గారు ప్రవేశపెట్టారు. ఆమె పేద ప్రజలకు ఇవ్వవలసిన భూ విధానాన్ని ఈ రోజు వీరు ఏ విధంగా చేస్తున్నారు? రాజశేఖర రెడ్డి గారు రైతు రాజ్యం ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో తెస్తానని అన్నారు. నిజంగానే ఆ రాష్ట్రం వస్తుందని అనుకున్నాము. కాని, ఈ రోజు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన ఈ భూ గరిష్ట పరిమితి చట్టం, భూ సంస్కరణలు ఈ రాష్ట్రంలో ఏ రకంగా తూట్లు పొడిచారన్నది మీరు తెలుసుకోవాలి. మీ పార్టీ నాయకులు ఈ భూ సంస్కరణలకు ఏ విధంగా తూట్లు పొడిచారో అన్న దానికి ముఖ్యమంత్రి గారి కుటుంబమే సాక్ష్యమని నేను చెబుతున్నాను.

ఈ రోజు చాలామంది బయట, లోపల కూడ వారిని వినోభాభావే అని చెప్పారు. నేను వినోభాభావేని చూడలేదు. నేను చాలా చిన్నవాడిని . నేను ఉద్యమంలో పాల్గొన లేదు. తర్వాత వచ్చిన వాడిని. కాని, ఆయన గురించి చదివేను అధ్యక్షా. వారు ఏ విధంగా ఈ దేశంలో భూముల విషయంలో పేద ప్రజల కోసం భూస్వాములను ఒప్పించి , మెప్పించి, వాళ్ల వద్ద భూములు తీసుకుని, పేద వారికి పంపిణీ చేశారో అందరికీ తెలుసు. ఈ రోజు వినోభాభావే ఉండి వుంటే, అసెంబ్లీ ముందు ఆత్మహత్య చేసుకునే వారు. కాని ఈ రోజు ఇక్కడ వినోభాభావేతో ఆయనను పోల్చడం సరైన చర్య కాదు. ఈనాడు రాజకీయాలలో త్యాగాలు చాలా జరిగిపోతున్నాయి. చాలా మంది త్యాగాలు చేస్తున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా. మన ముఖ్యమంత్రి గారు కూడా బ్రహ్మాండమైన త్యాగం చేశారని అంటున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ గారు విప్లవాత్మకంగా చేసిన చట్టం భూ గరిష్ట పరిమితి చట్టం. జీవన్ రెడ్డి గారు, ఇందిరా గాంధీ గారు ప్రవేశ పెట్టినటువంటి భూ గరిష్ట పరిమితి చట్టం చాలా విప్లవాత్మకమైనదని చెప్పారు. నేను దానిని తప్పకుండా సమర్థిస్తాను. వారి ఆశయ సాధన కోసం అంకితమై పని చేస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అనుకున్న సందర్భంలో ఈ విధంగా ఈ చట్టాన్ని తూట్లు పొడిచారనే విషయాన్ని గురించి మీరు ఒకసారి ఆలోచన చేయాలి. ఈ భూ సంస్కరణల చట్టాన్ని మీరు ఈ రోజు ఉల్లంఘిస్తున్నారని నేను చెబితే, మీరు ఎదురుదాడి చేస్తున్నారు, బ్లాక్ మెయిల్ చేస్తున్నారు, చేతులు ఎత్తితే చేతులు నరికేస్తామని అంటున్నారు. మాట్లాడితే పెన్నులు విరిచేస్తామని, మీ నోళ్లు మూసేస్తామని చెబుతున్నారు. మనం రాచరిక వ్యవస్థలో ఉన్నామా? ఫ్యూడలిజంలో ఉన్నామా? ప్రజాస్వామ్యంలో ఉన్నామా? ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ అసెంబ్లీలో మీ సాక్షిగా మహాత్మా గాంధీ సాక్షిగా ఇక్కడ ఉన్నటువంటి మంత్రి చేతులు విరగగొడతామని చెబితే, మరి అది ఎంత అన్యాయమో ఒకసారి ఆలోచించ వలసిన అవసరం ఉందని నేను చెబుతున్నాను. ఇది ప్రజాస్వామ్యమేనా అని ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎవరిని ఎవరు రక్షించడానికి ఎవరి కోసం ఎవరు పోరాటం చేసినా తప్పు జరిగినా దానికి శిక్ష పడవలసిన అవసరం ఉంది. ప్రజలు మీకు చర్యలు తీసుకోవలసిందిగా అవకాశం ఇచ్చారు. చర్యలు తీసుకోగలిగారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నా పేరు ప్రస్తావన చేయకపోయినా నిన్న జరిగిన దానిని దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడేరు. అధ్యక్షా, ఆయన వయసుకు చాలా చిన్నవారు. అయినప్పటికీ కూడా అపారమైన అనుభవం తెలివి తేటలు ఉన్నటువంటి వారు. ఆవేశం లేనటువంటి వారు. నేను ఎప్పుడూ చిన్నప్పుడు గాని, ఈ వయస్సులో గాని లాఠీలతో నేర్చుకున్న వాడిని కాను. పాపం ఆయన చిన్నపుడు నిక్కరు, బనీను వేసుకుని లాఠీలతో తిరిగినవాడు. అలాంటి మనిషి. తమరు ఆలోచించండి. నేను నాగం జనార్ధనరెడ్డి గారిని కూడా

అడుగుతున్నాను. ఏమీ లేదు. దీనిలో ఒకటే మాట. ఎవరినీ నేను బెదిరించడం లేదు. ఎవరైనా పైన చేయి వేస్తే చేయి తీసేయండి అంటే *★★ అని. అదీ నేను అడిగేదేమంటే – ★★ అన్నానా? మీరు రికార్డులు చూసి చెప్పండి. కిషన్‌రెడ్డి గారూ మీరు చెప్పండి.

( అంతరాయం)

కేశవ్ గారూ, నేను మిమ్మల్ని అడగటం లేదు. దయచేసి మీరు కూర్చోండి. నేను కిషన్ రెడ్డి గారిని అడుగుతున్నాను. ★★ఎందుకు మిస్‌గైడ్ చేస్తారు?
మ.12.40

మీ లాంటి మేధావులు, మీలాంటి గౌరవం కల్గిన నటువంటి వారు నేను ఏ పదాన్ని వాడానో ఆ పదాన్నే వాడండి, మాట్లాడండి. అంతేకాని నేను ★★నరుకుతానని అనకుండానే, ★★నరకడం నాకు చేతకావద్దటయ్యా. యాక్చ్యువల్‌గా ఇది రికార్డు. నేను ఏమి మాట్లాడాను సర్, చేయి తీసివేస్తానన్నాను. కాదు ఇట్లా పట్టుకొని నావైపు చేయి చూపిస్తూ, బెదిరిస్తూంటే జాగ్రత్త ఉండు, అది మంచి పద్ధతి కాదని ముందు తమరి ద్వారా అపీలు చేశాను. సర్దుకోకుండా మరలా పళ్లు నూరుతూ, పళ్లు పటపటలాడిస్తూ మరొకసారి కూడా బెదిరిస్తూవుంటే నేను అప్పుడు చెప్పాను చేయితీసివేస్తాను ఇట్లా పట్టుకొని, చేయి ఇట్లా పట్టుకొని తీసివేస్తాను అంటే ఏమిటి దాని అర్థం? మీరు అసలు విషయం మీద మాట్లాడండి కిషన్‌రెడ్డిగారు. అది వదిలిపెట్టే సి నీవు వేదాంతంలోకి ఎందుకు వెళతావు? రాజశేఖరరెడ్డిగారిని వినోభాబావేగారు అని ఎవరన్నా అనడాన్ని నీవు విని భరించలేకపోతే ఐ కెన్ అండర్‌స్టాండ్, నీ బాధను అర్థం చేసుకోగలను. పాపం మీ పార్టీలోనే ఒక నాయకుడు, ఆయన ఇటుకలు, గంగాజలం పట్టుకొని దేశం అంతా రథం మీద తిరుగుతున్నటువంటి ఆయన్ని సర్దార్ వల్లభాయిపటేల్‌తో పోల్చుకున్నారే మీరు, ఏమి అనుకుంటారయ్యా, మిమ్ములను ఏమి అనుకుంటారు, మీకు ఇష్టం లేకపోతే నీవు పలుక మాకు, మేమేమన్నా పిలవమన్నామా?

డా.ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఒకసారి రికార్డు పరిశీలించండి, నేను ఏమి అన్నాను అంటే మంత్రిగారు ఇచ్చినటువంటి నోట్ సమగ్రంగా లేదు ఇది, ఇన్‌ఫర్మేషన్ లేదు, దీంట్లో ఎన్ని యూనిట్సు ఉన్నాయి, ఎన్ని సీలింగ్ లిమిట్సు దాటి ఉన్నాయి, మీరు ఇచ్చిన నోట్‌లో అంతా కూడా సమగ్రంగా లేదు, దీంట్లో రిపోర్ట్సు తరువాత ప్లాంటేషన్ అన్నారు. దాంట్లో రాజశేఖరరెడ్డిగారి షేర్ ఎంత అనేది, చెప్పనీయండి, వాళ్లు అట్లా మాట్లాడితే నా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకొనే అవకాశం కల్పించాలి, మీరు మా రక్షణకు రావాలి,★★ నేను అడిగేది మంత్రిగారు ఏమి అన్నారు, అంత వయస్సు వచ్చింది. ఇవాళ లెజిస్లేచర్ వ్యవహారాల మంత్రిగా ఆయన ఏమి అన్నారు అంటే ★★ అన్నాడు. ఆయన ఎట్లానో ★★ చూచానా, ★★ అన్నారు. మీరు రికార్డ్సు తీయండి నేను రాజీనామా చేస్తా ఆ మాట అనకపోతే, ఆయన ★★ అంటే ఆయన పెట్టుకొని చూపించమనండి, అట్లా పెట్టుకుంటారని, నాకు కోపం రాదా సర్ ,అటువనంటివి అడిగితే ★★ సర్, ఆయన ఏమైనా డాక్టరా సర్, ★★ నిన్న కూడా నాకు బాధ అనిపించింది. ఇవాళ ప్రతిసారి మా వాళ్లను నేమ్‌చేసేందుకు మీద, మీదకు లేస్తాడు, శాసన సభ వ్యవహారాల మంత్రిగా ఆయనకు సిగ్గు అనిపించలేదా? ఈ విధంగా ★★ అన్‌పార్లమెంటరీ కదా సర్ ఇది, మీరు నిన్న నా రెస్క్యూకు వస్తారని అనుకున్నాను, మీరే వార్నింగ్ ఇస్తారని అనుకున్నాను.

---

* Expunged as ordered by the Chair

MR. SPEAKER : I have expunged those words immediately.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు నేను క్షమాపణలు చెబుతారని అనుకున్నాను. రోశయ్యగారు క్షమాపణలు చెప్పాలి. ఇప్పుడు కూడా క్షమాపణలు చెప్పకపోవడం ఆయన మంచితనం, హుందాతనం కాదు అని తెలియచేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మొట్టమొదటి మాట నేను క్షమాపణ చెప్పాలని అన్నారు, నేను బేషజానికి వెళ్లేవాడిని కాదు నాకు ఏమి లేదు. నేను ★★ అన్నాను. అది కూడా ★★ అనుకొని వుంటే మీరు నేను చెబుతా, కాని మీరు దయచేసి గుర్తు పెట్టుకోండి పార్లమెంటరీ సాంప్రదాయం చెప్పారు కదా, కూర్చొని మీరు చేయి పెట్టి ఇట్లా అనడం సాంప్రదాయ నిబంధనలో ఎక్కడైనా వుందా? దానికి ముందు మీరు కాని ముందు నాయకులు కాని మరొకరు కాని అది సరిదిద్ది చర్చ పనికి రాదు అని చెప్పండి నేను అన్‌కండిషనల్‌గా నేను ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోడానికి నాకు అభ్యంతరం లేదు. కాని మీ బెదిరింపు మీద హుంకరింపు అట్లాగే వుండి నేను అపాలజీ చెప్పవలసిన అవసరం లేదు. ఇందాక కూడా చెప్పాను కేశవ్‌గారు, సుబ్బారాయుడుగారు, దయచేసి ఆలోచించండి. సభాగౌరవాన్ని కాపాడండి అన్నాను. వారిద్దరూ ఒప్పుకున్నారు. నేను రిపీట్ చేయటంలేదు. Keshav garu, K. Subbarayudu Garu, I leave it to their wisdom. అలాగే ఇప్పుడు నన్ను అపాలజీ చెప్పమని కోరేముందు మీరు ఆలోచించి మీ gesticulations సరైన పద్ధతి కాదనే మాట అనండి. నేను కూడా వెంటనే లేచి చెబుతాను. నాకు అభ్యంతరం లేదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: నేను రోశయ్యగారిని భయపెట్టలేదు, వారివైపు చూసి గుడ్లు ఉరమలేదు. కెమెరా క్లిప్పింగ్స్ తెప్పించుకుని చూడండి. నేను దణ్ణం పెట్టాను. మీకు కూడా సైగ చేశాను. ఎందుకంటే మాకు మైకులు రావు. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ★★ అని అన్నారు. ముఖ్యమంత్రిగారికి ఆరోజు అసెంబ్లీలో చెప్పాను, ఈ రోజు కూడా చెబుతున్నాను. నేను ఒక్క కిలో బియ్యం అయినా దుర్వినియోగం చేశానని నిరూపిస్తే ఈ రోజైనా రాజీనామా చేయటానికి సిద్ధంగా ఉన్నాను. సర్, ఎసైన్డ్ భూములు .................

మిస్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారూ, మరలా డీవియేట్ అయిపోతున్నారు. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతున్న సందర్భంలో ఇది వచ్చింది. ఇప్పుడు వారు వాడిన శబ్దంగాని, మీ gesturesపైననే ఉన్నది. మీ ఇద్దరూ ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా రికార్డ్స్‌నుండి ఆ వ్యాఖ్యలు తొలగించాను. Now, the matter is closed. We will leave it here. Yesterday itself I have announced.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను డీవియేట్ కావటంలేదు. సబ్జక్ట్‌కు సంబంధించి, సమస్యకు సంబంధించి నేను ఇందిరాగాంధీగారిని పొగిడాను. ఇందిరాగాంధీగారితో సిద్ధాంతపరంగా నేను విభేదిస్తాను. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలు వారు అవలంభించినందున మా జనసంఘ్ పార్టీని వేరే పార్టీలో మెర్జ్ చేసుకున్న చరిత్ర మాది. ఇందిరాగాంధీగారిని భూసంస్కరణలకు సంబంధించి అభినందిస్తే రోశయ్యగారు సంబంధం లేకుండా మా పార్టీ నాయకులను తిడుతున్నారు. మా పార్టీ నాయకులు అద్వానీగారిగురించి మాట్లాడారు. సబ్జక్ట్‌పైన ఇందిరాగాంధీని పొగిడితే వారేమో సంబంధంలేకుండా మా

అద్వానీగారిని విమర్శించారు. నేను ఆర్.ఎస్.ఎస్. డ్రస్ వేసుకున్నందుకు గర్వపడుతున్నాను. నిజంగా చెబుతున్నాను, వారి రాజకీయ అనుభవమంత వయసు నాకు లేదు. వారిలాగా నేను మాట్లాడకపోవచ్చు. కాని వారిలాగా మాత్రం నేను ఉద్రేకపడి ★★ అనలేదు. జనార్దనరెడ్డిగారికి ★★ జనార్దనరెడ్డి ఇక్కడ కూర్చున్నాడు. అక్కడెక్కడో ★★ ఆయనకు ఉందా? రోశయ్యగారికి ఒక ప్రక్కన ముఖ్యమంత్రిగారు ఉన్నారు, మరొక ప్రక్కన ధర్మాన ప్రసాదరావుగారు ఉన్నారు. వారేమైనా చేతులు వేశారేమో తెలియదు. మా అద్వానీగురించి, నాగురించి, మా ఆర్.ఎస్.ఎస్.గురించి వారు అట్లా అంటున్నారు. నేను ఏమైనా రోశయ్యగారిపై వ్యక్తిగతంగా మాట్లాడానా? పార్టీగురించి మాట్లాడాను. ఆరకంగా అనుభవం కలిగిన పెద్దవారు మాలాంటివారికి బాట చూపించాలి. రోశయ్యగారంటే మాకు చాలా గౌరవం ఉన్నది. ఈ రెండున్నర సంవత్సరాలుగా ఏ రోజు కూడా నేను వారిని పల్లెత్తు మాట అనలేదు. నేను వాస్తవం చెబుతున్నాను. మనం భూములు కొంటున్నప్పుడు దాని లింక్ డాక్యుమెంట్స్ చూసుకుంటాము.

(అంతరాయం)

వెంకయ్యనాయుడుగారు భూములు కొనలేదు. మీ ప్రభుత్వమే వెంకయ్యనాయుడుగారికి రిజిస్ట్రేషన్ చేసింది. ఆ భూముల విషయం చర్చించటానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను. సబ్జక్ట్ డీవియేట్ కాకూడదని నేను ఊరుకున్నాను. నేను చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను. ఆయనకు ఏమీ లేనప్పుడు మీ ప్రభుత్వం, 1978లో జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూములు ఇచ్చారు తప్ప వెంకయ్యనాయుడు కొనలేదు. మీ ప్రభుత్వం ఇచ్చింది. ఆ విషయంలో డీవియేట్ కాదలచుకోలేదు.

మ.12.50

లింక్ డాక్యుమెంట్ చూడకుండా ఎవరైనా రిజిష్టర్ చేసుకుంటారా? ఆలోచించండి. లింక్ డాక్యుమెంట్ ఎక్కడినుండి వచ్చింది? లింక్ డాక్యుమెంట్ చూడకుండా ఎట్లా కొంటాము?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు ఒక్క విషయం తెలుసుకోవాలి. 1978లో జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా లేరు, రెవెన్యూ మినిష్టర్‌గా ఉన్నారు. అప్పుడు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కిషన్‌రెడ్డిగారు యంగ్ సభ్యుడు, ఫస్ట్ టైమ్ సభలోకి వచ్చారు. కొంచెం సబ్జక్ట్ తెలుసుకుంటే మంచిది. అప్పుడు చంద్రబాబునాయుడుగారు కూడా క్యాబినెట్‌లో ఉన్నారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, వారు చెప్పింది మీకైనా అర్థమైందో లేదో నాకు తెలియదు. మేము భూములు చూడకుండా కొన్నాము, ఈ భూములను మేము ఇచ్చేస్తున్నామని చెవిలో పువ్వు పెడుతున్నారు. దానికి త్యాగం అనేది జోడించారు. త్యాగమనే పువ్వును చెవిలో పెడుతున్నారు. నా ఒక్క కన్నుపోయినా ఫర్వాలేదు, ఎదుటివాడి రెండు కన్నులూ పోవాలనే సిద్ధాంతం ఈనాడు రాష్ట్రంలో నడుస్తున్నది. ఇది ఆరోగ్యకరమైన సాంప్రదాయం కాదు. మొన్నటి రోజున 618 ఎకరాలుగా ఉన్న భూమి ఒక్క రోజు మారేప్పటికి 310 ఎకరాలు ఎట్లా అవుతుంది? పెద్దపెద్ద భూస్వాములు, పెద్దపెద్ద ధనవంతులు, టాటాలు, బిర్లాలు ఉన్న ఈదేశంలో తెలియకుండా ఒక్క రోజులో ఈరకంగా భూములు మారిన దాఖలాలు ఉన్నాయా అధ్యక్షా? ఒక్కటైతే జరిగి ఉంటుంది, నేను ఊహిస్తున్నాను. అధికారులు చెప్పి ఉంటారు, "ముఖ్యమంత్రిగారూ, మీరెవరు ఇవ్వటానికి, మేము ఎవరు తీసుకోవటానికి, అది ప్రభుత్వ భూమి, ఫారెస్ట్ భూమి, మీరు ఏరకంగా ఇస్తారు ఆక్రమించుకునే విషయం ప్రక్కన పెట్టండి, ఫారెస్ట్ భూమిలో చెట్లు కొట్టటానికి కూడా వీలులేదు.

వన్యప్రాణి సంరక్షణ చట్టంగాని, అటవీ సంరక్షణ చట్టంగాని ఉల్లంఘించినవారు అవుతారు." ఆ భూమి మీ పేరుమీదే లేదు, మీరు ఏరకంగా ఇస్తారు? అక్రమంగా ఆక్రమించుకుని ఉంటారు. నేను ఆ విషయం చెబుతున్నాను. మీరు ఇక్కడనుండి ఆల్ పార్టీస్ లీడర్స్‌ను తీసుకెళ్లండి, నేను ప్రూవ్ చేస్తాను. ఆ భూమి అంతా అటవీ భూమి, ఆ భూమంతా అక్రమంగా పెట్టుకున్నారు, కాబట్టే దానిని ఇచ్చేసే అధికారం మీకు లేదని, తీసుకునే అవకాశం మాకు లేదు, అది ప్రభుత్వ భూమని ఈ రోజు అధికారులు చెప్పారు. కాబట్టే మొన్నటికి, నిన్నటికీ 618 నుండి 310కి తగ్గిన విషయం కాదనగలరా? అసైన్డ్ భూములు అవునా, కాదా; డి.కె.టి. భూములు అవునా, కాదా; దేవాదాయ భూములు ఏమైనా ఉన్నాయా; అటవీ భూములు మీ అధీనంలో పెట్టుకున్నారా, లేదా; అటవీ చట్ట ఉల్లంఘన జరిగిందా, లేదా; 618 ఎకరాలు అనేక సంవత్సరాలుగా మీ అధీనంలో ఉన్నదా, లేదా; బయట 618, అసెంబ్లీలోనేమో 310 ఏరకంగా మారింది; ఇంకో 308 ఎకరాలు ఎక్కడకు పోయింది, ఎవరికి ఇచ్చారు, అది తెలియాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు అక్రమంగా భూములు అధీనంలో ఉంచుకోవటం చట్టాన్ని ఉల్లంఘించటం మరియు అధికార దుర్వినియోగానికి పాల్పడటం అవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. నైతికంగా ముఖ్యమంత్రిగారు పొరపాటు చేశారా, లేదా చెప్పాలని అడుగుతున్నాను. నైతికంగా వారు పొరపాటు చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో వ్యక్తి ఈరకంగా ప్రభుత్వ భూములు, పేదల భూములు అధీనంలో పెట్టుకోవటం, అనేక రోజులుగా తమ అధీనంలో ఉంచుకోవటం పొరపాటు.

అనేక దశాబ్దాలనుండి హరిజన, గిరిజన, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న భూములు వారి చేతులలో ఉన్నాయా, లేదా అనేది ఆలోచన చేయాలి. ఇది ప్రాథమిక సమస్య. ఈ సమస్య తిరిగి మరలా అక్కడకే వస్తుంది. ఈ రాష్ట్రంలో భూసంస్కరణలు అమలుచేసిన తరువాత పేదలకు పంపిణీ చేసిన భూమి వారి చేతులలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? పేదవారి చేతులలో ఆ భూములు ఉన్నాయా? గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారిలాగా మరలా భూస్వాముల చేతుల్లోకి వెళ్లాయా అనేది ఆలోచన చేయాలి. దీనిపై శాస్త్రీయమైన సర్వే జరపాలి. ప్రభుత్వ భూములు, అటవీ భూములు, దేవాదాయ భూములు, బంజరు భూములు, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు, డి.కె.టి. భూములు, చెరువు భూములు వివిధ వ్యక్తుల, శక్తుల చేతులలో ఉన్నాయి. దీనిపై ఆలోచన చేయాలి. దీనిపై రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన కమిషన్‌ను ఒక దానిని ఏర్పాటుచేసి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి ఆ భూములన్నింటినీ సర్వేచేసి అవి ఎవరి చేతుల్లో ఉన్నప్పటికీ, ఎవరైనాసరే, ఎంత పెద్ద వ్యక్తులైనప్పటికీ ఆ భూములన్నీ తీసుకుని పేద ప్రజలకు పంపిణీ చేయాలి. శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రవేశపెట్టిన భూసంస్కరణలు చిత్తశుద్ధితో అమలుచేయాలని కోరుతున్నాను.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలుగా మేము బాధ్యత నిర్వహిస్తున్నాము తప్ప రాజశేఖరరెడ్డిగారిమీదో, ఇంకొకరిమీదో వ్యక్తిగతంగా ఎప్పుడూ లేదనేది మనవిచేస్తున్నాను. విజయరామారావుగారు మాట్లాడినా, ఇక్కడనుండి రాజేశ్వరరావుగారు మాట్లాడినా, నోముల నర్సింహయ్యగారు మాట్లాడినా ప్రతిపక్ష పార్టీలుగా ఒక పద్ధతిలో మాయొక్క బాధ్యత నిర్వర్తించటం అనే పాజిటివ్ ఆలోచనలో ప్రభుత్వం చూడాలే తప్ప మా మీద బురదచల్లటం, కక్ష సాధింపు చర్యలకు పూనుకోవటం, మా నోళ్లు మూయించటానికి ప్రయత్నించటంవంటి చర్యలు ఆరోగ్యకరమైన సాంప్రదాయాలు కావు. ఈ దేశంలోని ప్రజాస్వామ్యం ప్రపంచానికే ఆదర్శవంతం. ప్రజాస్వామిక దేశంలో మనం ఉన్నాము తప్ప నియంత రాజ్యంలో లేము.

రాజశేఖరరెడ్డిగారు స్వయంగా వారే ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ చేసుకున్నారు. మేము చేయలేదు, పత్రికలు చేయలేదు. నా పొరపాటు జరిగిందని వారే స్వయంగా ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ చేసుకున్నారు. ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ అయినది కాబట్టి, ప్రజల్లో, ప్రతి ఇంటిలో ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ అయినది కాబట్టి ………….

MR. SPEAKER: Please complete.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఒక్క నిమిషం అధ్యక్షా. ఉదాహరణకు నేను ఒక హత్య చేశాననుకోండి. పోలీసువారు అరెస్ట్ చేసినా, హత్య చేసిన తరువాత పోలీస్ స్టేషన్‌లో సరెండర్ అయినప్పటికీ నేరం తగ్గదు. హత్యచేసి నేను సరెండర్ అయినా, పోలీసులు వచ్చి పట్టుకున్నా నేరం నేరంగానే ఉంటుంది. ఇది కూడా సేమ్ కేసు అవుతుంది. నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు స్లోగన్స్ ఇస్తున్నారు. We want discussion అని అంటున్నారు. We want resignation అని అడుగుతారేమోనని అనుకున్నాను. నిజంగా కాంగ్రెస్‌పార్టీని పరిరక్షించటం కోసం ఆ రకమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను. మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, నిన్న, ఈ రోజు జరుగుతున్నటువంటి భూమి సమస్య మీద చర్చ చాలా హర్షించదగినది. తెలంగాణా రైతాంగ పోరాట ఫలితంగా భూ సంస్కరణల చట్టం అనేది వచ్చింది. దానిని తెచ్చి భూకామందులకు అనుకూలంగా మార్చి దానిని వారికి చుట్టంగా చేశారు తప్ప దానిని అమలుచేసిన పాపాన ఎవరూ పోలేదు. 12వ తేదీ నాడు ముఖ్యమంత్రిగారు భూములను ప్రభుత్వానికి హేండవర్ చేస్తున్నట్లుగా ప్రకటించటం, ఈ రోజు ఈ చర్చ మొదలుకావటంచాలా సంతోషకరమైన విషయం. అధ్యక్షా, మొన్న 12వ తేదీనాడే మేము అఖిల భారత రైతుకూలీసంఘం తరపున డెలిగేషన్‌గా వచ్చి ఒక మెమొరాండం ఇవ్వటం జరిగింది. దేవాదాయ భూములు, సీలింగ్ భూములు, బినామీ పేర్లతో ఉన్న భూములు, మూసివేయబడిన కంపెనీలు మరియు ఫ్యాక్టరీలకు ఉన్న భూములన్నింటినీ పేదలకు పంచాలి. వాటన్నింటినీ తీస్తే సుమారు 20 లక్షల ఎకరాలదాకా బయటకు వస్తుంది. ఇంకా కొన్ని వేలమంది పేదలకు భూమి పంచవచ్చునని మేము మీకు మెమొరాండం ఇవ్వటం జరిగింది. అధ్యక్షా, ఇదంతా చూస్తుంటే, దీనిని బలపరుస్తూ మాట్లాడేవారు ఏమన్నారంటే, దీనిని ప్రక్కదారి పట్టించే పద్ధతిలో ఈరోజు మన సభలో పరిస్థితి కనపడుతుంది. దీనిపై నేను చాలా బాధను వ్యక్తంచేస్తున్నాను.
మ.1.00

ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా రాజీనామా చేయాలని, శిక్షార్హులని అంటున్నారు. మనం ఇంతకుముందు మన సభలోనే బ్లాక్ మనీ ఉన్న వారందరినీ వైట్ చేసుకొమ్మని అవకాశమిచ్చాం. అట్లా వైట్ చేసుకొనటానికి అవకాశమిచ్చి శిక్ష నుంచి రక్షించాం. ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే నేను 618 ఎకరాలను గవర్నమెంటుకు అప్పచెబుతున్నాను, మీరు కూడా వాలంటరీగా మీ భూములను అప్పచెబితే మనందరం పేదవారికి భూములను పంచినవారమవుతామని చెప్పారు. ఎప్పటినుంచో మన అసెంబ్లీలోనూ, పార్లమెంట్‌లోనూ ఉన్న అనుభవశాలి ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉంటూ ఇప్పటివరకు దానిని ఎట్లా అనుభవించారని అంటున్నారు. తప్పే. దానిని తప్పుపడుతున్నాను కానీ అది తనకు తెలియక జరిగిందన్నారు. తెలిసి జరిగిందా తెలియక జరిగిందా అనేదానికి వస్తే తెలిసే జరిగింది. ఇది నాకు తెలియదనడానికి వీలులేదు. వారి నాన్నగారు తనకు తెలియకుండా చేశారని చెప్పడానికి లేదు. తనకు

తెలిసినా తెలియకపోయినా ఈరోజు ముఖ్యమంత్రిగారు ఇప్పటికైనా అది తప్పు అని గమనించి ముందుకు వచ్చారు. ఆ భూమి ప్రభుత్వానికి స్వాధీనంచేశారు. అయినప్పటికీ, ప్రతిపక్షనాయకులు ఇంకా భూమి ఉందని అంటున్నారు. అది అటవీ భూమో, ఇంకొకటో తెలియదుకానీ తను స్వాధీనంలో ఉన్న భూమిని ప్రభుత్వానికి స్వాధీనపరస్తారా అని అంటున్నారు. ఆయన తన ఆధీనంలో ఉండే భూమిని ప్రభుత్వానికి అప్పగించారు . దానిని పేదవారికి పంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఇంకా వారు డిమాండ్ చేసినట్లుగా ఇంకా ఏమైనా ముఖ్య మంత్రిగారి వద్ద ఉంటే బయటికితీయండి. మీరు బతకడానికి సరిపోయినంత భూమి ఉంది. ఇంతకంటే ఎక్కువ ఉండాల్సిన అవసరంలేదు. ముఖ్యమంత్రిగారు స్వచ్ఛందగా అప్పగిస్తున్నాం అన్న మాట నేను అంగీకరించడంలేదు. చట్టపరిధిలో జరిగిపోవాలి. చట్టానికి దొరికినవారిని శిక్షించడం వేరు. చట్టానికి దొరకడానికి ముందుకు వచ్చే వారి పరిస్థితి వేరు. అందుకని ముఖ్యమంత్రిగారు అన్నట్లు వారు స్వచ్ఛందగా ఇస్తే శిక్షించాలనడం లేదా రాజీనామా చేయాలనడం లేదా పదవి నుంచి దిగిపోవాలనేది ప్రక్కనపెట్టి ఈ చట్టాన్ని బలోపేతంచేసి, పకడ్బందీగా అమలుచేసి అటువంటి భూములను వెలికితీయాలి. మా దగ్గర పరసా రంగారావు, పరసా కిషన్‌రావు, పరసా లక్ష్మీ నరసింహారావు అనేవారున్నారు. వారి దగ్గర ఏడువేల ఎకరాలున్నాయి. ఆ భూములను మేము దున్నుకుంటున్నాం . ఆ భూములు మా కాస్తులో ఉన్నా పట్టాలు లేవు. హక్కులు లేవు. ఈరోజు పహాణి నకళ్లతో రుణాలు కూడా పొందుతున్నాం . వచ్చే సంవత్సరంనుంచి ఈ పహాణి నకళ్లు చెల్లవని, ఖచ్చితంగా పట్టా సర్టిఫికెట్లు ఉండాలని, లేకపోతే అప్పులు ఇవ్వలేమని బ్యాంకు అధికార్లు అంటున్నారు. అట్లాగే రాఘవేంద్రరావు గారనే ఒక భూస్వామి ఉన్నారు. ఆయన వద్ద మూడు వేల ఎకరాలున్నాయి. కొంత అడవిలాగా ఉంది. మరికొంత జనం సాగుచేస్తున్నారు. అడవిపోడు భూములు సాగుచేస్తున్నారు తప్ప హక్కులు ఏమీ లేవు. అదే విధంగా చూస్తే కాంగ్రెస్ నాయకులు సుల్తాన్‌గారికి, మరొక తెలుగుదేశం నాయకునికి తల్లాడ మండలంలో ఏడువందల ఎకరాలు ఒకరికి, మూడు వందల యాభై ఎకరాలు ఒకరికి ఉన్నాయి. ఇలాంటివన్నీ వెలికితీయాలి. వారికి ఆ భూములు అవసరం లేదు, వారు సాగుచేసేవారు కారు. ఎందుకు కొంటున్నారంటే ఎప్పుడైనా ఎక్కువ రేటు వస్తే అమ్ముకోవడానికి బినామీ పేర్లతో అమాయకులైన పేదలనుంచి అలాగ్గా, చులాగ్గా కొంటున్నారు. ఆ విధంగా భూములు పోగుచేసుకుంటున్నారు. ఇలాంటి భూములున్నవారు మన దగ్గర చాలమంది ఉన్నారని నేను భావిస్తున్నాను. ఇలాంటి భూములన్నింటినీ వెలికి తీసినట్లయితే భూసంస్కరణలను బ్రహ్మాండంగా అమలుచేయడానికి వీలవుతుంది. ఈరోజు ముఖ్యమంత్రిగారు నాలుగు లక్షల ఎకరాలను పంచామని చెబుతున్నారు. నేను దానిని అంగీకరించడంలేదు. ఎందుకంటే, వారి దగ్గరున్న భూములకు పట్టాలు లేవు, పట్టాలు కావాలని పోరాటాలు, ఆందోళనలు చేస్తే వారి దగ్గరున్న భూములకు హక్కులు కల్పిస్తూ పట్టా సర్టిఫికెట్లు ఇస్తున్నాం . అందువల్ల అటువంటి భూములు ఇప్పటివరకు ఎక్కడా బయటకు తీయలేదు. ఒక్క సెంటు భూమి కూడా పంచలేదు. అందుకనే, ఆ పంపకం పంపకం కాదు. కాకపోతే, హక్కులు కల్పించామని చెబితే మంచిది. మనం చట్టం, చట్టం అని అంటున్నాం, ఒకసారి చట్టం తన పని తాను చేస్తుందని అంటుంటాం . మరి చట్టం తన పని తాను చేస్తే నెహ్రూగారు చేసిన చట్టం ఎట్లా పక్కనపెట్టబడింది? ఆ చట్టం ఎట్లా భూకామందులకు, భూబకాసురులకు ఉపయోగపడుతున్నది. అందుకనే, దీనిని పకడ్బందీగా అమలుచేసి నడిపించాలి. అందుకనే, ముఖ్యమంత్రిగారిని నేను రాజీనామా చేయమనో, శిక్షార్హుడనో చెప్పడంలేదు. ముఖ్యమంత్రిగారు ఈ చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని,ఆ చట్ట పరిధిలో ఉన్నభూములన్నింటినీ బయటికి తీయాలని, భూమి లేని పేదలకు పంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ విధమైన పద్ధతిలో భూసంస్కరణలు జరగాలి. ఇది హర్షించవలసిన విషయం . ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా ఈ సభలో ఈ అంశంపైన, భూసంస్కరణలకు సంబంధించిన అంశంపైన కానీ ఎక్కడా మాట్లాడలేదు. అట్లా మాట్లాడేదానికి ధైర్యంలేదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ముందుకువచ్చి 618 ఎకరాలు అన్నారో, 310

ఎకరాలు అన్నారో ఆ విషయానికి వస్తే అది తప్పో, ఒప్పో ఏదైనా ఆయన ఇంకొక అడుగు ముందుకువేసి ఆయన దగ్గర ఉన్నవి అన్నీ బయటికి తీసి పేదలకు ఇస్తే వారు విమ్ములను బాగా అభినందించి, ఆదరించి మరలా మీ ప్రభుత్వం ముందుకు రావడానికి వీలవుతుంది. ఇక్కడ ప్రతి పక్షాల వారు చిన్న దానిని తప్పుపడుతున్నారు. నాకు తెలియకుండా మా నాన్నగారు చేశారని అనడం సరి కాదు, మీరు ఇంత పెద్ద పదవిలో ఉన్నారు, మీకు తెలియకుండా ఎట్లా ఉంటుంది? అలా అనకుండా నా ఆధీనంలో ఉన్న భూమిని నేను ఇప్పుడు ప్రభుత్వానికి స్వాధీనంచేస్తున్నానని చెప్పాలి. అదే సమయంలో ఎవరినీ వదిలిపెట్టవద్దని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగా అందరివద్ద ఉన్న భూమిని వెలికితీసి పంచాలి. ఇప్పటివరకు పంచిన పంపకం పంపకం కాదు. హక్కులు ఇప్పించాం. ఇంకా అర్హులైన పేదలను గుర్తించి వారికి ఆ భూమి పంచేటట్లు, దక్కేటట్లు చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## వివరణ

## గల్ఫ్ దేశంలో జరిగిన దుర్ఘటనలో నిజామాబాదు, క రీంనగర్ జిల్లాలకు చెందిన కార్మికులు గాయపడిన వార్త గురించి

మిస్టర్ స్పీకర్ః ఈరోజు పత్రికల్లో ఒక విషయం రిపోర్ట్ అయ్యింది. నిన్న గల్ఫ్ దేశంలో ఒక యాక్సిడెంట్ వల్ల నిజామాబాదు, క రీంనగర్ జిల్లాలకు చెందిన కార్మికులు గాయపడ్డారని ఒక వార్త వచ్చింది. దానిపైన మంత్రిగారు సమాచారం తెప్పించారు. ఇప్పుడు ఆ సమాచారం సభకు తెలియజేస్తారు.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ః స్పీకర్‌గారికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడే ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు దుబాయ్ కాన్సలేట్ జనరల్ శ్రీ ఎస్. సెనాతో మాట్లాడడం జరిగింది. ఆయన అక్కడి కౌన్సిలర్ సమీత్ గోయల్‌తో మాట్లాడగా వారు తెలిపిందేమంటే దినపత్రికలో వచ్చిన వార్త సరైనది కాదని, కేవలం తొమ్మిది మంది చనిపోయారని చెప్పారు. ఆ తొమ్మిది మందిలో ఒక్కరే భారతీయుడు. అతను కూడా ఉత్తర భారతానికి చెందినవారు. మిగిలినవారిలో ఎనిమిది మంది ఇండోనేషియన్లు మరియు చైనీయులు ఉన్నారు. గాయపడినవారు 50 మంది ఉన్నారు. అందులో ఒక్క భారతీయుడు కూడా లేరు. అందులో ఇండోనేషియన్లు, చైనీయులు మరియు ఇతర దేశాల వారున్నారు. కనుక మన దేశానికి సంబంధించినంత వరకు ఉత్తర భారత దేశం నుంచి ఒక వ్యక్తి తప్ప దక్షిణాది నుంచి కాని, రాష్ట్రానికి సంబంధించినవారు కానీ లేదా నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలకు సంబంధించినవారు కాని ఎవరూ లేరని అధికారికంగా వారు మనకు తెలిపారని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

## లఘుచర్చ

## కడప జిల్లా, వెంపల్లి మండలంలోని భూములను స్వాధీన పరచటం గురించి (కొనసాగింపు)

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు)ః అధ్యక్షా, ఈ భూములకు సంబంధించి 618 ఎకరాలా, లేక 310 ఎకరాలా అనే విషయంమీద సుదీర్ఘంగా నిన్నటినుంచి ఈ రోజువరకు చర్చ జరుగుతోంది. భూములు ముఖ్యమంత్రిగారి ఆధీనంలో ఉన్నాయని చెబుతున్నారు. చాలా మంది పెద్దల చేతుల్లో కూడా ఉన్నాయి.

మ. 1.10

ఈ మొత్తం భూముల మీద కూడా చర్చ జరగవలసిన అవసరం వుంది. ఆ భూములన్నీ కూడా బయటకు రావలసిన అవసరం వుంది. ఆవిధంగా భూములను బయటకు తీసి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలి. నూటికి 80 శాతం మంది వ్యవసాయకూలీలు కూలీ పని మీద ఆధారపడి జీవిస్తున్నారు. అటువంటి వారికి భూమిని పంపిణీ చేయవలసిన అవసరం వుంది. ఈ ఉద్దేశ్యంతోటే ఆనాడే భూసంస్కరణల చట్టం అమల్లోకి తెచ్చారు. అయితే ఈ భూసంస్కరణల చట్టం ఆధారంగా ఎంత భూమిని స్వాధీనం చేసుకున్నారు, అందులో మాగాణి ఎంత, మెట్ట ఎంత, పనికొచ్చే భూమెంత, పనికి రాని భూమెంత, ఈ భూసంస్కరణ చట్టం ఆధారంగా ఎంత భూమి పేదలకు పంపిణీ చేయబడింది, ఇంకా మిగిలి ఉన్న భూమి ఎంత, భూసంస్కరణల చట్టం ఆధారంగా ఇప్పుడు భూములు స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉందా? లేదా? తదితర విషయాలను తేల్చవలసిన అవసరం ఉంది. భూసంస్కరణల చట్టం ఎప్పుడైతే అమల్లోకి వచ్చిందో అప్పడు చాలా మంది పెద్దలు కుక్క పేరుతో, పిల్లి పేరుతో, కొంతమంది తమ బంధుల పేర్లతో , బినామీ పేర్లతో భూములన్నీ సర్వే చేసుకుని వాటిని వారి గుత్తాధిపత్యంలోనే ఉంచుకోవడం జరిగింది. ఆ భూములన్నీ భూసంస్కరణల చట్టం ఆధారంగా బయటకు రావడానికి అవకాశం లేదని మనకు అర్థం అవుతోంది.

ఈరోజు సమాజంలో సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు పెరుగుతూనే ఉన్నాయి. దానికి సంబంధించి మన రాజ్యాంగ నిర్మాత శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని మనం గుర్తించుకోవలసిన అవసరం వుంది. 1950, జనవరి 26 నాడు రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేస్తూ ఆ సందర్భంగా అంబేద్కర్ చెప్పిన మాటలు మనం గుర్తు చేసుకోవాలి. నేటి నుంచి వైరుధ్యాలతో కూడిన సమాజంలో మనం అడుగిడబోతున్నాం, ఈ రాజ్యాంగం ద్వారా రాజకీయ సమానత్వాన్ని సాధించుకోగలిగాం కాని సమాజంలో ఉన్న అసమానతలు, సామాజిక, ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే వుంటాయి, పాలకులు సాధ్యమైనంత త్వరగా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని , సమస్యను అర్థం చేసుకుని ఈ అసమానతలను సాధ్యమైనంత త్వరగా రూపుమాపవలసిన అవసరం వుంది, లేని పక్షంలో రాత్రిపగలు శ్రమించి నిర్మించుకున్నటువంటి ప్రజాస్వామికం అనే సౌధాన్ని అసమానతలకు గురయ్యే సామాన్య ప్రజలు దీన్ని ముక్కలుముక్కలుగా, తుత్తునియలుగా కూల్చేస్తారని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడే హెచ్చరిక చేయడం జరిగింది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 50 ఏళ్లు పైబడుతున్నా కూడా ఈ సామాజిక, ఆర్థిక అసమానతలనేవి ఈ సమాజంలో నేటి వరకూ కొనసాగుతూనే వున్నాయి. ఈ విషయాన్ని గుర్తించే బాబా సాహెబ్ అంబేద్కర్ ఆరోజే భూమిని సమానంగా పంపిణీ చేయాలని చెప్పారు. భూమి ఎప్పుడైతే పంపిణీ చేయబడుతుందో అప్పుడే ఈ సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని, అది జరగనంత కాలం ఇది సాధ్యం కాదని ఆయన చెప్పడం జరిగింది. అయితే నేటివరకు పాలిస్తున్న పాలకులు ఈ భూసంస్కరణల చట్టం ఆధారంగా ఎంత భూమిని స్వాధీనం చేసుకున్నారు, స్వాధీనం చేసుకున్న భూమిని ఎంతమంది నిరుపేదలకు పంచారో చెప్పవలసిన అవసరం వుంది. ఈ భూసంస్కరణల చట్టం అన్నది కేవలం బూటకంగా మిగిలిపోయింది. ఈ చట్టం ఆధారంగా భూములు స్వాధీనం చేసుకోనం సాధ్యం కాదనే విషయం మనకు అర్థం అవుతోంది. ఎందుకంటే ఈ భూములన్నీ కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. కొంతమంది వ్యక్తుల పేర్లతో వున్నాయి, వాటి స్వాధీనాలు చట్టబద్ధంగానే వున్నాయి. ఆ విధంగా చట్టబద్ధంగా వున్న భూములను ఈ భూసంస్కరణల చట్టం ఆధారంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదు. అందువల్ల ముఖ్యమంత్రిగారు బహుశా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని చట్టం ఆధారంగా ఈ భూములు స్వాధీన పరచుకోవడం సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో కావచ్చు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి

స్వాధీనం చేశారు.  అవి అక్రమంగా సంపాదించారా, సక్రమంగా సంపాదించారా, చట్టబద్ధంగా లేక చట్ట విరుద్ధంగా సంపాదించారా అనే అంశాలను ప్రక్కన పెడితే, ఏ విధంగా సంపాదించినప్పటికీ కూడా ఆ భూమిని తనకు తానుగా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి స్వాధీనం చేయాలనే ఆయన ఆలోచనను మా పార్టీ స్వాగతిస్తోంది. నేను వ్యక్తిగతంగా కూడా దాన్ని స్వాగతిస్తున్నాను.  భూసంస్కరణల చట్టం ఆధారంగా భూములు స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదు కాబట్టి మిగతా సభ్యులందురూ కూడా స్వచ్ఛంగా ముందుకు వచ్చి వారి చేతుల్లో ప్రభుత్వ భూమి ఉన్నా, లేక మిగులు భూమి ఉన్నా, ఏ రకమైన భూమి ఉన్నా, భూగరిష్ట పరిమితికి మించి ఉన్నట్లయితే, లేక బినామి పేర్లతో భూములున్నట్లయితే, ఆ భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి స్వాధీనం చేసిన పక్షంలో అది పేద ప్రజలకు అందుబాటులోకి రావడానికి అవకాశం వుందని నా తాలూకు అభిప్రాయం . దానిని స్పిరిట్‌గా తీసుకోవాలి, ఆవిధంగా తీసుకుని భూస్వాములు తమ చేతుల్లో వున్న ఆ భూములను తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని, ఆ దిశలో ఆలోచించాలని నేను కోరుతున్నాను.

ఇప్పుడు స్వచ్ఛందంగా భూములు ప్రభుత్వానికి స్వాధీనం చేయడం లేదా అప్పగించడానికి ముందుకు వచ్చిన వ్యక్తుల విషయంలో –  చట్టపరంగా వారిని శిక్షించాలనే డిమాండ్ ఒక వైపు నుంచి వస్తోంది.  ముఖ్య మంత్రిగారు చేసిన కార్యక్రమాన్ని చూసి మరికొంత మంది తమ భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్ప గించే అవకాశం వుంది.  నల్లడబ్బు ఉన్న వ్యక్తులు ఆ డబ్బును వైట్ మనీగా మార్చుకోవడానికి మీరు ప్రభుత్వా నికి అప్పగించండి, ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన చట్టం ఏదైతే ఉందో దాన్ని మీమీద ప్రయో గించబోమని అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రి, బహుశా చిదంబరం గారనుకుంటాను, ప్రకటించడం జరిగింది. ఆవిధంగా ప్రకటించినప్పటికీ , మిమ్ములను శిక్షంచము, మీకు ఏ రకమైన శిక్ష ఉండదు, ఆదాయ పన్ను మినహా యింపు ఇస్తామని చెప్పినా కూడా నల్లడబ్బును ఎంతమంది ప్రభుత్వానికి దఖలుపరిచారు?  ఈ పరిస్థితుల్లో భూములను స్వచ్ఛంగా ఇచ్చే వ్యక్తుల విషయంలో వారికి శిక్ష పడాలి, చట్టపరంగా వారిని శిక్షించాలి, శిక్షార్హులు అనే వాదన వస్తోంది.  ఈ వాదనను గనుక మనం సమర్థించినట్లయితే భవిష్యత్తులో ఇక ఎవ్వరూ కూడా స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి స్వాధీనపరచడానికి ముందుకు రారు, అవకాశం లేదు.  పెద్దల చేతుల్లో వున్న భూములను చట్టం ఆధారంగా స్వాధీనం చేసుకోవడానికి అవకాశం లేదు.  లేదూ, భూసంస్క రణల చట్టాన్ని ఇంకా పకడ్బందీగా చేసి దాని ఆధారంగా, భూగరిష్ట పరిమితికి మించి వున్న భూములను సంబంధిత భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకోగలిగితే మంచిదే .  భూసంస్కరణల చట్టం ఇప్పటికీ అమ ల్లోనే వుంది.  ఆ సంస్కరణల చట్టం తీసుకొచ్చిన వారు నాడు పాలకులుగా వున్నారు, నేడు కూడా పాలకు లుగా వున్నారు.  తెలుగుదేశం పార్టీ వాళ్లు దరిదాపుగా 20 ఏళ్లు పాలనలో వున్నారు.  పాలకులుగా వున్న పుడు ఈ భూసంస్కరణల చట్టం అమలు చేశారా?  ఈ చట్టాన్ని అమలుచేసే విషయాన్ని ఎందుకు ఆలోచన చేయలేకపోయారు?  దీన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ చట్టాన్ని ఆధారంగా చేసుకుని మళ్లీ ఈ భూములను స్వాధీనం చేసుకోవాలంటే అయ్యే పని కాదు, సాధ్యం కాదు.

రోజురోజుకు పేదరికం పెరిగిపోతోంది.  భూమిలేని వ్యవసాయ కూలీలలు పెరుగుతున్నారు, ఇది మంచి పరిణామం కాదు.  వారు తిరుగుబాటు చేసే రోజు వస్తుంది.  ఆ పరిస్థితి రాకముందే భూములను స్వచ్ఛందంగా అప్పగించవలసిన అవసరం వుంది.  అప్పగించే ఆలోచన మంచిదే, ఆ దిశలో అందరూ ఆలో చించాలని కోరుతూ , ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అప్పగించిన భూముల మీద జరుగ తున్న చర్చలో ఇంతవరకు అన్ని పార్టీల వారు పాల్గొన్నారు. ఈ భూసంస్కరణల చట్టానికి శ్రీమతి ఇందిరా గాంధీగారు 1973 లో శ్రీకారం చుట్టారు . అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని అమలుచేయకపో వడం వల్లే ఈరోజు కొన్ని లక్షల ఎకరాలు అన్యాక్రాంతమై పెద్దవారి చేతుల్లో వున్నాయి.
మ. 1.20

2004లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారి ఆధ్వర్యంలో భూ పంపిణీ చేసే కార్యక్రమాన్ని మరల పెద్దయెత్తున మొదలుపెట్టి మూడు విడతలుగా 4 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. ఇంతకుముందు గుమ్మడి నర్సయ్యగారు చెప్పినట్లుగా ఆ భూమిని సాగుచేస్తున్న వారికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది కాని కొత్త భూములు ఇచ్చిన వారు చాలా తక్కువ మంది ఉన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రిగారు తమకు, తమ కుటుంబానికి ఉన్న భూములను సర్వే చేయించి, అదనంగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అప్పచెబితే మార్గదర్శకంగా తీసుకొని అందరూ హర్షించవలసిందిపోయి, ముఖ్యమంత్రిగారిని శిక్షించాలి, రాజీనామా చేయాలని రాజకీయం చేయడం చాలా విచారకరము. టిడిపివారు, ఇతర పార్టీల వారు కేవలం ఒక పత్రికా అధిపతిని రక్షించడం కోసం ముఖ్యమంత్రిగారిని తప్పు పట్టడం అనేది వారియొక్క నీచరాజకీయం . వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కళ్లు మూసుకున్నారు. వారు ఒక్క ఎకరం కూడా ఎవరికీ పంచలేదు. ఓట్ల కోసం సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించడం తప్ప పేదల గురించి ఆలోచించిన పాపాన పోలేదు. ముఖ్యమంత్రిగారిని ఆదర్శంగా తీసుకొని అదనంగా ఉన్న భూములను స్వచ్ఛందంగా అప్పగించాలి. కమ్యూనిస్టు సోదరులు 17 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు, అటవీ,అసైండ్ భూములున్నాయని అన్నారు. వారు చేసే పోరాటానికి నేను పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. భూస్వాములు, పెత్తందారులు, ధనవంతులు, రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తల చేతులలో ఉన్న వాటిని పేదలకు పంచాలి. ముఖ్యమంత్రిగారి చర్యను అందరూ సమర్థించాలి. వారిపై చర్య తీసుకోవాలనడం మీరు పరోక్షంగా పెత్తందార్లకు మద్దతు ఇస్తున్నారు. వారు చేస్తున్న చర్య వేలాది ఎకరాల భూములున్న భూ బకాసురులను ఆలోచింపచేస్తుంది. ఈ ఉద్యమానికి మీరు తూట్లు పొడుస్తున్నట్లుగా భావించవలసి ఉంటుంది. ఒక్కొక్క పార్టీ, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్నారు. ఇక్కడున్న పార్టీలలో వారికి అదనంగా భూములుంటే ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇవ్వటానికి ముందుకు రావాలి. పశ్చిమ బాపట్లలో ఉన్న ప్రముఖ తెలుగుదేశం నాయకులు 9ఎకరాల 20 గుంటలు భూమి ఆక్రమించుకున్నారని తెలిసింది. కడపలో టిడిపి ముఖ్య నాయకుడు 148 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకున్నారు.

(అంతరాయం)

నేను ఎవరి పేరును తీసుకోవడం లేదు. కేవలం పార్టీలని మాట్లాడుతున్నాను. కడపలో తెలుగుదేశం నాయకుడు, అతని కుటుంబానికి చెందిన వారు 465 ఎకరాల భూమిని అనుభవిస్తున్నారు. కడపలో పి.జె.వి. అనే గ్రామంలో ప్రభుత్వానికి చెందిన భూములు అనుభవిస్తున్నారు. కడప జిల్లాలోని పి. జె.వి. అనే మండలంలో తాడిఒడ్ల గ్రామంలో తెలుగుదేశం నాయకుడు, వారి కుటుంబ సభ్యులు 193 ఎకరాలు, 28 ఎకరాలభూమిని డి.కె. పట్టాల పేరుతో ఆక్రమించుకున్నారు. అదే కుటుంబం వారు పేదల భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. ఎన్నో ఎకరాలు ఆక్రమించుకున్న ఒక పత్రికా ప్రతినిధికి కొమ్ముకాయడం కోసం పేద ప్రజల గొంతులను నొక్కడం మంచిది కాదు. వారి కడుపు కొట్టాలని చూస్తే మనలను ఎవరూ క్షమించరు. ముఖ్యమంత్రిగారి ఎస్టేట్‌లో ఎన్నో ఎకరాల భూమి ఉందని ఆరోపణ చేశారు. ముఖ్యమంత్రిగారు వెంటనే

స్పందించి సర్వే చేయించి ఆ భూమిని ప్రభుత్వానికి అప్పచెబుతున్నారు. సభలోని సభ్యులందరికీ నా విన్నపం .అందరూ రాజకీయాలు ప్రక్కన పెట్టండి. గజం భూమిలేని పేదవారి గురించి ఆలోచించండి. సభ్యులందరి వద్ద అదనంగా ఉన్న భూమిని ప్రభుత్వానికి ఇద్దాము. తరువాత మిగిలిన భూములను పంపిణీ చేయడానికి సహకరిద్దాము. రాజకీయ నాయకులు, పెద్దలు, భూస్వాములు, పారిశ్రామిక వేత్తలు దౌర్జన్యంగా భూములు ఆక్రమించుకొన్న వారు బినామీ పేర్లతో ఉన్నా కాని వారు అనుభవిస్తున్న వాటిని ప్రభుత్వానికి గడువు లోపల విధించేలా చేయాలి. రాజారావుగారు చెప్పినట్లు ఇన్‌కమ్‌టాక్స్‌లో విడిఎస్ ద్వారా నల్లడబ్బుకు సంబంధించి ట్యాక్సు కట్టే విధంగా ప్రభుత్వం ఎలా అవకాశం కల్పించిందో ఆ విధంగా ప్రభుత్వం గడువు విధించి ప్రభుత్వ భూములను స్వచ్ఛందంగా ఇచ్చే విధంగా అవకాశం కల్పించాలి. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలంటే రాష్ట్ర ప్రజలు హర్షించరు. వారు స్వచ్ఛంధంగా భూములు ఇవ్వడానికి ముందుకు రారు. పేద ప్రజలకు న్యాయం చేయాలంటే ముఖ్యమంత్రిగారి చర్యను సమర్థించాలి. వారి చర్యను మార్గద ర్శకంగా తీసుకోవాలని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ చర్చలో అన్ని రాజకీయ పార్టీల వారు పార్టిసిపేట్ చేశారు. Now the reply will be given by the Minister. Timing has also been ensured. Every party spoke more than the allotted time. Before starting only I have announced it. రవి కుమార్‌గారు మీ పార్టీ తరపున కూడా మాట్లాడారు. No chance. Janardhan Reddy garu I am sorry. Kindly cooperate. After reply if there are any queries Minister will reply.

మ. 1.30

శ్రీ ధర్మానప్రసాద రావు: అధ్యక్షా, .......

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

MR. SPEAKER: It will be only reply now. I am making it very clear. I am sorry. మినిస్టర్ గారు ఒక్క నిముషం కూర్చోండి. జనార్థన రెడ్డి గారు! ప్రతి పార్టీకి టైం ఇచ్చాను. ఆ టైం కంటే ఎక్కువే మాట్లాడారు. అన్ని పార్టీలకు కేటాయించిన టైం కంటే ఎక్కువే మాట్లాడారు. టి.డి.పి కాని కాంగ్రెస్ కాని వారికి కేటాయించిన టైం కంటే ఎక్కువే మాట్లాడారు. That is enough.

We cannot go on like this. It will be only reply. It is 1.30 P.M.

(Continued interruptions)

The House is adjourned to meet again at 8.30 AM on Monday, the 18th December, 2006.

(The House then adjourned at 1.31PM to meet again at 8.30 AM on Monday, the 18th December, 2006)